# నేటి సాక్షి


తెలుగు దిన పత్రిక | TGTEL/25/A1737 | వాస్తవాలే వార్తలుగా..

13.9.2025 శనివారం Saturday | సంపుటి (volume): 1 సంచిక (Issue): 91 | పేజీలు : 12 Pages : 12 | వెల రూ. 2.00 | Published from : Hyderabad Circulated to : Telangana









# ఉపరాష్ట్రపతిగా రాధాకృష్ణన్ ప్రమాణం

## రాష్ట్రపతి భవన్‌లో ప్రమాణం చేయించిన ద్రౌపది ముర్ము

## హాజరైన ప్రధాని మోడీ, పలువురు ప్రముఖులు

భారతదేశ 15వ ఉపరాష్ట్రపతిగా సీపీ రాధాకృష్ణన్ ఈ రోజు బాధ్యతలు చేపట్టారు. ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో అత్యంత వైభవంగా జరిగిన కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆయన చేత పదవీ ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ, లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, కేంద్ర మంత్రులు అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్, జేపీ నడ్డా సహా పలువురు మంత్రులు, ఎన్డీయే భాగస్వామ్య పక్షాల నేతలు హాజరయ్యారు.

4




# మహిళా ఉద్యోగినికి లైంగిక వేధింపులు

- వాట్సాప్ లో అసభ్యంగా మెసేజ్‌లు
- జగిత్యాల పోలీసులకు ఫిర్యాదు
- పెగడపల్లి తహసీల్దార్ రిమాండ్

6

# మీ అభిప్రాయం చెప్పండి

## ఎమ్మెల్యేల ఫిరాయింపుపై మూడు రోజుల్లో వివరణ ఇవ్వండి

## బీఆర్ఎస్‌కు స్పీకర్ గడ్డం ప్రసాద్ లేఖ



02

తెలంగాణలో ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపుల వ్యవహారం మరో కీలక మలుపు తిరిగింది. ఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరారనే ఆరోపణలు ఎదుర్కొంటున్న 10 మంది ఎమ్మెల్యేలు ఇచ్చిన వివరణపై స్పందన తెలియజేయాలని బీఆర్ఎస్ పార్టీని స్పీకర్ గడ్డం ప్రసాద్ కోరారు. వారి వాదనలపై పార్టీ అభిప్రాయాన్ని మూడు రోజుల్లోగా తెలపాలని సూచిస్తూ లేఖ రాయడం ఇప్పుడు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది..

# ఓటు చోరీ కాదు..

## ఎమ్మెల్యేల చోరీపై మాట్లాడాలి

రాహుల్‌కు కేటీఆర్ గట్టి సవాల్




03



## దక్షిణ భారత కుంభమేళాగా

# పుష్కరాలు



## గోదావరి పుష్కరాలకు శాశ్వత ప్రాతిపదికన ఏర్పాట్లు

## తీరప్రాంత ఆలయాల అభివృద్ధికి తక్షణ చర్యలు

## పుష్కరాలపై సమీక్షించిన సీఎం రేవంత్ రెడ్డి

గోదావరి పుష్కరాలను దక్షిణ భారత కుంభమేళా గా ఘనంగా నిర్వహించేం దుకు ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. గోదావరి పుష్కరాలకు శాశ్వత ప్రాతిపదికన ఏర్పాట్లు చేయాల న్నారు. అందుకు అవసరమైన ముందస్తు ప్రణాళికలు తయారు చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.

**రోమింగ్ న్యూస్, హైదరాబాద్ :** రాష్ట్రంలో గోదావరి తీరం వెంట ఉన్న ప్రధాన ఆలయాల అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. దీంతో పాటు పుష్కరాల ఏర్పాట్లు, రాబోయే భక్తుల రద్దీని అంచనా వేసుకొని మౌలిక వసతులు కల్పించాలన్నారు. గోదావరి పుష్కరాల ఏర్పాట్లు-, ముందస్తు సన్నద్ధతపై శుక్రవారం మిగతా 2 లో



# మేడారంలో ఆధునీకరణ పనులు

మంత్రులు, అధికారులతో పొంగులేటి సమీక్ష

02




## పట్టపగలే దారి

# దోపిడీ

40 లక్షలతో ఉడాయించిన దుండగులు

మధ్యలో కారు బోల్తాపడడంతో మరో కారులో జంప్

.. వివరాలు 2లో



# స్పైస్‌జెట్ విమానానికి తప్పిన ముప్పు

టేకాఫ్ సమయంలో ఊడిన చక్రం

ముంబైలో క్షేమంగా దిగిన విమానం

.. వివరాలు 4లో



# సుప్రీంకోర్టు ఆవరణలో నిషేధాజ్ఞలు

రీల్స్ తదితర కార్యకలాపాల నిషేధం

.. వివరాలు 4లో

# కాంగ్రెస్ గెలుస్తుందో లేదో..

జూపల్లి సంచలన వ్యాఖ్యలు





# నేపాల్‌లో దారుణం

- హోటల్‌కు నిప్పు పెట్టిన దుండగులు
- యూపీకి మహిళ మృతి

04

# పూర్తి కావస్తున్న బతుకమ్మ కుంట

- ఈసారి అక్కడే బతుకమ్మ ఉత్సవాలు
- యాకుతుపురా ఘటనపై చర్యలు
- హైడ్రా కమిషనర్ రంగనాథ్

02





# ఆదాయ లక్ష్యాలు అందుకోవాలి

క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ పెరగాలి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

02

నిర్దేశించిన లక్ష్యాలను అందుకునేందుకు కమర్షియల్ ట్యాక్స్ యంత్రాంగం యావత్తు కృషి చేయాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు.

నేటి సాక్షి
TGTEL/25/A1737 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..



# దక్షిణ భారత కుంభమేళాగా పుష్కరాలు

మొదటి పేజీ తరువాయి

కమాండ్ కంట్రోల్ సెంటర్లో సీఎం రేవంత్ రెడ్డి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎంతో పాటు మంత్రి కొండా సురేఖ, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్, సీఎంవో ముఖ్య కార్యదర్శి శేషాద్రి, ముఖ్యమంత్రి ముఖ్య కార్యదర్శి శ్రీనివాసరాజు, ధార్మిక సలహాదారు గోవింద హరి తదితరులు పాల్గొన్నారు. గోదావరి పుష్కరాల నేపథ్యంలో బాసర నుంచి భద్రాచలం వరకు టెంపుల్ సెంట్రిక్ ఘాట్స్ నిర్మించాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ప్రధాన ఆలయాల వద్ద శాశ్వత ఘాట్స్ నిర్మించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఒకేసారి 2లక్షల మంది స్నానాలు చేసేందుకు వీలుగా ఘాట్లు ఉండాలని సూచించారు. బాసర, కాళేశ్వరం, ధర్మపురి, భద్రాచలంతో పాటు గోదావరి పరిసర ఇతర ఆలయాల జాబితాను సిద్ధం చేయాలని ఆదేశించారు. జాతీయ రహదారులు, రాష్ట్ర రహదారుల సమీపంలో ఉన్న గోదావరి పరీవాహక ఆలయాలకు ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ప్రస్తుతం ఉన్న ఘాట్స్‌ను విస్తరించడంతో పాటు– రోడ్లు, ఇతర సౌకర్యాలను శాశ్వత ప్రాతిపదికన పనులు చేపట్టేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. పుష్కర స్నానాలు ఆచరించేందుకు వచ్చే లక్షలాది భక్తులకు ఎలాంటి లోటు–పాట్లు– లేకుండా తగిన సదుపాయాలు కల్పించేందుకు ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేసుకోవాలన్నారు. అయితే, 2027లో జులై 23వ తేదీ నుంచి గోదావరి పుష్కరాలు ప్రారంభమవుతాయి. ఇప్పటి నుంచి దాదాపు 22 నెలల వ్యవధి ఉన్నందున శాశ్వతమైన మౌలిక వసతులు, అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. మహారాష్ట్ర నుంచి తెలంగాణలో ప్రవేశించే గోదావరి నదికి రాష్ట్రంలో 560 కిలోమీటర్ల తీర ప్రాంతముంది. దాదాపు 74 చోట్ల పుష్కర ఘాట్లను ఏర్పాటు– చేయాల్సిన అవసరముంటుందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. బాసర నుంచి భద్రాచలం వరకు గోదావరి తీరం వెంట ఉన్న ధర్మపురి, కాళేశ్వరంతో



పాటు అన్ని ప్రధాన ఆలయాలను మొదటగా అభివృద్ధి చేయాలన్నారు. ఇక, ప్రధాన ఆలయాల దగ్గర భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటుంది, ఆలయ పరిసరాల్లోని పుష్కర ఘాట్ల అభివృద్ధికి మొదటి ప్రాధాన్యంగా ఎంచుకోవాలన్నారు. ఆలయ అభివృద్ధితో పాటు అక్కడ శాశ్వత పుష్కర ఘాట్ల నిర్మాణం చేపట్టేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. అలాగే, రెండో ప్రాధాన్యంగా పుష్కర స్నానాలకు వీలుగా ఉండే గోదావరి తీర ప్రాంతాలను అభివృద్ధి చేయాలి.. ఒకే రోజు రెండు లక్షల మంది భక్తులు పుష్కర ఘాట్లకు తరలివచ్చినా ఇబ్బంది లేకుండా రోడ్లు, రహదారుల నిర్మాణంతోపాటు వాహనాల పార్కింగ్, తాగు నీరుతో పాటు భక్తులకు అవసరమైన వసతులన్నీ ఉండేలా ప్లాన్ చేసుకోవాలన్నారు. అలాగే, మహా కుంభమేళాతో పాటు గతంలో వివిధ రాష్ట్రాల్లో పుష్కరాలు, ఆలయాల అభివృద్ధి, భక్తులకు అవసరమైన సౌకర్యాల రూపకల్పనలో అనుభవమున్న కన్సల్టెన్సీలను నియమించుకోవాలని అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. బాసర, కాళేశ్వరం, ధర్మపురి, భద్రాచలంతో పాటు గోదావరి తీరం వెంట ఉన్న అన్ని ఆలయాలన్నింటినీ సందర్శించి విడివిడిగా ప్రాజెక్టు రిపోర్టులు సిద్ధం చేయాలన్నారు. స్థానిక పరిస్థితులకు అనుగుణంగా ఆలయాల అభివృద్ధికి డిజైన్లు రూపొందించాలన్నారు. ఇక, పుష్కరాల ఏర్పాట్లకు కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. స్వచ్ఛ భారత్, జల్ జీవన్ మిషన్‌తో పాటు అందుబాటులో ఉన్న కేంద్ర పథకాలన్నింటితో సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. వాటికి అవసరమైన అనుమతులు తీసుకోవాలన్నారు. దక్షిణ భారత కుంభమేళాకు వచ్చే భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని కేంద్రం నుంచి స్పెషల్ ప్యాకేజీ కోరేందుకు వీలుగా ఈ పనుల జాబితాను సిద్ధం చేయాలని చెప్పారు. పుష్కరాల నిర్వహణకు ముందస్తు ఏర్పాట్లలో పర్యాటక శాఖ, నీటి పారుదల శాఖ, దేవాదాయ శాఖ సమన్వయంతో పని చేయాలని రేవంత్ రెడ్డి అన్నారు.

# మేడారంలో ఆధునీకరణ పనులు

## మంత్రులు,అధికారులతో పొంగులేటి సమీక్ష

## సీఎం ఆమోదం తీసుకుని వందరోజుల్లో పూర్తి

**హైదరాబాద్,సెప్టెంబర్ 12:** ఆసియా ఖండంలో అత్యంత ప్రసిద్ధిగాంచిన సమ్మక్క, సారలమ్మ దేవాలయాన్ని గిరిజన సంస్కృతి సంప్రదాయాలు వారి మనోభావాలకు అనుగుణంగా ఆధునీకరణను చేపడుతున్నామని ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి, రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనల మేరకు ఆధునీకరణకు సంబంధించిన మాస్టర్ ప్లాన్‌పై శుక్రవారం సచివాలయంలోని తన కార్యాలయంలో పంచాయితీరాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, ఎస్.సి. అభివృద్ధి మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు బలరామ్ నాయక్‌తో కలిసి మంత్రి సమీక్షించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆధునీకరణ పనులకు తుది ఆమోదం తెలిపిన తరువాత తక్షణమే పనులు ప్రారంభించి వంద రోజుల్లో పూర్తయ్యేలా కార్యాచరణ రూపొందించాలని అధికారులకు మంత్రులు సూచించారు. భక్తులకు మరింత సౌకర్యవంతముగా ఉండేలా చేపట్టే ఆధునీకరణ పనుల్లో గిరిజనుల సాంప్రదాయాలను ప్రతిబింబించేలా ఉండాలని, ఈ విషయములో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఇప్పటికే మేడారం ఆలయాలకు సంబంధించిన మాస్టర్ ప్లాన్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిశీలించారని, వచ్చే వారంలో ముఖ్యమంత్రి స్వయంగా క్షేత్రస్థాయి పరిశీలనకు వస్తున్నందున తగు ప్రణాళికలు, సమాచారంతో సిద్ధంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీనివాసరాజు, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# 16న మీడియా అకాడమీ వర్క్ షాప్

**హైదరాబాద్, సెప్టెంబర్ 12:** తెలంగాణ మీడియా అకాడమీ, ఇంటర్నేషనల్ జస్టిస్ మిషన్ సంయుక్తంగా ఈనెల 16న మంగళవారం ఉదయం 10 గంటలకు 'హ్యూమన్ ట్రాఫికింగ్ అండ్ బాండెడ్ లేబర్' అంశాలపై ప్రత్యేక మీడియా వర్క్ షాప్‌ను నిర్వహిస్తున్నాయి. ఈ కార్యక్రమం మీడియా ప్రతినిధులకు అవగాహన పెంపొందించేలా, ఈ నేరాల తీవ్రతను అర్థం చేసుకోవడం, బాధితుల పట్ల ప్రదర్శించే వైఖరి లక్ష్యంతో ఏర్పాటు చేసారు. ఈ వర్క్ షాప్‌లో 'హ్యూమన్ ట్రాఫికింగ్ బాండెడ్ లేబర్' బాధితుల పునరావాసం, న్యాయపరమైన, సమాజపరమైన మద్దతు అంశాలపై నిపుణులు ప్రసంగించ నున్నారు. అలాగే, మీడియా పాత్ర, బాధితుల గౌరవాన్ని కాపాడుతూ సమగ్ర కథనాలను తయారు చేయడం వంటి అంశాలపై ప్రత్యేక చర్చలు జరుగుతాయి. సివిల్ సొసైటీ ప్రతినిధులు, న్యాయ నిపుణులు, అనుభవజ్ఞులు పాల్గొని తమ అభిప్రాయాలను పంచుకోనున్నారు. ఈ వేదిక జర్నలిస్టులు, ఎడిటోరియల్ టీంలకు అత్యంత ఉపయోగకరంగా ఉండనుంది. తెలంగాణ మీడియా అకాడమీ ఈ సమస్యపై జర్నలిజానికి అవసరమైన అవగాహనను పెంచే లక్ష్యంతో ఇటువంటి శిక్షణా కార్యక్రమాలను నిత్యం నిర్వహిస్తూ వస్తోంది. ఈ రంగంలో దేశవ్యాప్తంగా చేసిన అవిశ్రాంత సేవను మనందరికీ పరిచయం చేస్తూ, న్యాయ వ్యవస్థతో కలిసి పని చేస్తోంది. ఈ వర్క్ షాప్‌లో పాల్గొనదలచిన మీడియా ప్రతినిధులు 15న మధ్యాహ్నం 1గంట వరకు తమ పేరు, సంస్థ పేరు, హోదా మరియు పని చేస్తున్న ప్రదేశంతోపాటు తమ మొబైల్ నెంబర్‌ను ఈ కార్యాలయ మేనేజర్ సెల్ నెంబర్ 7093600977కు వాట్సాప్ ద్వారా రిజిష్టర్ చేసుకోవాల్సిందిగా కోరుతున్నాము. ముందుగా నమోదు చేసుకున్న మొదటి 70 మంది జర్నలిస్టులకు మాత్రమే ఈ వర్క్ షాప్ లో పాల్గొనుటకు అనుమతించబడును.

# పట్టపగలే దారి దోపిడీ

## 40 లక్షలతో ఉడాయించిన దుండగులు

## మధ్యలో కారు బోల్తాపడడంతో మరో కారులో జంప్



**రంగారెడ్డి, సెప్టెంబర్ 12:** శంకర్ పల్లి సమీపంలోని కొత్తపల్లి గ్రామం దగ్గర పట్టపగలే దుండగులు దారి దోపిడీకి పాల్పడ్డారు. కారులో ప్రయాణిస్తున్న స్టీల్ వ్యాపారిని లక్ష్యంగా చేసుకుని దుండగులు ఏకంగా 40 లక్షల రూపాయలు దోచుకెళ్లారు. పోలీసుల వివరాల ప్రకారం.. వికారాబాద్ జిల్లా కేంద్రంలోని జనతా స్టీల్ షాప్ నుంచి రూ.40 లక్షల నగదు తీసుకు ని వస్తున్న వ్యాపారుల కారు కదలికలను ముందుగానే గమనించిన నలుగురు దుండగులు మరో కారులో ఫాలో అయ్యారు. అయితే, శంకర్‌పల్లి సమీపంలోని కొత్తపల్లి గ్రామం సమీపంలో అదును చూసుకున్న దుండగులు ఒక్కసారిగా స్టీల్ వ్యాపారి కారును ఢీకొట్టి, కారు అద్దాలు ధ్వంసం చేసి కత్తులు, బొమ్మ తుపాకీతో బెదిరించారు. ఇక, కారులో ఉన్న నగదు బ్యాగును బలవంతంగా లాక్కుని తమ వాహనంలో పారిపోతున్న క్రమంలో దుండగుల వాహనం ఒక్కసారిగా అదుపుతప్పి బోల్తా పడింది. ఈ సందర్భంగా రూ.8 లక్షల నగదు బ్యాగును అక్కడే వదిలి పెట్టి, మిగతా డబ్బుతో దుండగులు పరార్ అయ్యారు. ముందుగానే మరో కారును బ్యాకప్‌గా ఉంచుకున్న వారు కొంతదూరం పరిగెత్తి ఆ వాహనంలో ఎక్కి అక్కడి నుంచి పరార్ అయ్యారు. హుస్సేన్‌పూర్ గ్రామ శివారులో నిర్మానుషమైన ప్రాంతంలో ఆ వాహనాన్ని అడ్డగించిన దుండగులు దోపిడీకి పాల్పడారు. ముగ్గురు వ్యక్తులు ముఖాలకు మాస్కులు ధరించి, కారు వద్దకు వచ్చి డ్రైవర్ కళ్ళలో కారం చెల్లి వెనుక సీటు–లో కూర్చున్న సాయిబాబా అనే వ్యక్తిపై దాడి చేసి, రాయితో అద్దం పగులగొట్టారు. కారులో ఉన్న ఇద్దర్నీ గాయపరిచి అందులోని 40 లక్షల బ్యాగును తీసుకొని పరారయ్యారు. అతి వేగంగా కారులో పారిపోతున్న క్రమంలో నాలుగు కిలోమీటర్లు దాటిన తర్వాత కొత్తపల్లి గ్రామ శివారులో దుండగుల కారు అదుపుతప్పి పక్కనే ఉన్న కల్వర్టుకు ఢీకొట్టి బోల్తా పడింది. వెంటనే వారు బయటకు వచ్చి కారును అక్కడే వదిలి డబ్బు తీసుకొని పారిపోయారు. దీనితో స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే రాజేంద్రనగర్ డిసిపి శ్రీనివాస్ ఆధ్వర్యంలో శంకర్‌పల్లి పోలీసులు, నార్సింగ్ ఏసిపి రమణ గౌడ్ సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. విచారణలో భాగంగా క్లూస్ –టైమ్ ఫింగర్ ప్రింట్స్, డాగ్స్ స్క్వాడ్ సహాయంతో సాక్ష్యాధారాలు సేకరించారు. సిసిఎస్, ఎస్ఒటి బృందాల సహాయంతో నిందితులను పట్టు–కునేందుకు పోలీసులు 4 బృందాలను ఏర్పాటు– చేసి గాలిస్తున్నారు. బోల్తా పడిన స్థలాన్ని పరిశీలించగా అందులో నిందులకు సంబంధించిన కొన్ని వస్తువులు, కొంత నగదును గుర్తించారు. దుండగులు బాధితులను వికారాబాద్ నుంచి పథకం ప్రకారం వెంబడించినట్లు–గా అర్థమవుతోంది. కాగా, దుండగులకు సంబంధించి పలుచోట్ల సిసి కెమెరాలలో దృశ్యాలు రికార్డయ్యాయని, త్వరలో నిందితులను పట్టు–కుంటామని శంకరపల్లి ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ గౌడ్ తెలిపారు.



# ఆదాయ లక్ష్యాలు అందుకోవాలి

## క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ పెరగాలి • డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

**హైదరాబాద్, సెప్టెంబర్ 12:** నిర్దేశించిన లక్ష్యాలను అందుకునేందుకు కమర్షియల్ ట్యాక్స్ యంత్రాంగం యావత్తు కృషి చేయాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. శుక్రవారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో కమర్షియల్ టాక్స్ అధికారులతో డిప్యూటీ సీఎం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆదాయం కోల్పోతున్న ప్రాంతాలను గుర్తించాలని, క్షేత్రస్థాయిలో సిబ్బంది పనితీరు, వ్యాపార లావాదేవీలను కేంద్ర కార్యాలయం నుంచి ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆదేశించారు. ఇకనుంచి ప్రతి 15 రోజులకు ఒకసారి కమర్షియల్ ట్యాక్స్ శాఖ ప్రగతి పై సమీక్ష నిర్వహిస్తానని డిప్యూటీ సీఎం తెలిపారు. జీఎస్టీ రేట్ రేషనలైజేషన్ ద్వారా రాష్ట్రము కోల్పోతున్న ఆదాయాన్ని క్షుణ్ణంగా అధ్యయనం చేసి ఓ నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. జీఎస్టీ ఎగవేత దారుల పైన కఠినంగా వ్యవహరించాలని, అదేవిధంగా నిఘా వ్యవస్థ నిరంతరం ఉండేలా ఏర్పాట్లు చేసుకోవాలని, అధికారుల నిర్లక్ష్యం మూలంగా రాష్ట్ర ఆదాయానికి గండి పడే ప్రమాదం ఉందని అన్నారు. ఉన్నత స్థాయి అధికారులు నిత్యం ఏఐ టెక్నాలజీని వినియోగించుకుని పర్యవేక్షణ సాగించాలని ఆదేశించారు. రాష్ట్ర వ్యాప్తంగా జరిగే లావాదేవీలు పన్నుల వసూలులో వస్తున్న సమస్యలను అధిగమించడానికి యాక్షన్ ప్లాన్ రూపొందించాలని డిప్యూటీ సీఎం అధికారులకు సూచించారు. గత సంవత్సరానికి ఈ సంవత్సరానికి కమర్షియల్ ట్యాక్స్ శాఖలోని ఎన్ఫోర్స్మెంట్, ఆడిట్ తదితర విభాగాల్లో సాధించిన ప్రగతిని సమీక్షించారు. ఆదాయం పెంచుకునేందుకు కమర్షియల్ ట్యాక్స్ శాఖలో అంతర్గతంగా కమిటీలు వేసి అధ్యయనం చేసి నివేదిక ఇవ్వాలని సూచించారు. సమావేశంలో ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా, కమర్షియల్ టాక్స్ ప్రిన్సిపల్ సెక్రెటరీ ఎస్ఏ రిజ్వీ, కమిషనర్ హరిత, డిప్యూటీ సీఎం స్పెషల్ సెక్రెటరీ కృష్ణ భాస్కర్, ఎక్సైజ్ శాఖ కమిషనర్ హరి కిరణ్, డిప్యూటీ కమిషనర్లు సౌజన్య, వాసవి, సంయుక్తారాణి, సునీత, గీత తదితరులు పాల్గొన్నారు.

# పూర్తి కావస్తున్న బతుకమ్మ కుంట

## ఈసారి అక్కడే బతుకమ్మ ఉత్సవాలకు ప్లాన్

### యాకుతుపురా ఘటనపై బాధ్యులపై చర్యలు • హైడ్రా కమిషనర్ రంగనాథ్ స్పష్టీకరణ



**హైదరాబాద్, సెప్టెంబర్ 12:** బతుకమ్మ కుంట పనులు పూర్తి కావొస్తున్నాయని, త్వరలో సీఎం ఆధ్వర్యంలో బతుకమ్మ కుంట ప్రారంభిస్తాం అని హైడ్రా కమిషనర్ రంగనాథ్ అన్నార . ఈసారి బతుకమ్మ పండుగ అక్కడే నిర్వహించేలా ప్లాన్ చేస్తున్నాం అని కమిషనర్ తెలిపారు. సున్నం చెరువులో పనులు ఆపమని కోర్టు నుంచి ఎలాంటి ఆర్డర్ రాలేదన్నారు. ఇకపోతే యాకుత్‌పురాలో ఐదేళ్ల బాలిక పాఠశాలకు వెళ్తూ ప్రమాదవశాత్తూ మ్యాన్ హోల్‌లో పడిపోయిన ఘటనపై హైడ్రా స్పందించింది. అయితే ఘటనపై వెంటనే గమనించిన బాలిక నాయనమ్మ, స్థానికులు సురక్షితంగా కాపాడారు. హైడ్రా సిబ్బంది నిర్లక్ష్యం వల్లే ప్రమాదం జరిగిందని పెద్ద ఎత్తున విమర్శలు రావడంతో ఘటనపై హైడ్రా కమిషనర్ రంగనాథ్ స్పందించారు. యాకుత్‌పురా ఘటనపై రాజకీయపరంగా చేసే విమర్శలపై స్పందించను. భవిష్యత్‌లో మళ్లీ ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూసుకుంటాం అన్నారు. హైడ్రా వల్లే తప్పు జరిగిందని గుర్తించామని, ఘటనకు బాధ్యులైన సిబ్బందిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. నగరంలో ఉన్న మ్యాన్‌హోల్స్‌పై ఆడిట్ చేస్తున్నాం. మూతలు సరిగాలేనివి గుర్తించి.. సంబంధిత ఏజెన్సీకి సెక్రటరీ ద్వారా రిఫర్ చేస్తాం. జీహెచ్ఎంసీ, వాటర్ బోర్డు, హైడ్రా మధ్య ఎలాంటి సమన్వయ లోపం లేదు. బ్లేమ్ గేమ్ కాకుండా సమన్వయంతో ముందుకెళ్లాల్సి ఉందన్నారు. మాన్‌సూన్ ఎమర్జెన్సీ టీమ్ ఇన్‌ఛార్జి ఈ ఘటనకు బాధ్యుడు.. అతనిపై చర్యలు తీసుకుంటాం. ఆ చుట్టుపక్కల నాలుగైదు మ్యాన్ హోల్స్ ఉన్నాయి.. అందులో ఒకటి వాటర్ బోర్డు వాళ్లు క్లీన్ చేశారు. ఘటన జరిగిన మ్యాన్ హోల్ మాత్రం హైడ్రా సిబ్బంది క్లీన్ చేశారు. మంచి చేస్తేనే మా ఖాతాలో వేసుకోవడం కాదు.. తప్పు జరిగినప్పుడు కూడా అంగీకరిస్తున్నాం. ఇతర శాఖలతో చిన్న చిన్న సమస్యలు తప్ప పెద్ద ఇబ్బందులు లేవు. జీహెచ్ఎంసీ పెద్ద ఆర్గనైజేషన్.. మేము ఎవరిపై పెత్తనం చెలాయించట్లేదు. మా అందరికి బాస్ ప్రిన్సిపల్ సెక్రటరీ ఉన్నారు. మా శాంక్షన్ అయిన బడ్జెట్‌లో 3 నెలలది మాత్రమే రిలీజ్ అయింది. హైడ్రా పోలీస్ స్టేషన్‌లో త్వరలో కేసులు నమోదు చేస్తాం.



# మీ అభిప్రాయం చెప్పండి

## బీఆర్ఎస్ కు స్పీకర్ గడ్డం ప్రసాద్ లేఖ

**హైదరాబాద్, సెప్టెంబర్ 12:** తెలంగాణలో ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపుల వ్యవహారం మరో కీలక మలుపు తిరిగింది. ఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరారనే ఆరోపణలు ఎదుర్కొంటున్న 10 మంది ఎమ్మెల్యేలు ఇచ్చిన వివరణపై స్పందన తెలియజేయాలని బీఆర్ఎస్ పార్టీని స్పీకర్ గడ్డం ప్రసాద్ కోరారు. వారి వాదనలపై పార్టీ అభిప్రాయాన్ని మూడు రోజుల్లోగా తెలపాలని సూచిస్తూ లేఖ రాయడం ఇప్పుడు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.. వివరాల్లోకి వెళితే.. కారు గుర్తుపై గెలిచిన 10 మంది ఎమ్మెల్యేలు అధికార కాంగ్రెస్ పార్టీకి దగ్గరైన సంగతి తెలిసిందే.. వారిపై అనర్హత వేటు వేయాలని కోరుతూ బీఆర్ఎస్ పార్టీ స్పీకర్‌కు ఫిర్యాదు చేసింది. ఈ క్రమంలో సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు స్పీకర్ గడ్డం ప్రసాద్ ఆ పది మంది ఎమ్మెల్యేలకు నోటీసులు జారీ చేశారు. ఇటీవల స్పీకర్‌ను కలిసిన సదరు ఎమ్మెల్యేలు తమపై వచ్చిన ఆరోపణలపై లిఖిత పూర్వకంగా వివరణ సమర్పించారు. ఆ వివరణలో తాము బీఆర్ఎస్ పార్టీని వీడ లేదని, ఇప్పటికీ అదే పార్టీలో కొనసాగుతున్నామని స్పష్టం చేశారు. కేవలం నియోజక వర్గ అభివృద్ధి పనుల గురించి చర్చించేందుకే ముఖ్యమంత్రిని కలిశామని తెలిపారు. తాము పార్టీ మారినట్లుగా తప్పుడు ప్రచారం చేసేందుకు తమ ఫొటోలను మార్ఫింగ్ చేశారని వారు తమ వివరణలో పేర్కొన్నారు. ఎమ్మెల్యేల నుంచి ఈ అనూహ్యమైన వివరణ రావడంతో, స్పీకర్ కార్యాలయం తదుపరి చర్యలకు ఉపక్రమించింది. వారు చెప్పిన విషయాలపై బీఆర్ఎస్ పార్టీ అభిప్రాయం తీసుకోవాలని నిర్ణయించింది. ఈ మేరకు వారికి లేఖ రాస్తూ, ఎమ్మెల్యేల వివరణపై మీ స్పందన ఏమిటో మూడు రోజుల్లోగా తెలియ జేయాలని కోరింది. దీంతో, ఇప్పుడు బంతి బీఆర్ఎస్ కోర్టు లోకి చేరింది. స్పీకర్ లేఖపై ఆ పార్టీ ఏ విధంగా స్పందించ నుందనే దానిపై సర్వత్ర ఆసక్తి నెలకొంది.

# వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుస్తుందో లేదో..

## మంత్రి జూపల్లి సంచలన వ్యాఖ్యలు

**ఆదిలాబాద్, సెప్టెంబర్ 12:** మంత్రి జూపల్లి కృష్ణారావు సంచలన వ్యాఖ్యలు చేశారు. తాను హామీలు ఇవ్వనని.. ఎందుకంటే వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందో లేదో తెలియదని షాకింగ్ కామెంట్స్ చేశారు. అందుకే తాను హామీలు ఇవ్వనని చెప్పుకొచ్చారు. తన వంతుగా ప్రయత్నం మాత్రం చేస్తానని పేర్కొన్నారు మంత్రి జూపల్లి కృష్ణారావు. తన నియోజకవర్గంలోనూ హామీలు ఇవ్వనని తెలిపారు. ప్రజలకు ఏం పనులు కావాలో వాటిని మాత్రమే చేస్తానని స్పష్టం చేశారు. శుక్రవారం బోథ్‌లో ఇందిరమ్మ నమూనా గృహం ప్రారంభోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో మంత్రి జూపల్లి కృష్ణారావు, కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడారు. ఈ క్రమంలో మంత్రి జూపల్లి చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు చర్చనీయాంశంగా మారాయి. అయితే, మంత్రి జూపల్లి చేసిన ఈ వ్యాఖ్యలపై టీపీసీసీ ఎలాంటి చర్యలు తీసుకుంటు–ందోనని కాంగ్రెస్ శ్రేణులు మాట్లాడుకుంటున్నారు.

# సింగరేణికి కొత్త బ్లాక్‌లు దక్కడం లేదు


- ఖనిజాల తవ్వకాల్లోనూ సింగరేణికి ప్రాధాన్యం ఇవ్వాలి
- గ్రీన్ ఎనర్జీ స్టోరేజ్‌లో భాగస్వామ్యవుతున్న సింగరేణి
- మీడియా సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి




**హైదరాబాద్, సెప్టెంబర్ 12:** సింగరేణి సంస్థ కేవలం బొగ్గు గనులకే పరిమితం కాకుండా ఖనిజాల తవ్వకాల్లోనూ పాల్గొనాలని సింగరేణి బోర్డు నిర్ణయం తీసుకుందని డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. సింగరేణిలో బొగ్గు నిల్వలు తగ్గుతున్నాయని పేర్కొన్నారు. తద్వారా సింగరేణి సంస్థకు నష్టం జరుగుతుందని అన్నారు. ఈ మేరకు ఆయన శుక్రవారం సచివాలయంలో మీడియాతో మాట్లాడారు. సింగరేణి బోర్డు బొగ్గు తవ్వకాలు పెంచడంతోపాటు ఇతర మినరల్స్ మైనింగ్ చేయాలని నిర్ణయం తీసుకుందని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. రాయచూరు, దేవదుర్గ ప్రాంతాల్లో కాపర్ అండ్ గోల్డ్ మైనింగ్ యాక్షన్‌లో సింగరేణి పాల్గొందని గుర్తు చేశారు. దాని వల్ల సింగరేణి 37.75శాతం వాటాను దక్కించుకుందని హర్షం వ్యక్తం చేశారు. పలు రాష్ట్రాల్లోని ఎన్టీపీసీలకు సింగరేణి బొగ్గు సరఫరా చేస్తోందని చెప్పుకొచ్చారు. రాష్ట్రంలో మరో 25 ఏళ్లకు సరిపడా మాత్రమే బొగ్గు నిల్వలు ఉన్నాయని చెప్పారు. సింగరేణి సంస్థ వేలంలో పాల్గొనకపోతే బొగ్గు బ్లాక్‌లు ప్రైవేటు- వ్యక్తులకు వెళ్తాయని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. సత్తుపల్లి, కోయగూడెం బ్లాక్‌లు ఇప్పటికే ప్రైవేటు- వ్యక్తులకు వెళ్లాయని గుర్తు చేశారు. అందుకే సింగరేణి సంస్థ వేలంలో పాల్గొనాలని సూచించారు. దాంతో సింగరేణిలో మరిన్ని ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయని వివరించారు. సింగరేణి గ్రీన్ ఎనర్జీ స్టోరేజ్‌లో భాగస్వామ్యం అవుతోందని పేర్కొన్నారు. దేశానికి క్రిటికల్ మినరల్స్ అందించడంలో భాగస్వామ్యం ఉండాలనే లక్ష్యంతో సింగరేణి ముందుకు వెళ్తుందని భట్టి విక్రమార్క ధీమా వ్యక్తం చేశారు. కీలక ఖనిజాల వెలికితీతలో కూడా కేంద్రం సింగరేణి సంస్థకు అవకాశం కల్పించాలని డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క తెలిపారు. రాయచూర్, దేవదుర్గ్ బెల్ట్ లో రాగి, బంగారం ఖనిజాల అన్వేషణలో, కర్ణాటకలో రాగి, బంగారం, మైనింగ్ గనుల తవ్వకాల వేలంలో సింగరేణి సంస్థ పాల్గొన్నదని భట్టి తెలియజేశారు. కీలక ఖనిజాల తవ్వకాల కోసం సింగరేణి గ్లోబల్ అనే పేరుతో వెళ్తుందని, దేశంలో జరుగుతున్న బొగ్గు గనుల వేలంతో కొన్నాళ్లుగా సింగరేణి పాల్గొనడం లేదని చెప్పారు. సింగరేణి సంస్థ వేలంలో ఎందుకు పాల్గొనడం లేదో తాము పరిశీలించామని అన్నారు. సింగరేణి సంస్థ వేలంలో పాల్గొనకపోతే బొగ్గు బ్లాక్ లు ప్రైవేటు- వ్యక్తులకు వెళ్తాయని, సింగరేణి సంస్థకు అదనంగా రావాల్సిన బొగ్గు బ్లాక్ లు దక్కడం లేదని ఆవేదనను వ్యక్తం చేశారు. కొత్త బ్లాక్ లు కేటాయించకపోవడంతో సింగరేణి సంస్థ ఇబ్బందులు ఎదుర్కొంటోందని పేర్కొన్నారు. సింగరేణి సంస్థకు కొత్త బొగ్గు బ్లాక్ లు దక్కని పరిస్థితి వస్తోందని, కొత్త బ్లాక్ లు రాకుంటే సింగరేణి మూసి వేయాల్సిన పరిస్థితి వస్తుందని అన్నారు. సింగరేణికి కొత్త బ్లాక్ లు రాకపోవడంతో ఆ సంస్థతో పాటు- రాష్ట్రానికి నష్టం అని హెచ్చరించారు. వేలం ద్వారా పొందే రాయల్టీ ఆ రాష్ట్రాలకే చెందుతుందని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు.


# ఉపరితల ఆవర్తనంతో అల్పపీడనం

- తెలంగాణలోని పలు జిల్లాల్లో భారీ వర్షాలకు అవకాశం
- మానేరు వాగులో చిక్కుకు పోయిన ట్రాక్టర్లు
- హైదరాబాద్ మూసీకి వరదపోటు



**హైదరాబాద్, సెప్టెంబర్ 12:** ఉపరితల ఆవర్తనం ప్రభావంతో బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడిందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. దీని ప్రభావంతో తెలంగాణలోని పలు జిల్లాల్లో రానున్న రెండురోజులు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశముందని వెల్లడించింది. ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో వర్షాలు కురిసే వీలుందని తెలిపింది. ఆదివారం వరకు మరికొన్ని జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు పడే అవకాశముందని వాతావరణ కేంద్రం పేర్కొంది. ఇవాళ ఆదిలాబాద్, కుమురం భీం ఆసిఫాబాద్, మహబూబాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, సూర్యాపేట, ఖమ్మం జిల్లాల్లో అతిభారీ వర్షాలు కురిసే అవకాశముందని తెలిపింది. ఈ జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరిక జారీ చేసింది. శనివారం నిర్మల్, నిజామాబాద్, కామారెడ్డి, మెదక్, సంగారెడ్డి జిల్లాల్లో అతి భారీ వర్షాలు కురిసే అవకాశముందని పేర్కొంది. వర్షాల ప్రభావంతో గంటకు 30 నుంచి 40 కి.మీ వేగంతో ఈదురుగాలులు వీచే వీలుందని తెలిపింది. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో వర్షాలు దంచి కొడుతున్నాయి. భారీ వర్షాలకు వాగులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. దీంతో మానేరు వాగుకు ఇంతకింతకూ పెరుగుతూ భయంకరంగా ప్రవహిస్తోంది. శుక్రవారం ఉదయం ఇసుక కోసం వెళ్లిన ట్రాక్టర్లు మానేరు వరదలో చిక్కుకున్నాయి. ఎనిమిది ట్రాక్టర్లు వరదల్లో చిక్కుకోవడంతో భయాందోళన పరిస్థితులు నెలకొన్నాయి. భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలం గర్మిళ్లపల్లి- ఒడేడ్ గ్రామాల మధ్య గల మానేరు వాగులోకి ఇసుకకోసం వెళ్లిన 8 ట్రాక్టర్లు వరదలో చిక్కుకున్నాయి. మొదట అంతగా వరద లేకపోవడంతో ఇసుకను తవ్వుతూ ఉన్నారు. ఉన్నట్లుండి ఒక్కసారిగా నీటి ప్రవాహం పెరగటంతో ట్రాక్టర్లను అక్కడే వదిలేసి డ్రైవర్లు, కూలీలు వెంటనే బయటకు పరుగెత్తారు. ప్రవాహం పెరుగుతుండటంతో పరిస్థితి భయంకరంగా తయారైంది. వరద ఉధృతికి ట్రాక్టర్లు ఒరిగి పోయిన దృశ్యాలు ఆంతోళన కలిగిస్తున్నాయి. అయితే ఎలాంటి ప్రాణ నష్టం లేకపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు పోలీసులు. వెంటనే అక్కడికి చేరుకుని సిబ్బందితో కలిసి సహాయక చర్యలు స్థానిక పోలీసులు చేపట్టారు. ఎగువ ప్రాంతాల నుంచి భారీగా వరద పోటెత్తడంతో ఉస్మాన్ సాగర్ జలాశయం నిండుకుండలా మారింది. దీంతో జలమండలి అధికారులు గండిపేట జలాశయం ఆరు గేట్లను నాలుగు అడుగుల మేర పైకి ఎత్తి 2652 క్యూసెక్కుల వరద నీటిని దిగువనున్న మూసీలోకి విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం జలాశయంలోకి 2000 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోందని అధికారులు తెలిపారు. మరోవైపు గేట్లు- ఎత్తడంతో మూసీలో వరద ఉధృతి మరింత పెరిగింది. నార్సింగి, మంచిరేవుల మధ్య ఉన్న కల్వర్టు పైనుంచి ఈ వరద నీరు ప్రవహించడంతో అధికారులు ఇరువైపులా రాకపోకలను నిలిపివేశారు. మూసీలో వరద ప్రవాహం అధికంగా ఉండటంతో మున్సిపల్, రెవెన్యూ, పోలీసు శాఖల అధికారులు లోతట్టు- ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేసినట్లు తెలిపారు. కరీంనగర్ జిల్లా సైదాపూర్ పరిధిలో గురువారం రాత్రి భారీ వర్షం కురిసింది. న్యాళ చెరువు, ఆకునూరు ఊర చెరువు సహా పలు కుంటలు వరదనీటితో నిండిపోయాయి. దీంతో పలు గ్రామాల్లో పంటపొలాలు నీటమునిగాయి. సోమారంలో ఆదర్శ పాఠశాల పరిసరాలు జలమయమయ్యాయి. అక్కడి వసతి గృహం చుట్టూ మోకాలి లోతు నీరు చేరింది. దీంతో విద్యార్థులు ఇబ్బందులు పడ్డారు. మండలంలోని బొమ్మకల్ వద్ద కల్వర్టుపై వరద ఉధృతి అధికంగా ఉండడంతో రాకపోకలు నిలిచిపోయాయి. వెనుకేపల్లి తుమ్మలచెరువు మత్తడి పడుతుండడంతో అటు-వైపు రైతులు పంట పొలాలకు వెళ్లేందుకు ఇబ్బందులు ఎదుర్కొంటు-న్నారు. మరో మూడు రోజుల పాటు- భారీ వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణ శాఖ వెల్లడించడంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సైదాపూర్ తహశీల్దార్ శ్రీనివాస్, ఎస్సై తిరుపతి కోరారు. అత్యవసరమైతే తప్ప బయటకు వెళ్లొద్దన్నారు. రైతులు పంట పొలాలకు వెళ్లే విషయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గురువారం రాత్రి సైదాపూర్‌లో 102 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైనట్లు- అధికారులు తెలిపారు. రంగారెడ్డి జిల్లాలో కురిసిన భారీ వర్షానికి వాగులు, కుంటలు పొంగి ప్రవహిస్తున్నాయి. అబ్దుల్లాపూర్‌మెట్ మండలం అనాజ్‌పూర్ గ్రామ పరిధిలోని ఇందిరాసాగర్ నిండుకుండలా మారి అలుగు పోస్తోంది. మజీద్‌పూర్, గుంతపల్లి గ్రామాల మధ్య ఏరులో వరద నీరు ఉరకలేస్తోంది. కల్వర్టు మీదుగా వరద ప్రవహిస్తుండటంతో రాకపోకలకు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.

# బ్రహ్మానందం ప్రతిభ కలిగిన నటుడు



- తెరపై ఆయన కనిపిస్తేనే ఆనందం
- ఆత్మకథ పుస్తకాన్ని ఆవిష్కరించిన వెంకయ్య

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 12:** తెలుగు సినిమా పరిశ్రమకు దొరికిన వజ్రం హాస్యనటు-డు బ్రహ్మానందం. తెలుగు చిత్రాల్లోనే కాకుండా అనేక విభిన్న భాషా చిత్రాల్లో నటించి తనకంటూ ప్రత్యేకస్థానం సంపాదించుకున్నారు. ప్రపంచవ్యాప్తంగా పరిచయం అక్కర్లేని వ్యక్తిగా ఎదిగిన ఆయన ప్రయాణం ఎంతోమందికి మార్గదర్శకం. బ్రహ్మానందం తాజాగా రాసిన తన ఆత్మకథ పుస్తకాన్ని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు ఆవిష్కరించారు. స్క్రీన్ మీద బ్రహ్మానందం కనిపిస్తేనే ప్రేక్షకులకు నవ్వొస్తుందని వెంకయ్య నాయుడు అన్నారు. బ్రహ్మానందం హిందీ, ఇంగ్లిష్ లో మి అండ్ మై పేరుతో పుస్తకాన్ని రాయగా, ఈ పుస్తకాన్ని ఢిల్లీలో వెంకయ్యనాయుడు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వెంకయ్య మాట్లాడుతూ.. బ్రహ్మానందం సినిమాల్లో ఎనలేని పేరును సంపాదించుకున్నారు. ఆయన జీవిత చరిత్రను హిందీ, ఇంగ్లిష్ లో తీసుకొచ్చారు. ఆ పుస్తకాన్ని నేను ఆవిష్కరించడం సంతోషంగా ఉంది. బ్రహ్మానందం ఇప్పటికే 1200 ల సినిమాల్లో నటించారు. ఆయన ప్రేక్షకులకు ఎప్పటికీ ఫేవరెట్. ఆయన పుస్తకం ఆరు భాషల్లో వస్తోంది. బ్రహ్మానందం స్క్రీన్ మీద కనిపిస్తేనే ప్రేక్షకులు ఎంజాయ్ చేస్తారు. బ్రహ్మానందం ఇప్పటికీ సినిమాల్లో నటిస్తూనే ఉన్నారు. ఆయన అలుపెరగని ఆర్టిస్ట్. ఈ రోజుల్లో ప్రతి ఒక్కరూ మాతృభాషను నేర్చుకోవాలి. ఈ పుస్తకాన్ని హిందీ భాషలో తేవడం సంతోషం. ఎందుకంటే ఎక్కువ మంది మన దేశంలో మాట్లాడేది హిందీ భాష. మాతృభాషతో పాటు- అవసరం అయిన భాషలు నేర్చుకోవాలి. దేశంలో ఎక్కువ మందికి చేరువ కావాలంటే హిందీ అవసరం. ప్రపంచంలో మనుగడ సాగించి ఎదగాలంటే ఇంగ్లిష్ అవసరం. మన ఇండియా అభివృద్ధి బాగా చెందుతోంది అంటూ తెలిపారు వెంకయ్య నాయుడు. 30 ఏళ్ల సినీప్రస్థానంలో వెయ్యికిపైగా చిత్రాల్లో నటించిన హాస్యరాజు బ్రహ్మానందం అని వెంకయ్య నాయుడు కొనియాడారు. గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో స్థానం సంపాదించిన గొప్పనటుడని ప్రశంసించారు. పాకపాకలు షో ద్వారా బ్రహ్మానందం సినీరంగంలోకి అడుగుపెట్టారని గుర్తు చేశారు. సాధారణ కుటుంబం నుంచి సినీ రంగంలోకి వచ్చి శిఖరాగ్ర స్థానానికి చేరుకున్న ఆయన ప్రస్థానం ఒక ప్రభంజనమని కొనియాడారు. ఈ పుస్తకం దేశవ్యాప్తంగా ఉన్న పాఠకులకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. సేవా కార్యక్రమాల్లోనూ ముందుండే బ్రహ్మానందం.. మానవతా విలువలకు ప్రతీకని వెంకయ్య నాయుడు పేర్కొన్నారు.

# ఓటు చోరీ కాదు.. ఎమ్మెల్యేల చోరీపై మాట్లాడాలి

## రాహుల్‌కు కేటీఆర్ గట్టి సవాల్



**హైదరాబాద్,సెప్టెంబర్12 :** బీఆర్ఎస్ పార్టీ తరపున గెలిచి కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎమ్మెల్యేలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరోసారి మండిపడ్డారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీ ద్వంద్వ ప్రమాణాలపై కూడా కేటీఆర్ తీవ్ర విమర్శలు చేశారు. పార్టీ మార్చిన ప్రతి ఒక్క ఎమ్మెల్యేను రాహుల్ గాంధీతో సహా అనేక మంది కాంగ్రెస్ నేతలు స్వయంగా కలిశారని కేటీఆర్ గుర్తు చేశారు. కాంగ్రెస్ నేతలతో పార్టీ మారిన ఎమ్మెల్యేలు తీసుకున్న ఫోటోలను సోషల్ మీడియాలో చూపించి ఇవ్వాళ వీళ్లను మీరు గుర్తుపట్టగలరా అని ఎద్దేవా చేశారు. బిఆర్ఎస్ టికెట్ మీద గెలిచి కాంగ్రెస్ కండువా కప్పుకున్న ఎమ్మెల్యేలు, ఇప్పుడు మేము కాంగ్రెస్‌లో చేరలేదని అంటున్నారు.. ఇది ఎంత వరకు కరెక్ట్ అని కేటీ-ఆర్ ప్రశ్నించారు. అది కాంగ్రెస్ కండువా కాదు అని అంటు-న్నారు, మీరు దీన్ని ఒప్పుకుంటారా అని కేటీ-ఆర్ ప్రశ్నల వర్షం కురిపించారు. 'ఇది ఎమ్మెల్యేల చోరీ కాకపోతే ఇంకేమిటి?' అంటూ రాహుల్ గాంధీని నిలదీశారు. ఓటు- చోరీ గురించి రాహుల్ గాంధీ చేస్తున్న ఆరోపణలకంటే, ఎమ్మెల్యేల చోరీ కూడా చిన్న నేరం కాదని వ్యాఖ్యానించారు. ఈ ద్వంద ప్రమాణాలపై రాహుల్ గాంధీకి సిగ్గు లేదని కేటీఆర్ తీవ్ర విమర్శలు చేశారు

# సింగరేణిలో జెండా ఎగరేస్తాం

## జాగృతి అధ్యక్షురాలు కవిత



**హైదరాబాద్, సెప్టెంబర్ 12:** సింగరేణి ఎన్నికల్లో గెలవబ-ోయేది మనమేనని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. సింగరేణిలో జరుగుతున్న అవినీతిపై సీబీఐకి ఫిర్యాదు చేస్తామని ఆమె తెలిపారు. హైదరాబాద్ తెలంగాణ జాగృతి కార్యాలయంలో హెచ్ఎంఎస్ - సింగరేణి జాగృతి సంయుక్త సమావేశం ఏబీ సింగరేణి మైనర్స్ అండ్ ఇంజనీరింగ్ వర్కర్స్ యూనియన్ కేంద్ర కార్యవర్గ సమావేశం జరిగింది. ఇటీవల హెచ్ఎంఎస్ గౌరవ అధ్యక్షురాలిగా ఎన్నికైన కల్వకుంట్ల కవిత ఈ సమావేశంలో ప్రసంగించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత సింగరేణిలో అవినీతి రాజ్యమేలుతోందని కవిత ఆరోపించారు. రాబోయే సింగరేణి ఎన్నికల్లో హెచ్ఎంఎస్ జెండా ఎగురబోతోందని ఆమె జోస్యం చెప్పారు. అవినీతిని కట్టడి చేయకుంటే సింగరేణి భవన్‌ను ముట్టడిస్తామని కవిత హెచ్చరించారు.

# రైతు సమస్యలు ప్రస్తావిస్తే కేసులా

## మాజీమంత్రి హరీష్ రావు విమర్శలు



**హైదరాబాద్,సెప్టెంబర్12:** రైతుల యూరియా కష్టాలను చూపిస్తే మీడియాపై కేసులు పెడతారా..? అణిచివేతలు, ఆంక్షలతో జర్నలిస్టులను భయపెడుతారా..? అని కాంగ్రెస్ సర్కార్‌ను మాజీ మంత్రి హరీశ్‌రావు నిలదీశారు. రైతులు పడుతున్న యూరియా కష్టాలను ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చేందుకు ప్రయత్నించిన ఖమ్మం రిపోర్టర్ సాంబశివరావుపై పోలీసులు అక్రమ కేసులు బనాయించడం దుర్మార్గం అని మండిపడ్డారు. రైతుల సమస్యలను తెలుసుకునేందుకు వెళ్లిన జర్నలిస్టుపై పోలీసులు ఉల్టా కేసులు పెట్టడం రాష్ట్ర ప్రభుత్వ నిరంకుశ పాలనకు నిదర్శనం. గడిచిన 2 నెలలుగా రైతులు యూరియా కోసం అష్టకష్టాలు పడుతుంటే పట్టించుకోని ప్రభుత్వం.. ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని ఎత్తి చూపుతున్న మీడియా ప్రతినిధులపై కేసులు పెట్టడం శోచనీయం. శాంతిభద్రతల నిర్వహణను పక్కన పెట్టి ప్రజల గొంతు నొక్కేందుకు పోలీసులను వాడడం అప్రజాస్వామికం. జర్నలిస్ట్ సాంబశివరావుపై పెట్టిన కేసులను తక్షణం ఉపసంహరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని, డీజీపీని డిమాండ్ చేస్తున్నాం అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

# కామారెడ్డి కాంగ్రెస్ సభ వాయిదా



**హైదరాబాద్, సెప్టెంబర్ 12:** కామారెడ్డిలో 15న జరగనున్న సభను టీపీసీసీ వాయిదా వేసింది. భారీ వర్షాల సూచనతో సభను వాయిదా వేసినట్లు తెలిపింది. సభ తిరిగి ఎపుడు నిర్వహిస్తామనేది త్వరలో చెబుతామని ప్రకటించింది. బీసీ డిక్లరేషన్ ప్రకటించిన కామారెడ్డి గడ్డ మీద నుంచే రిజర్వేషన్లకు అడ్డుగా ఉన్న బీజేపీ సర్కారు మీద సమర శంఖం పూరించేందుకు కాంగ్రెస్ సిద్ధమైన సంగతి తెలిసిందే.. ఈ క్రమంలోనే సెప్టెంబర్ 15న కామారెడ్డిలో భారీ బహిరంగసభ నిర్వహించేందుకు ఏర్పాట్లు- చేస్తోంది. భారీ సభ నిర్వహించడం బీజేపీ మీద ఒత్తిడి తీసుకురావాలని కాంగ్రెస్ నాయకత్వం సన్నాహాలు చేస్తోంది. కామారెడ్డి సభకు కనీసం 2 లక్షల మందిని సమీకరించాలని పార్టీ నాయకులు టార్గెట్ గా పెట్టుకున్నారు. కామారెడ్డి, నిజామాబాద్, రాజన్న సిరిసిల్లా జిల్లాల నుంచి ప్రధానంగా జనాన్ని తరలించాలని భావిస్తు న్నారు. ఈ జిల్లాలకు చెందిన ముఖ్య నాయకులతో పీసీసీ లీడర్లు జనాలను తరలించే విషయంలో చర్చిస్తున్నారు. కామారెడ్డికి దగ్గరగా ఉండే మండలాలపై ఫోకస్ పెట్టాలని సూచిస్తున్నారు. త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు కూడా రానుండడంతో గ్రామ, మండలస్థాయి లీడర్లు కూడా ఉత్సాహం పనిచేసే అవకాశం ఉందని ఆశిస్తున్నారు. ఈ సభకు కాంగ్రెస్ జాతీయ స్థాయి నాయకులు హాజరు కావచ్చునని తెలుస్తోంది. ఈ క్రమంలోనే సభ నిర్వహణ, జన సమీకరణ తదితర అంశాలను పరిశీలించేందుకు ఆదివారం కామారెడ్డిలో సన్నాహక సమావేశం జరిగింది. సభ సక్సెస్ చేసేందుకు ఎలా పని చేయాలో పార్టీ శ్రేణులకు పీసీసీ చీఫ్ మంత్రులు దిశానిర్దేశర చేశారు. అయితే తెలంగాణకు భారీ వర్షాల హెచ్చరికతో సభను వాయిదా వేస్తున్నట్లు- టీపీసీసీ ప్రకటించింది.

# ఉపరాష్ట్రపతిగా రాధాకృష్ణన్ ప్రమాణం

- రాష్ట్రపతి భవన్‌లో ప్రమాణం చేయించిన ద్రౌపది ముర్ము
- హాజరైన ప్రధాని మోడీ, పలువురు ప్రముఖులు



**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 12:** భారత నూతన ఉప రాష్ట్రపతిగా సీపీ రాధాకృష్ణన్ శుక్రవారం ఉదయం 10 గంటలకు



ప్రమాణస్వీకారం చేశారు. రాష్ట్రపతి భవన్‌లో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆయనతో ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీతోపాటు–, కేంద్ర మంత్రులు అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్, నితిన్ గడ్కరీ, సుప్రీం చీఫ్ జస్టిస్ గవాయ్, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పాల్గొన్నారు. మాజీ రాష్ట్రపతులు, మాజీ ప్రధానులు, మాజీ ఉప రాష్ట్రపతులనూ ఈ కార్యక్రమానికి ఆహ్వానించారు. మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్, ఉప రాష్ట్రపతులు జగదీప్ ధన్‌ఖడ్, వెంకయ్యనాయుడు, హమీద్ అన్సారీ తదితరులు కూడా హాజరయ్యారు. కేంద్ర మంత్రులు జేపీ నడ్డా, పియూష్ గోయెల్, ధర్మేంద్ర ప్రదాన్ సహా పలువురు కేంద్ర మంత్రులు, లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా, ఎన్డీయే కూటమికి చెందిన నేతలు, ఎంపీలు, పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు హాజరయ్యారు. ఉప రాష్ట్రపతి ఎన్నికకు ఈనెల 9న జరిగిన పోలింగ్‌లో ఎన్డీయే కూటమి అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్ తన సమీప ప్రత్యర్థి జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డిపై 152 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. ఎన్నిక లాంఛనాలన్నీ పూర్తి కావడంతో గురువారం మహారాష్ట్ర గవర్నర్ పదవికి సీపీ రాధాకృష్ణన్ రాజీనామా చేశారు. దీంతో మహారాష్ట్ర బాధ్యతలను గుజరాత్ గవర్నర్ ఆచార్య దేవవ్రత్‌కు రాష్ట్రపతి ముర్ము అప్పగించారు. ఆర్‌ఎస్‌ఎస్, జన్‌సంఘ్ లాంటి సంస్థలతో 16 ఏండ్లకే రాధాకృష్ణన్ రాజకీయ జీవితం ప్రారంభమైంది. 1996లో తమిళనాడు బీజేపీ కార్యదర్శిగా, 2003 నుంచి 2006 మధ్య అధ్యక్షుడిగా పనిచేశారు. ఆ సమయంలో ఆయన రాష్ట్రంలో 93 రోజుల పాటు 19 వేల కి.మీ రథయాత్ర నిర్వహించారు. 2024, జూలై 31న ఆయన మహారాష్ట్ర గవర్నర్‌గా బాధ్యతలు స్వీకరించారు. అంతకుముందు జార్ఖండ్ గవర్నర్‌గా ఏడాదిన్నర పాటు చేశారు. తెలంగాణ ఇన్‌చార్జి గవర్నర్‌గా, పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్‌గానూ పనిచేశారు. 1998, 1999లో కోయంబత్తూర్ నుంచి ఆయన రెండుసార్లు ఎంపీగా చేశారు. అభిమానులు ఆయనను తమిళనాడు మోదీగా పిలుస్తారు.

## సంపాదకీయం



# దేశాన్ని దారిలో పెట్టాల్సిన బాధ్యత యువతదే!

ఒకప్పుడు జాతీయ రాజకీయాల్లో దక్షిణాది నేతలదే హవాగా ఉండేది. ఇప్పుడు అంతగా కనిపించడం లేదు. ముఖ్యంగా తెలు గు వారు జాతీయ రాజకీయాల్లో అరుదుగా ఉన్నారు. క్రమంగా ఒక్కొకరే కనుమరుగు అవుతున్నారు. కొత్త తరం రావాల్సి ఉన్నా రావడంలేదు. యువత రాజకీయాల్లో రాణించాల్సి ఉంది. దేశం అనేక సమస్యలు ఎదుర్కొంటున్న వేళ కొత్త తరాన్ని ఆహ్వానించాలి. రాజకీయాల్లో కూడా రిజర్వేషన్లు రావాలి. రిజర్వేషన్లు వస్తేనే పదవులు పట్టుకుని వేలాడుతున్న వారి స్థానంలో కొత్త రక్తం వస్తుంది. సర్పంచ్ నుంచి, ఎమ్మెల్యేలు, ఎంపిలకు కాలపరిమితి విధించుకోవాల్సి ఉంది. దేశం మూస పద్దతిలో నడవడం వల్లనే బంగ్లాదేశం, నేపాల్‌లో తిరుగుబాట్లు వచ్చాయి. నేపాల్‌లో యువతే ముందుకు కదిలింది. రాజకీయ స్వార్థంతో తీసుకున్న నిర్ణయాలను నిరసించడం ద్వారా దేశాన్ని కదిలించారు. దేశం ఏదైనా పదవీకాంక్షతో చేస్తున్న రాజకీయాల వల్ల ఆ దేశం పురోగమించడం లేదు. మనదేశంలోనూ ఇలాంటి సమస్యలే ఉన్నాయి. వీటిని నిలదీయాల్సి ఉంది. అందువల్ల యువతరం కొత్త ఆలోచనలతో రాజకీయాల్లో అడుగు పెట్టాల్సి ఉంది. పివి నరసింహారావు, జైపాల్ రెడ్డి, పర్వతనేని ఉపేంద్ర, సీతారాం ఏచూరి, సురవరం సుధాకర్ రెడ్డి లాంటి నేతల మరణం తరవాత అంతగా ప్రభావితం చేయగలిగిన నేతలు రావడం లేదు. వెంకయ్యనాయుడు పదవీ విరమణ తరవాత రాజకీయాలకు పూర్తిగా దూరంగా ఉన్నారు. దీంతో తెలుగువారి పాత్ర అంతకంతకూ కనుమరుగు అవుతోంది. ముఖ్యంగా జాతీయ రాజకీయాల్లో తెలుగు వారి పాత్ర లేకుండా పోతోంది. పూర్వపు ఎన్‌డిఎలో చంద్రబాబు నాయుడు కన్వీనర్‌గా బాగానే రాణించారు. ఒకప్పుడు ప్రధాని, రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి స్థాయికి ఎదిగిన నేతలు ఇప్పుడు అక్కడ కనిపించడం లేదు. చక్రం తిప్పే స్థాయి నుంచి ఇప్పుడంతా తెరమరుగు అవుతూ వచ్చారు. గతేడాది సీతారాం ఏచూరి మరణం, మొన్నీ మధ్యనే వయోభారంతో సురవరం సుధాకర్ రెడ్డి మరణంతో జాతీయస్థాయిలో నిలువగలిగిన నేతలు లేకుండా పోయారు. ఒకప్పుడు సర్వేపల్లి రాధాకృష్ణ, నీలం సంజీవరెడ్డి, పివి నరసింహారావు, కోట్ల విజయ భాస్కర్ రెడ్డి వంటి ఉద్దండులు జాతీయ రాజకీయాల్లో తమదైన ముద్ర వేశారు. తరవాత జైపాల్ రెడ్డి, విద్యాసాగర్ రావు, వెంకయ్యనాయుడు, సురవరం సుధాకర్ రెడ్డి, సీతారాం ఏచూరిలు కనిపించేవారు. ఇప్పుడు ఒక్కోక్కరే అదృశ్యమవుతూ వచ్చారు. ఉపరాష్ట్రపతి పదవి విరమణ తరవాత వెంకయ్య నాయుడు జాతీయ రాజకీయాలకు దూరంగా ఉన్నారు. కరీంనగర్‌కు చెందిన సిహెచ్ విద్యాసాగర్ రావు గవర్నర్ పదవి తరవాత ఇంటికే పరిమితం అయ్యారు. నిజానికి కెసిఆర్ జాతీయ రాజకీయాల్లో కొనసాగివుంటే మంచి నేతగా రాణించేవారు. ఆయన కూతురు కవితను జాతీయ రాజీయాల్లో కొనసగించినా ఆమె మంచి పట్టు సాధించేవారు. ఎందుకంటే కవిత మంచి ఇంగ్లీష్, హిందీ, ఉర్దూలలో మాట్లాడగలిగే సత్తా ఉన్న నేత. కానీ కెసిఆర్ ఎందుకనో ఆ వైపుగా ఆలోచించలేదు. ఇవాళ ఆమె ఢిల్లీ రాజకీయాల్లో ఉండివుంటే బిఆర్‌ఎస్‌కు ఇప్పుడీ దుర్గతి పట్టివుండేది కాదు. కెసిఆర్ స్వార్థ, కుటుంబ రాజకీయాల్లో పడిపోవడం వల్ల తనకున్న అవకాశాలను కోల్పోయారనే చెప్పాలి. తెలంగాణ సాధించిన తరవాత కుటుంబ రాజకీయాలను పక్కన పెట్టివుటే కెసిఆర్ అద్భుతంగా రాణించే వారు. భాషాపటిమ, వాక్చాతుర్యం కూడా అద్భుతంగా ఉన్న నేతగా కెసిఆర్ దేశ ప్రజలకు సుపరిచితం.కుటుంబ రాజకీయాలతో ఆయన తనకున్న ఇమేజ్‌ను దెబ్బ తీసుకున్నారు. లేకుంటే జాతీయ రాజకీయాల్లో ఓ వెలుగు వెలిగేవారు. జాతీయ రాజకీయాల్లో మనపాత్ర లేకుంటే ఉత్తరాది వారి పెత్తనం సాగనుంది. ఇప్పటికే బిజెపిలో కేవలం గుజరాత్ పెత్తనమే సాగుతోంది. దేశంపై వారిద్దరే అజమాయిషీ చెలాయిస్తున్నారు. అమిత్ షాకు ఇంగ్లీష్ అంతగా వచ్చినట్లు ఎక్కడా చూడలేదు. కానీ హోంమంత్రిగా నెట్టుకు వస్తున్నారు. జాతీయ రాజకీయాల్లో రాణించాలంటే హిందీ, ఆంగ్లంపై పట్టుతో ముందుకు సాగాల్సి ఉంటుంది. అలాగే దేశ రాజకీయాలను ఔపోసన పట్టాలి. సమస్యలపై అవగాహన ఉండాలి. వాటిపై పోరాటం చేసే సత్తా ఉండాలి. అప్పుడే రాణించగలరు. తెలుగుదేశం నుంచి కేంద్ర విమానాయన మంత్రి బాధ్యతలు నిర్వహిస్తున్న రామ్మోహన్ నాయుడు కొంత లోటు పూడ్చే అవకాశాలు లేకపోలేదు. అయితే పార్టీ ఆయనకు పూర్తి స్వేచ్ఛను ఇచ్చినప్పుడే ఇది సాధ్యం. ఎందుకంటే రామ్మోహన్ నాయుడు కూడా బాగా చదువుకున్న వాడే కాకుండా యువకుడు. చంద్రబాబు ఆయనకు బాగానే ప్రోత్సాహం ఇస్తున్నారు. ఇంగ్లీష్, హిందీలపై బాగా పట్టు సాధించారు. సమస్యలపై అవగాహన ఉంది. అనర్గళంగా మాట్లాడే స్వభావం ఉంది. పార్లమెంటులో చర్చల్లో ఆయన బాగా రాణిస్తున్నారు. ఢిల్లీ స్థాయిలో పార్టీ వ్యవహారాల్లో కూడా రామ్మోహన్ నాయుడును ప్రోత్సహిస్తే తెలుగుదేశం పార్టీకి మంచి బలం లభించగలదు. తెలంగాణ కు చెందిన కెఆర్ సురేశ్ రెడ్డి కూడా మంచి వక్త. హిందీ, ఇంగ్లీష్‌లలో కూడా ఆయన దిట్ట. కానీ బిఆర్‌ఎస్ ఆయన వాణిని వినియోగంచు కోవడం లేదు. ఇకపోతే దక్షిణాదికే వస్తే...నిర్మలా సీతారామన్ కూడా మంచి వక్త. సమస్యలపై అవగాహన ఉన్న నేత. ఆంగ్లం, హిందీల్లో బాగా పట్టుంది. అయితే ఆమె కేవలం రబ్బర్ స్టాంప్ రాజకీయాలకు అలవాటు పడ్డారు. పార్టీ లైన్ కన్నా, మోడీ లైన్‌లోనే ఆమె మసలుకోవాల్సి ఉంది. ఈక్రమంలో యువత రాజకీయాల్లో రావడానికి మంచి అవకాశం ఉంది. అందుకు ప్రస్తుతం ఖాళీ కూడా ఉంది. దీనిని పూడ్చగలిగే సత్తా ఉన్న నేతలు ముందుకు సాగితే మంచిది.

# నేపాల్‌లో దారుణ ఘటన

**హోటల్‌కు నిప్పు పెట్టిన దుండగులు ● యూపీకి చెందిన మహిళ మృతి**



**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 12:** పొరుగు దేశం నేపాల్‌లో జడ్ జనరేషన్–యువత నిర్వహిస్తున్న ఆందోళనలు తారాస్థాయికి చేరాయి. ఆర్మీ కంట్రోల్‌లోకి తీసుకున్న తర్వాత పరిస్థితులు కాస్త చక్కబడినట్లే కనిపించినా.. అక్కడక్కడ నిరసనకారులు పేట్రేగిపోతున్నారు. నిరసనల్లో భాగంగా ఒక హోటల్‌కు నిప్పు పెట్టడంతో భారత్‌కు చెందిన మహిళ చనిపోవడం దిగ్భ్రాంతికి గురిచేస్తోంది. ఉత్తరప్రదేశ్ ఘజియాబాద్‌కు చెందిన రాజేశ్ గోలా అనే 57 ఏళ్ల మహిళ చనిపోయింది. టూర్‌కు వెళ్లిన కుటుంబం హయత్ రెజెన్సీలో ఉండగా, ఆందోళన కారులు నిప్పు పెట్టారు. హోటల్ మంటల్లో చిక్కుకోవడంతో దూకి పారిపోయే ప్రయత్నంలో ప్రాణాలు కోల్పోయినట్లు ఆమె కుటుంబ సభ్యులు తెలిపారు. మంటలు పూర్తిగా వ్యాపించడంతో భయంతో ఒక్కసారిగా బిల్డింగ్ మీది నించి జంప్ చేసింది. దీంతో తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే ఆమె భర్త రాంవీర్ సింగ్ గోలా ఆమెను ఖాట్మండులోని త్రిభువన్ యూనివర్సిటీ ఆస్పత్రికి తరలించాడు. అప్పటికే ఆమె చనిపోయినట్లు వైద్యులు ప్రకటించారు.

# ఈ యేడాది చివర్లో భారత్‌కు ట్రంప్

**క్వాడ్ దేశాధినేతల సమావేశాల్లో పాల్గొనే ఛాన్స్**



**వాషింగ్టన్, సెప్టెంబర్ 12:** రష్యా చమురు కొనుగోలు కారణం చూపి ట్రంప్ విధించిన భారీ సుంకాలతో భారత్–అమెరికా మధ్య సంబంధాలు దెబ్బతిన్నాయి. ప్రస్తుతం రెండు దేశాల మధ్య సుంకాల వివాదం కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో కీలక పరిణామం చోటు– చేసుకుంది. అమెరికా అధ్యక్షుడు డొనాల్ట్ ట్రంప్ ఈ ఏడాది చివర్లో భారత్‌కు వచ్చే అవకాశం ఉంది. ఈ ఏడాది నవంబర్‌లో భారత్‌లో జరగనున్న క్వాడ్ దేశాధినేతల సదస్సుకు ట్రంప్ హాజరయ్యే అవకాశం ఉన్నట్లు– భారత్‌కు కాబోయే అమెరికా రాయబారి సెర్గీ గోర్ వెల్లడించారు. ఈ సదస్సు కోసం ఆయన ఎదురుచూస్తున్నట్లు తెలిపారు. ఈ పర్యటనకు సంబంధించి ఇంకా చర్చలు జరుగుతున్నాయని వివరించారు.

# స్పైస్‌జెట్ విమానానికి తప్పిన ముప్పు

**టేకాఫ్ సమయంలో ఊడిన చక్రం ● ముంబైలో క్షేమంగా దిగిన విమానం**




**ముంబై, సెప్టెంబర్ 12:** ఓ స్పైస్‌జెట్ విమానానికి ఊహించని ప్రమాదం ఎదురైంది. టేకాఫ్ సమయంలోనే విమాన చక్రాల్లో ఒకటి ఊడిపోయింది. అయినప్పటికీ ప్రయాణాన్ని కొనసాగించిన ఆ విమానం ముంబయి విమానాశ్రయంలో సురక్షితంగా దిగింది. దీంతో ప్రయాణికులు సహా సిబ్బంది ఊపిరి పీల్చుకున్నారు. ముందస్తుగా ఎమర్జెన్సీ ప్రకటించిన అధికారులు సంబంధిత చర్యలు చేపట్టారు. విమాన ల్యాండింగ్‌కు సంబంధించి వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. గుజరాత్‌లోని కండ్లా నుంచి ముంబయికి క్యూ400 స్పైస్‌జెట్ విమానం శుక్రవారం మధ్యాహ్నం బయలుదేరింది. ఆ సమయంలో విమానంలో 75 మంది ప్రయాణికులు ఉన్నారు. అయితే, టేకాఫ్ అయిన వెంటనే విమాన చక్రాల్లో ఒకటి రన్‌వేపైనే ఊడిపోయింది. విమానం నుంచి ఏదో వస్తువు పడినట్లు– గుర్తించిన ఎయిర్‌పోర్టు టవర్ కంట్రోల్ అధికారులు.. రన్‌వేపైకి తనిఖీ బృందాలను పంపించారు. విమానం –టైరు అని గుర్తించిన వెంటనే అప్రమత్తమయ్యారు. ముంబయి విమానాశ్రయ అధికారులకు సమాచారం అందించారు. కుడివైపు ఉన్న రెండు–టైర్లలో ఒకటి ఊడిపోయినట్లు– సమాచారం. దీంతో ఎమర్జెన్సీ ప్రకటించిన పైలట్లు–.. సురక్షితంగా దించారు. ఈ ఘటనను విమానయాన సంస్థ ధ్రువీకరించింది. విమానం సొంతశక్తితోనే –టె–ర్మినల్‌కు చేరుకుందని, ప్రయాణికులు సురక్షితంగా దిగారని వెల్లడించింది.

# సుప్రీంకోర్టు ఆవరణలో నిషేధాజ్ఞలు


**రీల్స్ తదితర కార్యకలాపాల నిషేధం**

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 12:** సుప్రీంకోర్టు ప్రాంగణంలోని హై సెక్యూరిటీ జోన్‌లో ఫొటోలు, రీల్స్ చేయడం, వీడియోలు తీయడంపై సర్వోన్నత న్యాయస్థానం నిషేధం విధిస్తూ సర్క్యులర్ జారీ చేసింది. సెప్టెంబరు 10న జారీచేసిన ప్రకటనలో మీడియా సిబ్బంది ఇంటర్వ్యూలు, వార్తలకు సంబంధించిన ప్రత్యక్ష ప్రసారాలను కేవలం భద్రతా ప్రమాణాలకు అనుగుణమైన జోన్‌లో మాత్రమే నిర్వహించాలని సుప్రీంకోర్టు పేర్కొంది. కోర్టు ప్రాంగణంలో అధికారిక వినియోగానికి మినహా, వీడియోగ్రఫీ, రీల్స్ చేయడానికి, ఫొటోలు తీయడం కోసం ఉపయోగించే ఫోన్స్, కెమెరా, –ట్రైపాడ్, సెల్ఫీ స్టిక్ వంటి పరికరాలను న్యాయస్థానం నిషేధించింది. ఈ మార్గదర్శకాలను ఉల్లంఘించిన వారిపై బార్ అసోసియేషన్ లేదా రాష్ట్ర బార్ కౌన్సిల్ తగిన చర్యలు తీసుకోవాలి. మీడియా సిబ్బంది, నిబంధనలను అతిక్రమిస్తే ఆ మీడియాకి నెల పాటు– ప్రాంగణంలోకి అడుగు పెట్టకుండా ఆదేశాలు ఇవ్వవచ్చు. కోర్టు సిబ్బంది లేదా రిజిస్ట్రీ, సంబంధిత ఉన్నత అధికారులు ఉల్లంఘనలకు పాల్పడితే తీవ్రంగా పరిగణిస్తూ.. వారిపై క్రమశిక్షణా చర్యలు తీసుకుంటాం అని సర్క్యులర్‌లో పేర్కొంది. హై సెక్యూరిటీ– జోన్‌లో సిబ్బంది, న్యాయవాదులు లేదా ఇతరులు ఫొటోలు లేదా వీడియోలు తీయకుండా నిరోధించే హక్కు భద్రతా సిబ్బందికి ఉంటుందని జారీ చేసిన సర్క్యులర్‌లో పేర్కొంది.

# డీజిల్‌లో ఐసోబుటనాల్ మిశ్రమం

**ఇందన ధరల దృష్ట్యా ప్రయోగం**

**కేంద్రమంత్రి గడ్కరీ వెల్లడి**



**న్యూఢిల్లీ,సెప్టెంబర్ 12:** దేశంలో ఇంధన దిగుమతుల ఖర్చును తగ్గించేందుకు ఇథనాల్ కలుపుతున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే ఇ20 పెట్రోల్ వాడకం గురించి వాహనదారుల్లో ఉన్న అపోహలపై కేంద్రం క్లారిటీ–ఇచ్చింది. అయితే తాజాగా ఇథనాల్‌కు బదులుగా ఐసోబుటనాల్‌ను డీజిల్‌లో కలపనున్నట్లు– కేంద్ర రోడ్డు రవాణా మంత్రి నితిన్ గడ్కరీ వెల్లడించారు. డీజిల్‌లో ఇథనాల్‌ను కలిపే ప్రయోగం విజయవంతం కాలేదని.. అందువల్ల దానికి బదులుగా ఐసోబుటనాల్ మెరుగైనది గుర్తించినట్లు– చెప్పారు. డీజిల్‌లో ఇథనాల్ మిక్స్ చేసినప్పుడు ఇంజిన్ సమస్యలతో పాటు– కొన్ని సాంకేతిక సమస్యలు వచ్చాయని చెప్పారు. బయోఫ్యూయల్ మిక్సింగ్ విదేశీ కరెన్సీని ఆదాచేయటంతో పాటు– భారీ ఫ్యూయెల్ బిల్లుల నుంచి ఉపశమనం కల్పిస్తుందని కేంద్ర ప్రభుత్వం భావిస్తోంది. పెట్రోల్ లో ఇథనాల్ మిక్సింగ్ పై సోషల్ మీడియాలో తనపై కావాలనే తప్పుడు ప్రచారం కొనసాగించాలని గడ్కరీ ఇటీవల అన్నారు. అవి పూర్తిగా పెట్రోల్ లాబీ స్పాన్సర్ చేసిన పెయిడ్ ప్రచారం అన్నారు గడ్కరీ. ఈ20 ఇంధనానికి వ్యతిరేకంగా జరుగుతున్న ప్రచారం రాజకీయంగా ప్రేరేపించబడిందని అన్నారు. ఇథనాల్ వల్ల వాహనాల ఇంజన్లు పాడవుతాయనం పూర్తిగా నిరాధారమైనదిగా కొట్టిపడేశారు. కానీ కొందరు నిపుణులు మాత్రం ఇథనాల్ వల్ల పాత వాహనాల్లో ఇంజిన్లో తుప్పు, రబ్బర్ భాగాలు పడవటం జరుగుతుందని అంటున్నారు. మైలేజ్ కూడా దెబ్బతింటు–ందని చెబుతున్నారు. ప్రస్తుతం డీజిల్ విషయంలో ఐసోబుటనాల్ కలపాలనుకోవటానికి కారణం అందులో ఇథనాల్ కంటే ఎక్కువ ఎనర్జీ ఉండటమే. డీజిల్‌లో కలిపినప్పుడు ఇంజిన్ పనితీరు మెరుగుపడి కాలుష్యం కూడా తగ్గినట్లు– గుర్తించారు. ఇథనాల్ మాదిరిగానే ఐసోబుటనాల్ కూడా చెరకు, మొక్కజొన్న వంటి పంటల నుంచి తయారు చేస్తారు. ఇక్కడ అసలు సమస్య ఏంటంటే ఐసోబుటనాల్‌ను పెద్ద ఎత్తున ఉత్పత్తి చేయడమే. దీని శుద్ధికి కర్మాగారాలకు నూ టెక్నాలజీ అవసరం ఉందని తెలుస్తోంది.

నేటి సాక్షి
TGTEL/25/A1737 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
శనివారం 13 సెప్టెంబర్ 2025 కరీంనగర్ 





# జేఐహెచ్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం





## కరీంనగర్ లో రెండు చోట్ల నిర్వహణ
## 150 యూనిట్ల రక్తం సేకరణ
## పెద్ద సంఖ్యలో తరలివచ్చిన యువత

**నేటి సాక్షి, కరీంనగర్:** ప్రవక్త మహ్మద్ జన్మదిన మాసోత్స వాల సందర్భంగా జమాతే ఇస్లామి హింద్(జేఐహెచ్), రుమాన్ హాస్పిటల్ ఆధ్వర్యంలో మదర్ థెరిస్సా బ్లడ్ బ్యాంక్ ట్రస్ట్ సౌజన్యంతో నగరంలోని తెలంగాణ చౌక్, నాకా చౌరస్తాలో శుక్రవారం మెగా రక్తదాన శిబిరాలు నిర్వహించారు. తెలంగాణ చౌక్ రక్తదాన శిబిరాన్ని వన్ టౌన్ సీఐ రాంచందర్‌రావు ప్రారంభించగా, మాజీ కార్పొరేటర్లు ఫేరోజ్, రమణరావు, జేఐహెచ్ మంకమ్మతోట ప్రెసిండెంట్ ఎండీ ఖైరుద్దీన్, సాజిద్ ఖాన్, సీనియర్ జర్నలిస్టు నిసార్ అహ్మద్, మౌలానా షోహెబ్ లతీఫీ, షాద్, జేఐహెచ్ డిస్ట్రిక్ట్ ప్రెసిడెంట్ సోహెబ్ అహ్మద్ ఖాన్, మొహ్మద్ అబరారుద్దీన్, ఎండీ జకరీయ, అజీజ్ మహ్మద్, అమ్మార్ లతీఫీ తదితరులు పాల్గొన్నారు. నాకా చౌరస్తాలో త్రీటౌన్ సీఐ జాన్ రెడ్డి శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ సేవ కార్యక్రమంలో భాగంగా రక్తదాన శిబిరం నిర్వహించడం అభినందనీయమని, ఒకరి రక్తదానంతో ఒకరి ప్రాణం కాపాడవచ్చని పేర్కొన్నారు. రక్తదానం మహాదానం అని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ అబ్బాస్ సమి, జేఐహెచ్ డిస్ట్రిక్ట్ ప్రెసిడెంట్ సోహెబ్ అహ్మద్ ఖాన్, మాజీ కార్పొరేటర్ అలీబాబా, రజ్వి చమన్ ప్రెసిడెంట్ ఎండీ రఫీఖ్, కార్ఖానగడ్డ ప్రెసిడెంట్ ముజమ్మిల్ ఇర్ఫాన్, రుమాన్ హాస్పిటల్ డైరెక్టర్ అజరుద్దీన్ ఖాన్, నయీం, కరీం తదితరులు పాల్గొన్నారు. రెండు చోట్ల నిర్వహించిన శిబిరాల్లో యువత పెద్ద సంఖ్యలో పాల్గొని రక్తదానం చేశారు. ఆయా శిబిరాల నుంచి మొత్తం 150 యూనిట్ల రక్తం సేకరించినట్టు మదర్ థెరిస్సా బ్లడ్ బ్యాంక్ ట్రస్ట్ వారు తెలిపారు. ఈ శిబిరాల్లో కులమతాలకు అతీతంగా చాలా మంది రక్తదానం చేశారు. రక్తదాతలకు జేఐహెచ్ డిస్ట్రిక్ట్ ప్రెసిడెంట్ సోహెబ్ అహ్మద్ ఖాన్ అభినందనలు తెలిపారు.





# బొడ్డెమ్మ



## తెలంగాణ సాంప్రదాయానికి ప్రాణం

**నేటి సాక్షి, నల్లబెల్లి ప్రతినిధి సెప్టెంబర్ 12:** తెలంగాణ ప్రాంతానికే తలమానికంగా బాసిల్లుతూ యావత్ ప్రపంచం దృష్టిని ఆకర్షిస్తున్న సాంస్కృతిక పర్వం బతుకమ్మ. ఆ బతుకమ్మ పర్వానికి కచ్చితంగా తొమ్మిది రోజుల ముందు గ్రామీణ ప్రాంతాల్లో ప్రారంభమయ్యే వేడుకే బొడ్డెమ్మల పర్వం. నల్లబెల్లి మండల కేంద్రంలో శుక్రవారం సాయంత్రం మహాత్మా గాంధీ రోడ్డు హరిత యూత్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలు పండుగగా బొడ్డెమ్మ వేడుకలు అంగరంగ వైభవంగా మొదటిరోజు గౌరమ్మని ప్రతిష్టించి చుట్టూ మహిళలు కోలాట బృందాలతో ఆటపాటలతో చిన్న,పెద్ద అందరు కలిసి గౌరమ్మ కు పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. పంటలు సమృద్ధిగా పండాలని ప్రజలు సుఖసంతోషాలతో ఆరోగ్యంగా ఉండాలని మహిళలు గౌరమ్మను వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో పిట్టల సుజాత, పిట్టల సంధ్య,ముత్యాల మౌనిక, వైనాల స్వప్న, పిట్టల సరోజన, ముత్యాల రామ, కర్ణ కంటి రోజు, లావణ్య కాలనీ మహిళలు పాల్గొన్నారు.



### జర్నలిస్ట్ సాంబశివరావుపై పెట్టిన
# అక్రమ కేసును ఎత్తివేయాలి

**నేటి సాక్షి, ఖమ్మం:** ఖమ్మం జిల్లా కొనిజర్లలో యూరియా కోసం రైతులు పడుతున్న బాధను టి.వి ద్వారా ఈ సమాజానికి తెలియజేసే ప్రయత్నం చేసిన టి-న్యూస్ ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రతినిధి సాంబశివరావు పై పోలీసులు అక్రమ కేసు నమోదు చేయడాన్ని టియూడబ్ల్యుజే రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నది. రైతుల సమస్యను తెలియచేసే ప్రయత్నం చేయడమే జర్నలిస్ట్ సాంబశివరావు చేసిన నేరమా అని ప్రశ్నించింది. రిపోర్టర్ గా తన బాధ్యతను తాను నిర్వహిస్తుంటే పోలీసులే అతన్ని అడ్డుకొని, పైగా అయనపైనే కేసులు పెట్టడం శోచనీయం. కాంగ్రెస్ ప్రభుత్వంలో జర్నలిస్టులపై అక్రమ కేసులు పెట్టడం పెరిగిపోతున్నాయి. జర్నలిస్టులపై నాన్ బెయిలబుల్ కేసు నమోదు చేయడం మీడియా స్వేచ్ఛను హరించడమేనని, ఇలాంటి అక్రమ కేసులను ప్రజాస్వామికవాదులు సైతం ముక్త కంఠంతో ఖండించాలని టియూడబ్ల్యుజే రాష్ట్ర అధ్యక్షులు అల్లం నారాయణ, ప్రధాన కార్యదర్శి ఆస్కాని మారుతీ సాగర్, టెంజు రాష్ట్ర అధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎ.రమణ కుమార్ లు కోరారు. పోలీసులు టి- న్యూస్ ఖమ్మం జిల్లా ప్రతినిధి సాంబశివ రావు పై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు.

### ఖండించిన ఎంపీ వద్దిరాజు

సాంబశివరావుపై అక్రమంగా కేసు నమోదు చేయడాన్ని ఎంపీ వద్దిరాజు రవిచంద్ర ఖండించారు. జిల్లాలో యూరియా అందక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతుంటే.. యూరియా అందించలేని సర్కారు రైతులు, రైతు సంఘాల నాయకులు, జర్నలిస్టులపై కేసులు నమోదు చేస్తూ నిర్బంధాలు ప్రయోగించడంపై ఆయన తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యంలో ఇలా ప్రశ్నించే వారిని కేసులు నిర్బంధాల పేరుతో భయపెట్టాలనుకోవడం దుర్మార్గమని ఆయన పేర్కొన్నారు. సాంబశివరావు పై పెట్టిన కేసును తక్షణం ఎత్తివేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# అర్హత లేకున్నా వైద్యం

### ఆర్ఎంపీ డాక్టర్లపై కేసు నమోదు

**నేటి సాక్షి, ఆసిఫాబాద్ టౌన్:** ఎలాంటి వైద్య కోర్సులు చదవకుండా ఆసిఫాబాద్ లో ఆర్ఎంపీ డాక్టర్లుగా వైద్యం అందిస్తున్న ముగ్గురిపై కేసు నమోదు చేసినట్లు ఆసిఫాబాద్ ఎస్ హెచ్ఓ బాలాజీ వరప్రసాద్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన వివరాల ప్రకారం.. అర్హత లేకున్నా డాక్టర్ అని చెపుతూ అనారోగ్యంతో వచ్చిన వాళ్లకు అలోపతి మందులు ఇస్తూ, ఇంజెక్షన్లు ఇస్తూ వారికి చికిత్సలు చేస్తున్న ముగ్గురు ఆర్ఎంపీ డాక్టర్లు రుప్నార్ రమేశ్, వానమ్ మధుకర్, చంద్రకంటి రవికాంత్ పై ఆగస్టు 14న కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ముగ్గురిని శుక్రవారం కోర్టులో హాజరు పరిచినట్లు తెలిపారు.

# దాడి కేసులో నలుగురిపై కేసు

**నేటి సాక్షి, ఆసిఫాబాద్ టౌన్:** కిరామేరి మండల పశువుల వ్యాపారస్తులపై దాడి చేసిన నలుగురిపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరిచినట్లు ఆసిఫాబాద్ ఎస్ హెచ్ ఓ వరప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం పశువులను కొనుగోలు చేసుకుని వస్తున్న క్రమంలో కేరమేరీ పశువుల వ్యాపార స్తులను తుంపల్లి గ్రామ శివారులో కర్రలతో, ఇనుప రాడ్లతో దాడి చేసి తీవ్రంగా గాయపరచిన వారిపై ఆగస్టు 18 తేదీన కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. దాడి చేసిన నయ్యూమ్ ఖురేషీ (ఎండీ నయీామ్), ఎండీ ఫరూఖ్ ఖురేషీ ( ఫారుఖ్ మొహ్మద్), ఎండీ హాఫీజ్(పప్పు), ఖలీమ్ మొహ్మద్‌ను అరెస్టు చేసి శుక్రవారం కోర్టులో హాజరు పరిచినట్లు ఎస్‌హెచ్ఓ తెలిపారు.

# ఆదర్శం.. 'ఆ నలుగురు' గ్రూప్



**నేటి సాక్షి, గుడిహత్నూర్:** ఎవరికైనా సహాయం చేయాలంటే డబ్బు మాత్రమే కాదని.. మంచి మనసు కావాలని.. ఒక చేతితో సహాయం చేస్తే మరో చేతికి తెలియవద్దన్నసామెతకు సీతాగొంది గ్రామ యువకులు ఉదాహరణగా నిలుస్తున్నారు. గుడిహత్నూర్ మండలం సీతాగొంది గ్రామంలో 5 సంవత్సరాలుగా ఎవరైనా చని పోతే వారి కుటుంబ సభ్యులకు అత్యక్రియల సహాయార్థం రూ.5,500 స్వాతహాగా పోగుచేసి అందిస్తున్నారు. ఆ నలుగురు అనే పేరుతో గ్రూప్ లాగా ఏర్పడి ఎంతో మందికి ఆదర్శంగా నిలుస్తున్నారు. ప్రతి గ్రామాల్లో ఇలా చేయడం ద్వారా హఠాత్తుగా చనిపోయే నిరుపేదల కుటుంబ సభ్యులకు కాసింత అండ అవుతామని సీతాగొంది యువకుల ఆలోచన. వారి సేవలను మండల వాసులు హాట్సాఫ్ చెబుతున్నారు.

# ఆదివాసి గ్రామాల అభివృద్దే ఆది కర్మయోగి అభియాన్ లక్ష్యం



**నేటి సాక్షి, నేరడిగొండ:** మారుమూల ఆదివాసి గ్రామాలను అభివృద్ధి పర్చడమే ఆది కర్మయోగి అభియాన్ లక్ష్యమని బ్లాక్ మాస్టర్ ట్రైనీ జాదవ్ తానాజీ అన్నారు. ఆది కర్మ యోగి అభ్యాన్ లో భాగంగా శుక్రవారం లింగట్ల గ్రామపంచాయతీలో గల నంద్యాతాండలో గ్రామ సభను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గ్రామంలోని మౌలిక సదుపాయాల కొరత, వనరులను గుర్తించడానికి తగిన సూచనలు చేశారు. అదేవిధంగా నందియాతాండను ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడానికి తగిన కార్యాచరణను రూపొందించడం జరిగిందిని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రకాష్, టి సునీల్, గజేందర్, పి మోతిలాల్, రాములు, అంగన్వాడి టీచర్, గ్రామ కారోబారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# నూతన తహశీల్దార్ కు సన్మానం

**నేటి సాక్షి, పెంచికల్‌పేట్:** పెంచికల్‌పేట్ నూతన తహశీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన తిరుపతిని మండల నాయకులు ఘనంగా సన్మానించారు. శుక్రవారం పెంచికల్‌పేట్ మండల తహశీల్దార్ కార్యాలయంలో నాయకులు తహశీల్దార్‌ను మర్యాదపూర్‌ంగా కలిశారు. ఈ సందర్భంగా శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల కోనేరు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



నేటి సాక్షి
TGTEL/25/A1737 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాల వార్తలుగా..
6 కరీంనగర్ శనివారం 13 సెప్టెంబర్ 2025

# నకిలీ క్రిప్టో పేరిట 1.20 కోట్లు స్వాహా

మూడు నెలల్లో మూడింతలు అంటూ బురిడీ

17 మందికి కుచ్చుటోపీ

మాజీ కార్పొరేటర్ ను అరెస్ట్ చేసిన కరీంనగర్ రూరల్ పోలీసులు




**నేటి సాక్షి, కరీంనగర్ క్రైం :** నకిలీ క్రిప్టో కరెన్సీ పేరిట 17 మంది బాధితుల నుంచి ₹1.20 స్వాహా చేసిన కరీంనగర్ మాజీ కార్పొరేటర్ కట్ల సతీష్‌ను శుక్రవారం కరీంనగర్ రూరల్ పోలీసులు అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలించారు. రూరల్ సీఐ నిరంజన్ రెడ్డి వివరాల ప్రకారం.. తీగలగుట్ట పల్లికి చెందిన నున్సావత్ భాస్కర్ అనే వ్యక్తి సెప్టెంబర్ 11న కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. కోతిరాంపూర్ కు చెందిన మాజీ కార్పొరేటర్ కట్ల సతీష్ తనకు పరిచయస్తుడని, అతను 'మెటా ఫండ్ క్రిప్టో' అనే స్కీమ్‌లో పెట్టుబడి పెట్టమని తనను ఆశ చూపించాడని ఫిర్యాదులో పేర్కొన్నాడు. ఈ స్కీమ్‌లో ₹50 లక్షలు పెట్టుబడి పెడితే, మూడింతలు లాభాలు వస్తాయని సతీష్ నమ్మబలికాడని, సతీష్ మాటలు నమ్మి, భాస్కర్ 2024 జూన్ నెలలో ₹15 లక్షలను సతీష్‌కు ఇచ్చాడు. అంతేకాకుండా, మరింత మందిని ఈ పథకంలో చేరిస్తే ఎక్కువ లాభాలు వస్తాయని సతీష్ చెప్పడంతో, భాస్కర్ తన పరిచయస్తులైన మరో 17 మందిని కూడా ఈ స్కీమ్‌లో చేర్చాడు. ఆ 17 మంది ద్వారా 2024 జూన్ నెలలో సతీష్ మొత్తం ₹1.20 కోట్లు వసూలు చేశాడు. ఈ మొత్తానికి మూడు నెలల్లో మూడింతలు లాభాలు ఇస్తానని వారికి హామీ ఇచ్చాడు. అయితే, ఇప్పటివరకు ఒక్క రూపాయి కూడా తిరిగి ఇవ్వలేదని బాధితులు తమ ఫిర్యాదులో తెలిపాడు. సతీష్ ను అడిగినప్పుడు డబ్బులు ఇవ్వకుండా బెదిరించాడని బాధితులు ఆరోపించాడు. దీనిపై కరీంనగర్ రూరల్ ఇన్‌స్పెక్టర్ ఏ. నిరంజన్ రెడ్డి, సీసీఎస్ సీఐ ప్రకాష్ గౌడ్, రూరల్ ఎస్‌ఐలు నరేష్, తిరుపతి, సిబ్బందితో కలిసి నిందితుడిని అరెస్ట్ చేశారు. సతీష్ వద్ద నుంచి ఒక ఐపాడ్, రెండు మొబైల్ ఫోన్లు, కొన్ని బ్యాంక్ అకౌంట్ వివరాలను స్వాధీనం చేసుకున్నారు. సతీష్‌ను కోర్టుకు, రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు. ఈ కేసులో మరో ఇద్దరు నిందితులు పరారీలో ఉన్నారని, వారిని కూడా త్వరలోనే పట్టుకుంటామని ఇన్‌స్పెక్టర్ ఏ. నిరంజన్ రెడ్డి చెప్పారు. కేసును త్వరగా ఛేదించి, నిందితుడిని పట్టుకున్న పోలీస్ సిబ్బందిని కరీంనగర్ సీపీ గౌస్ ఆలం, రూరల్ ఏసీపీ విజయ్ కుమార్ అభినందించారు.



# 130 మంది మందు బాబులకు జరిమానా

**నేటి సాక్షి, సిరిసిల్ల :** వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే గారి ఆదేశాల మేరకు 14 రోజులుగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించగా, 130 మంది మందు బాబులు పట్టుబడ్డారు. వీరిని శుక్రవారం వేములవాడ కోర్టులో పోలీసులు ప్రవేశపెట్టగా, 70 మంది ద్విచక వాహనదారులకు రూ.2000 చొప్పున, 30 మందికి రూ.5000, 30 మందికి రూ.వెయ్యి చొప్పున జరిమానాలు విధిస్తూ మేజిస్ట్రేట్ ప్రవీణ్ తీర్పు ఇచ్చినట్టు టౌన్ సీఐ వీరప్రసాద్ తెలిపారు. వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ లో డ్రంక్ అండ్ డ్రైవ్ లోపట్టుబడిన మందు బాబులకు పట్టణ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్, ట్రాఫిక్ ఎస్.ఐ రాజు ఆధ్వర్యంలో కౌన్సిలింగ్ నిర్వహించి వారితో ఇంకెప్పుడు మద్యం సేవించి వాహనాలు నడపమని ప్రతిజ్ఞ చేపించారు. ఈ సందర్భంగా సి.ఐ మాట్లాడుతూ...ప్రతి రోజు పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, వాహన తనిఖీలు నిర్వహించాడం జరిగుతుందని, మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడిన వ్యక్తుల పై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. మద్యం సేవించి వాహనాలు నడుపుతు పట్టుబడిన వారికి వారి తల్లితండ్రుల, లేదా కుటుంబ పెద్దల సమక్షంలో కౌన్సెల్లింగ్ ఇవ్వడం జరిగుతుందని అన్నారు.మద్యం సేవించి వాహనాలు నడిపి పట్టుబడితే భవిష్యత్తులో వచ్చే ఉద్యోగ అవకాశాలు కానీ, ఉపాధి అవకాశలకు పోలీస్ వెరైఫికేషన్ సమయంలో ఇబ్బందులు కలుగుతయని,ట్రాఫిక్, రోడ్ భద్రత నియమ నిబంధనలను ఉల్లంఘిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# మత్తు పదార్థాలు విక్రయిస్తే చర్యలు

టాస్క్ ఫోర్స్ ఎస్సై శ్రీకాంత్ ● వేములవాడలోని పలు షాపుల్లో తనిఖీలు




**నేటి సాక్షి, వేములవాడ:** గంజాయి, ఇతర మత్తు పదార్థాలు కలిగి ఉన్నా, ఇతరులకు విక్రయించినా కఠిన చర్యలు తప్పవని టాస్క్ ఫోర్స్ ఎస్ఐ శ్రీకాంత్ హెచ్చరించారు. జిల్లాలో మత్తు పదార్థాల నిర్మూలానే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని, ప్రభుత్వం నిషేధించిన గంజాయి,మరే ఇతర మత్తు పదార్థాల గురించి జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఆదేశాల మేరకు వేములవాడ పట్టణ పరిధిలో ఉన్న ఉన్న పాన్ షాపులలో,కిరాణా షాప్ లలో మత్తు పదార్థాలను గుర్తించే పోలీస్ నార్కోటిక్ జగిలాలతో ఆకస్మిక తనిఖీలు నిర్వహించడం జరిగిందన్నారు. జిల్లాలో జిల్లాలో మత్తు పదార్థాల నిర్మూలానే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని,జిల్లాలో విస్నూత కార్యక్రమాల ద్వారా ప్రజలకి మత్తు పదార్థాల వల్ల కలుగు అనార్థాల గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అందువలన పట్టణ పరిధిలో ఉన్న పాన్ షాప్ లలో గంజాయి పదార్థాలను గుర్తించే జగిలాలతో ఆకస్మిక తనిఖీలు నిర్వహించడం జరిగిందని,జిల్లాలో గంజాయి, మరే ఇతర మత్తు పదార్థాలు కలిగి ఉన్న, ఇతరులకు విక్రయించిన చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎవరైనా వ్యక్తుల వద్ద,పాన్ షాప్ లలో కిరాణా షాపుల్లో మరే ఇతర షాపుల్లో నైనా ప్రభుత్వం నిషేధించిన గంజాయి, మత్తు పదార్థాలు కలిగి ఉన్నా లేక విక్రయిస్తున్నట్లు సమాచారం ఉంటే ప్రజలు వెంటనే డయల్ 100 లేదా దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్ లో సమాచారం అందించాలని సమాచారం అందించిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

# నేడు జాతీయ లోక్ అదాలత్

కక్షిదారులు వినియోగించుకోవాలి

జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ చైర్ పర్సన్, న్యాయమూర్తి పీ. నీరజ

**నేటి సాక్షి, సిరిసిల్ల:** జాతీయ లోక్ అదాలత్‌ను శనివారం నిర్వహించనున్నట్లు జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ చైర్ పర్సన్, న్యాయమూర్తి పీ. నీరజ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని జిల్లా కోర్టు కాంప్లెక్స్‌లో ఉదయం 10.30 గంటల నుంచి జాతీయ లోక్ అదాలత్ చేపట్టనున్నట్లు తెలిపారు. కక్షిదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని సివిల్, క్రిమినల్ కేసులు పరిష్కరించుకోవాలని సూచించారు.




# రాష్ట్రస్థాయి యోగా పోటీలకు అల్ఫోర్స్ విద్యార్థి ఎంపిక




**నేటి సాక్షి, కరీంనగర్:** రాష్ట్రస్థాయి యోగా పోటీలకు స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఈ-టెక్నో పాఠశాలకు చెందిన 6వ తరగతి విద్యార్థిని ఎం. ఈశానా ఎంపికైనట్టు అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వీ నరేందర్ రెడ్డి తెలిపారు. ఇటీవల కరీంనగర్ జిల్లా కేంద్రంలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఇండోర్ స్టేడియంలో కరీంనగర్ జిల్లా యోగా అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి అండర్ 12 బాలికల విభాగంలో ఈశానా పాల్గొని, అత్యుత్తమ ప్రతిభ కనబర్చి, రాష్ట్రస్థాయికి ఎంపికైనట్టు వివరించారు. ఈ మేరకు శుక్రవారం విద్యార్థినికి అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ.. ఈశానా జిల్లా స్థాయి పోటీల్లో మూడో స్థానాన్ని కైవసం చేసుకుని, త్వరలో హైదరాబాద్ నిర్వహించబోయే రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికవ్వడం చాలా హర్షదాయకమని చెప్పారు. రాష్ట్రస్థాయిలోనూ ఘన విజయాలను నమోదు చేసి జాతీయస్థాయికి ఎంపిక కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, వ్యాయామ ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు



# మహిళా ఉద్యోగినికి లైంగిక వేధింపులు

వాట్సాప్ లో అసభ్యంగా మెసేజ్‌లు

జగిత్యాల పోలీసులకు ఫిర్యాదు.. కేసు నమోదు

పెగడపల్లి తహసీల్దార్ రిమాండ్

**నేటి సాక్షి, జగిత్యాల (రాధారపు నర్సయ్య):** ఉన్నత చదువులు చదివి.. ఉన్నత ఉద్యోగం సంపాదించినప్పటికీ అతని సభ్యతా-సంస్కారాలు నేలబారువని నిరూపించుకున్నాడో పెద్దసారు.! తన తోటి మహిళా ఉద్యోగినితో లైంగిక వేధింపులకు గురిచేస్తూ ఆమెను మానసికంగా వేధింపులకు పాల్పడ్డాడు. వీలైనప్పుడల్లా ఆమెకు 'వాట్సాప్'లో అసభ్యంగా మెసేజ్ లు పంపిస్తూ మనోవేదనకు గురిచేశాడు. దీంతో ఆమె ఆ వేధింపులు భరించలేక జగిత్యాల టౌన్ పోలీసులను ఆశ్రయించింది. దీంతో టౌన్ సీఐ కరుణాకర్ రంగంలోకి దిగి, తహసీల్దార్ రవీందర్ నాయక్ పై కేసు నమోదు చేసి, రిమాండ్ కు పంపిన సమాచారం జగిత్యాల జిల్లాలో సంచలనం సృష్టిస్తోంది.

## కాళ్లు మొక్కుతాని రాయబేరాలు

పోలీసుల కథనం ప్రకారం.. జగిత్యాలలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు అందజేసేందుకు జిల్లా యంత్రాంగం జిల్లాలోని వివిధ మండలాల్లోని మండల స్థాయి అధికారులతో విచారణ బృందాలను ఏర్పాటు చేసింది. అందులో భాగంగా పెగడపల్లి తహసీల్దార్ రవీందర్ నాయక్ టీంలో జగిత్యాల పట్టణానికి చెందిన ఓ మహిళా ఉద్యోగినిని నియమించింది. ఈ క్రమంలో ఆ ఉద్యోగినిపై సదరు తహసీల్దార్ రవీందర్ లైంగిక వేధింపులకు గురి చేశాడు. 'వాట్సాప్'లో అసభ్యంగా మెసేజ్‌లు పంపిస్తూ ఆ మహిళా ఉద్యోగినికి లైంగిక వేధింపులకు పాల్పడ్డాడు. ఫోన్ లో కాల్స్ తో విసిగించడంతో సహనం నశించింది. దీంతో ఆమె అతనితో తాను కేసు పెడతానని పేర్కొనడంతో భయపడ్డ తహసీల్దార్ రవీందర్ తన తోటి మరో తహసీల్దార్తో రాయబేరానికి పంపాడు. 'తహసీల్దార్ తప్పు చేశాడు.. మన్నించి వదిలేయమంటున్నాడు.. ఇంకెప్పుడూ నీ జోలికే కాదు.. మరే యే ఇతరుల జోలికీ వెళ్లడు.. నీ కాళ్లు మొక్కిపిస్తాని'.. అని చెప్పినా.. ఆ మహిళా ఉద్యోగిని వినలేదు. కేసు నమోదుకే మొగ్గు చూపింది. దీంతో బాధితురాలి ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టి సదరు తహసీల్దారును అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు సీఐ కరుణాకర్ తెలిపారు. ఈ సమాచారం సోషల్ మీడియాలో తెగ చక్కర్లు కొడుతోంది.



రవీందర్, తహశీల్దార్, పెగడప

నేటి సాక్షి
TGTEL/25/A1737 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
శనివారం 13 సెప్టెంబర్ 2025 కరీంనగర్





# బంగ్లా చేతిలో హాంకాంగ్ ఓటమి

ఆసియా కప్ లో బంగ్లాదేశ్ శుభారంభం చేసింది. గురువారం అబుధాబిలోని షేక్ జయేద్ స్టేడియంలో జరిగిన మ్యాచ్ లో హాంకాంగ్ పై ఏడు వికెట్లతో గెలుపొందింది. అన్ని రంగాల్లో రాణించిన బంగ్లా.. కంఫర్టబుల్ విక్టరీని తన సొంతం చేసుకుంది. అంతకుముందు టాస్ ఓడి ఫస్ట్ బ్యాటింగ్ చేసిన హాంకాంగ్ నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్లకు 143 పరుగులు చేసింది. మిడిలార్డర్ బ్యాటర్ నిజఖాత్ ఖాన్ (40 బంతుల్లో 42, 2 ఫోర్లు, 1 సిక్సర్) తో టాప్ స్కోరర్ గా నిలిచాడు. తస్కిన్ అహ్మద్, తంజిమ్ హసన్ షకీబ్, రిషాద్ హుస్సేన్ లకు తలో రెండు వికెట్లు లభించాయి. అనంతరం టార్గెట్ ను 17.4 ఓవర్లలోనే మూడు వికెట్లు కోల్పోయి 144 పరుగులు చేసి, బంగ్లా ఛేదించింది. లిటన్ దాస్ కెప్టెన్ ఇన్నింగ్స్ (39 బంతుల్లో 59, 6 ఫోర్లు, 1 సిక్సర్)తో సూపర్ ఫిఫ్టీ కొట్టి, టాప్ స్కోరర్ గా నిలిచాడు. బౌలర్లలో అతీఖ్ ఇక్బాల్ కు రెండు వికెట్లు దక్కాయి. ఈ ఫార్మాట్ లో హాంకాంగ్ పై బంగ్లాకిదే తొలి విక్టరీ కావడం విశేషం. ఇక ఈ పరాజయంతో హాంకాంగ్ దాదాపుగా టోర్నీ నుంచి నిష్క్రమించింది. తొలి మ్యాచ్ లో ఆఫ్ఘనిస్తాన్ చేతిలోనూ ఓడిన హాంకాంగ్.. రెండు పరాజయాలతో అట్టడుగున నిలిచింది. ఏదైనా అద్భుతం జరిగితే తప్ప, ఆ జట్టు ఇంటిముఖం పట్టడం ఖాయ-ంమే.టాస్ గెలిచి ప్రత్యర్థిని బ్యాటింగ్ కు ఆహ్వానించిన బంగ్లాకు బౌలర్లు చక్కని సహకారం అందించారు. వరుస విరామాల్లో వికెట్లు తీస్తూ, ప్రత్యర్థిపై పై చేయి సాధించేలా చేశారు. ఈ ఇన్నింగ్స్ లో ఒక్క ఫిఫ్టీ భాగస్వామ్యం కూడా లేక పోవడం విశేషం. నిజఖత్ తోపాటు ఓపెనర్ జీషాన్ అలీ (30), కెప్టెన్ యాసిమ్ ముర్తుజా (28) మాత్రమే కాస్త ఫర్వాలేదనిపించారు. మిగతా వాళ్లు బ్యాట్లు ఎత్తేయడంతో హాంకాంగ్ ఓ మాదిరి స్కోరుకే పరిమితమైంది. దీంతో ప్రత్యర్థి ముందు కాస్త చిన్న టార్గెట్ నే నిర్దేశించింది. ఇక చిన్న టార్గెట్ తో బరిలోకి దిగిన బంగ్లాకు శుభారంభం దక్కలేదు. ఆరంభంలోనే ఓపెనర్లు పర్వేజ్ హుస్సేన్ ఈమన్ (19), తంజిద్ హసన్ (14) వికెట్లను కోల్పోయింది. వన్ డౌన్ బ్యాటర్ గా బరిలోకి దిగిన కెప్టెన్ లిటన్ దాస్ తన సత్తా చాటాడు. తౌహిద్ హృదయ్ (36 బంతుల్లో 35 నాటౌట్, 1 ఫోర్) తో కలిసి ఇన్నింగ్స్ నిర్మించాడు. ఒక ఎండ్ లో తౌహిద్ యాంకర్ రోల్ పోషించగా, దాస్ మాత్రం కాస్త వేగంగా ఆడాడు. ప్రత్యర్థి బౌలర్లను సునాయసంగా ఎదుర్కొన్న దాస్.. 33 బంతుల్లోనే ఫిఫ్టీ కొట్టాడు. ఈ క్రమంలో మూడో వికెట్ కు 95 పరుగులు జోడించాక, ఆఖర్లో దాస్ ఔటయ్యాడు. ఆ తర్వాత జాకీర్ అలీ తో కలిసి తౌహిద్ మిగతా లాంఛనాన్ని పూర్తి చేశాడు. అర్ద సెంచరీ చేసిన దాస్ కే ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు దక్కింది. తర్వాత మ్యాచ్ లో శనివారం (ఈనెల 13న) శ్రీలంకతో బంగ్లా, సోమవారం (ఈనెల 15న) శ్రీలంకతోనే హాంకాంగ్ తలపడనుంది.

## ప్రభుత్వం సలహా మేరకు నడుచుకుంటాం

### భారత్-పాక్ మ్యాచ్‌పై అరుణ్ ధుమాల్



ఆసియా కప్ 2025లో భాగంగా భారత్, పాకిస్థాన్ జట్లు తలపడనున్నాయి. పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారంగా ఉగ్రవాదుల ఏరివేతే లక్ష్యంగా భారత్ నిర్వహించిన ఆపరేషన్ సింధూర్ తర్వాత ఈ రెండు దేశాలు తలపడటం ఇదే తొలిసారి. ఈ నేపథ్యంలో భారత్-పాక్ మ్యాచ్‌పై ఐపీఎల్ ఛైర్మన్ అరుణ్ ధుమాల్ ఓ కీలక ప్రకటన చేశారు. ప్టెంబర్ 14న భారత్, పాకిస్థాన్ మధ్య ఆసియా కప్ 2025లో భాగంగా కీలక మ్యాచ్ జరగనుంది. ఈ మ్యాచ్ కోసం ఇప్పటికే సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. భారత జట్టు ఇప్పటికే టోర్నమెంట్?లో తన ప్రయాణాన్ని ప్రారంభించింది. సెప్టెంబర్ 10న యూఏఈతో జరిగిన మ్యాచ్‌లో భారత్ 9 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించి శుభారంభం చేసింది. అయితే ఈ భారత్-పాకిస్థాన్ మ్యాచ్‌ను చాలా మంది వ్యతిరేకిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే ఐపీఎల్ ఛైర్మన్ అరుణ్ ధుమాల్ దీనిపై తన అభిప్రాయానని వెల్లడించారు.అరుణ్ ధుమాల్ మాట్లాడుతూ.. " ఆసియా కప్ కోసం భారత జట్టుకు నా శుభాకాంక్షలు. ద్వైపాక్షిక మ్యాచ్‌ల విషయంలో పాకిస్తాన్‌తో ఆడబోమని ప్రభుత్వం తమ వైఖరిని స్పష్టం చేసింది. అయితే ఏసీసీ లేదా ఐసీసీ టోర్నమెంట్లు ఉన్నప్పుడు మనం వాటిలో పాల్గొనాల్సి ఉంటుంది. అందుకే మనం ప్రభుత్వం సలహా మేరకు నడుచుకుంటాం" అని తెలిపారు. అరుణ్ ధుమాల్‌తో పాటు దేశంలోని అనేక ప్రముఖులు భారత్-పాకిస్థాన్ మ్యాచ్‌పై తమ స్పందనలు తెలియజేశారు. ఆసియా కప్ చరిత్రను చూస్తే భారత్ అత్యధిక సార్లు టైటిల్‌ను గెలుచుకుంది. ఇప్పటివరకు టీమిండియా మొత్తం 8 టైటిళ్లు గెలుచుకోగా.. శ్రీలంక 6 టైటిళ్లతో రెండో స్థానం ఉంది. పాకిస్థాన్ రెండు టైటిళ్లను గెలుచుకుంది. బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్తాన్, యూఏఈ, ఇతర ఆసియా దేశాలు తమ మొదటి ట్రోఫీ కోసం ఎదురుచూస్తున్నాయి. భారత్ 1984, 1988, 1990/91, 1995, 2010, 2016, 2018, 2023లో టైటిళ్లను గెలుచుకుంది. ఆసియా కప్ 2025లో కూడా భారత్ తన టైటిల్‌ను నిలబెట్టుకోవడానికి సిద్ధంగా ఉంది. తొలిసారిగా సూర్యకుమార్ యాదవ్ భారత జట్టుకు ఆసియా కప్‌లో కెప్టెన్‌గా వ్యవహరిస్తున్నారు. సూర్యకుమార్ యాదవ్‌పై భారీ అంచనాలు ఉన్నాయి.

## షాహిద్ అఫ్రిదీ వివాదాస్పద వ్యాఖ్యలు



భారత్, పాకిస్థాన్ మ్యాచ్‌కి ముందు పాక్ మాజీ క్రికెటర్ షాహిద్ అఫ్రిదీ వివాదాస్పద వ్యాఖ్యలు చేశాడు. ఆసియా కప్ 2025లో భాగంగా ఈ నెల 14న అంటే ఆదివారం దుబాయ్ వేదికగా భారత్, పాక్ జట్లు తలపడనున్నాయి. ఈ క్రమంలో ఓ టీవీ షోలో పాల్గొన్న అఫ్రిదీ టీమిండియా మాజీ క్రికెటర్ ఇర్ఫాన్ పఠాన్‌పై పరోక్షంగా విమర్శలు గుప్పించాడు. కొంతమంది టీమిండియా క్రికెటర్లు తాము భారతీయులం అని నిరూపించుకునేందుకు ఆరాట పడుతున్నారని అన్నాడు. అలాగే పాకిస్థాన్‌తో భారత్ క్రికెటర్ ఆడేందుకు వేదికలు, టోర్నమెంట్లు అంటూ భారత్ సాకులు చెబుతోందని విమర్శించారు. ఇలా ద్వంద్వ వైఖరి అవలంభించడం సరికాదని అన్నాడు. ఆసియా కప్‌లో పాకిస్థాన్‌తో మ్యాచ్ ఆడొద్దనే డిమాండ్ వ్యక్తం అయినప్పటికీ.. బీసీసీఐ పాక్‌తో మ్యాచ్‌కు ఓకే చెప్పింది. కానీ, అంతకంటే ముందు రిటైర్డ్ ఆటగాళ్లు పాల్గొన్న లెజెండ్స్ టోర్నీలో మాత్రం భారత మాజీ క్రికెటర్లు పాకిస్థాన్‌తో మ్యాచ్ ఆడేందుకు నిరాకరించారు. లీగ్ దశలో ఒక మ్యాచ్‌లో, అలాగే సెమీ ఫైనల్ మ్యాచ?ను పాకిస్థాన్‌తో ఆడాల్సి ఉండగా.. యువరాజ్ సింగ్ కెప్టెన్సీలోని టీమిండియా తమకు దేశం ముఖ్యం అంటూ పాకిస్థాన్‌తో మ్యాచ్‌ను రద్దు చేసుకుంది. దీనిపై ఆ టోర్నీలో పాక్ కెప్టెన్‌గా వ్యవహరించిన అఫ్రిదీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాడు. అప్పుడు ఆడని వాళ్లు, ఇప్పుడు ఆసియా కప్‌లో పాకిస్థాన్‌తో ఎలా ఆడతారంటూ ప్రశ్నించాడు. ఈ ద్వంద్వ వైఖరి సరికాదని, పూర్తిగా పాకిస్థాన్‌తో క్రికెట్ ఆడటమే మానుకోవాలని కూడా అన్నాడు.


# మనం మ్యాచ్ గెలుస్తామని నమ్మకం ఉంది

### పదే పదే మ్యాచ్ రద్దు చేయాలని అడగకూడదు

### టీమ్‌ఇండియా దిగ్గజం కపిల్ దేవ్

2025 ఆసియా కప్‌లో భారత్- పాకిస్థాన్ మ్యాచ్ కోసం క్రికెట్ లవర్స్ ఆత్రుతగా ఎదురుచూస్తున్నారు. మరో రెండు రోజుల్లో ఈ మోస్ట్ అవెయిటెడ్ మ్యాచ్ జరగనుంది. దుబాయ్ ఇంటర్నేషనల్ స్టేడియం వేదికగా ఆదివారం (సెప్టెంబర్ 14)న రాత్రి 8 గంటలకు మ్యాచ్ ప్రారంభం కానుంది. దీంతో అందరి కళ్లీ ఈ పోరుపైనే ఉన్నాయి. టోర్నీ మొత్తంలో ఇదే హై వోల్టేజ్ మ్యాచ్ అనడంలో సందేహం లేదు. అయితే ఈ ఫైట్?? కోసం ఓవైపు ఫ్యాన్స్? వెయిట్ చేస్తుంటే, మరోవైపు ఈ మ్యాచ్?ను రద్దు చేయాలంటూ మరికొందరు అభిమానులు సోషల్ మీడియాలో ట్రెండ్ చేస్తున్నారు. పహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో పాక్?తో టీమ్‌ఇండియా క్రికెట్ ఆడవద్దంటూ కొందరు పోస్ట్?లు షేర్ చేస్తున్నారు. మ్యాచ్?ను రద్దు చేయాలంటూ కోరుతున్నారు. అయితే ఈ కాంట్రవర్సీపై టీమ్‌ఇండియా దిగ్గజం కపిల్ దేవ్ స్పందించారు.

షెడ్యూల్ ప్రకారం ఈ మ్యాచ్? జరగనివ్వాలని కపిల్ దేవ్ ఫ్యాన్స్?ను కోరాడు. పదే పదే మ్యాచ్? రద్దు చేయాలని అడగకూడదని అన్నాడు. మ్యాచ్?ను రద్దు చేయడం బీసీసీఐ చేతుల్లోనో, పీసీబీ చేతుల్లోనో లేదని



చెప్పాడు. ఆ నిర్ణయం తీసుకోవాల్సింది ఇరుదేశాల ప్రభుత్వాలని కపిల్ దేవ్ రీసెంట్?గా మీడియాతో చిట్?చాట్?లో పేర్కొన్నాడు. "ఇది అద్భుతమైన జట్టు. టీమ్‌ఇండియాకు గుడ్ లక్. మనం మ్యాచ్? గెలుస్తామని నమ్మకం ఉంది. మన టీమ్ ట్రోఫీతో ఇంటికి తిరిగివస్తుందని ఆశిస్తున్నా. ఆటపైనే పూర్తిగా దృష్టి పెట్టండి. మ్యాచ్? నెగ్గడంపైనే ఫోకస్ ఉంచండి. మీ పని క్రికెట్ ఆడడమే. ఎవరూ కూడా మ్యాచ్ ఆడడాన్ని పెద్ద సమస్యగా మార్చకండి. ప్రభుత్వం తమ పని తాము చేసుకుంటుంది. ఆటగాళ్లు మీ పని మీరు చేయండి" అని కపిల్ దేవ్ అన్నాడు. కాగా, ఈ మ్యాచ్?ను ఆపాలని కొందరు ఇటీవల సుప్రీంకోర్టును కూడా ఆశ్రయించారు. మ్యాచ్ జరగాడానికి కొన్ని రోజులే ఉన్న నేపథ్యంలో తమ పిటిషన్‌ను త్వరగా విచారించాలని పిటిషన్లు విజ్ఞప్తి చేశారు. అయితే దానికి కోర్టు నిరాకరించింది. ఇది క్రికెట్ మ్యాచ్ మాత్రమే. ఇందులో తొందరేం లేదని కోర్టు పేర్కొంది. పహల్గామ్ టెర్రర్ ఎటాక్ తర్వాత భారత్-పాక్ మధ్య రాజకీయ సంబంధాలు మరింత క్షీణించాయి. దీంతో ఆసియా కప్ షెడ్యూల్ ప్రకటించినప్పటి నుంచి టోర్నీలో భారత్- పాక్ మ్యాచ్ ఉండడాన్ని కొందరు తప్పుబడుతున్నారు. ఈ పోరును బాయ్?కట్ చేయాలంటూ ట్రెండ్ చేస్తున్నారు. అయితే ద్వైపాక్షిన సిరీస్?లు తప్పా, మల్టీనేషనల్ టోర్నీల్లో పాక్?తో ఆడేందుకు భారత ప్రభుత్వ పాలసీకి తాము కట్టుబడి ఉన్నామని బీసీసీఐ ఇప్పటికే స్పష్టం చేసింది. ఈ క్రమంలోనే భారత్ మల్టీనేషనల్ టోర్నీల్లోనే పాత్?తో ఆడుతుంది. ద్వైపాక్షిక సిరీస్?ల్లో ఎప్పటిలాగే నిషేధం కొనసాగుతుంది.

కాగా, ఈ టోర్నీలో గడిచిన 16 ఎడిషన్లలో మొత్తం 19సార్లు ఢీ కొట్టాయి. ఇందులో భారత్ అత్యధికంగా 10 మ్యాచ్?ల్లో నెగ్గింది. పాకిస్థాన్ ఆరు మ్యాచ్?ల్లోనే విజయం సాధించింది. మరో 3 మ్యాచ్?ల్లో ఫలితం తేలలేదు.

# పాకిస్తాన్‌తో మ్యాచ్‌లో కుల్దీప్ యాదవ్ ఆడేనా?




ఆసియా కప్ లో శుభారంభం చేసిన టీమిండియా ఇప్పుడు పాకిస్థాన్‌తో జరిగే మ్యాచ్‌కు సిద్ధమవుతోంది. రెండు దేశాలకు ఇది ప్రతిష్టాత్మకమైన మ్యాచ్. కాబట్టి, రెండు జట్లు గెలవాల్సిన ఒత్తిడిలో ఉన్నాయి. అందువల్ల, రెండు జట్లు బలమైన జట్టుతో మైదానంలోకి దిగనున్నాయి. ఇదిలా ఉండగా, టీమిండియా గురించి మాట్లాడితే, యూఏఈతో జరిగిన మ్యాచ్‌లో ఒకే ఓవర్‌లో 3 వికెట్లు తీసిన కుల్దీప్ యాదవ్‌కు పాకిస్థాన్‌తో జరిగే జట్టులో చోటు దక్కడం సందేహమేనని సంజయ్ మంజ్రేకర్ అన్నారు. దుబాయ్ ఇంటర్నేషనల్ స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్‌లో యూఏఈ జట్టు కేవలం 57 పరుగులకే ఆలౌట్ అయింది. ఇంత తక్కువ స్కోరుకే జట్టును ఆలౌట్ చేయడంలో కీలక పాత్ర పోషించిన కుల్దీప్ 2.1 ఓవర్లలో కేవలం 7 పరుగులకు 4 వికెట్లు తీసి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికయ్యాడు. అయితే, తదుపరి మ్యాచ్‌లో కుల్దీప్‌కు అవకాశం లభించదని సంజయ్ మంజ్రేకర్ సోషల్ మీడియాలో ఒక పోస్ట్‌ను షేర్ చేశాడు. ప్రముఖ వ్యాఖ్యాత సంజయ్ మంజ్రేకర్ తన X ఖాతాలో 'ఒకే ఓవర్‌లో 3 వికెట్లు తీసిన తర్వాత కుల్దీప్ యాదవ్ తదుపరి మ్యాచ్ ఆడకపోవచ్చు' అని రాసుకొచ్చాడు. ఇంత మంచి ప్రదర్శన ఇచ్చినప్పటికీ, కుల్దీప్ తదుపరి మ్యాచ్‌లో అవకాశం రాకపోవచ్చు అని మంజ్రేకర్ ఎందుకు అన్నాడోనని మీరందరూ ఆలోచిస్తుండవచ్చు. కానీ సమాధానం ఏమిటంటే, మంజ్రేకర్ ఈ పోస్ట్‌ను టీమిండియా మేనేజ్‌మెంట్‌ను ఎగతాళి చేస్తూ షేర్ చేశాడన్నమాట.నిజానికి, మంజ్రేకర్ ప్రకటన వెనుక కారణం టీం ఇండియాలో కుల్దీప్ కెరీర్. కుల్దీప్ 2017 లో టీం ఇండియా తరపున అరంగేట్రం చేశాడు. కానీ, అప్పటి నుంచి చాలాసార్లు జట్టు నుంచి తొలగించారు. చాలా సందర్భాలలో, అతని మంచి ప్రదర్శన ఉన్నప్పటికీ, అతను ప్లేయింగ్ 11 నుంచి లేదా జట్టు నుంచి తొలగించారు. ముఖ్యంగా టెస్ట్ క్రికెట్‌లో అతని ప్రస్థానం ప్రశ్నార్థకంగా మారింది. 2019 లో, ఆస్ట్రేలియాతో జరిగిన సిడ్నీ టెస్ట్‌లో 5 వికెట్లు పడగొట్టినప్పటికీ, అతన్ని తొలగించారు. ఆ తర్వాత 2021 లో, అతనికి 1 టెస్ట్ మ్యాచ్ మాత్రమే ఆడే అవకాశం లభించింది. ఆ తర్వాత డిసెంబర్ 2022 లో, అతనికి మళ్ళీ ఆడే అవకాశం లభించింది. బంగ్లాదేశ్‌తో జరిగిన ఆ మ్యాచ్‌లో కుల్దీప్ మళ్లీ 5 వికెట్లు పడగొట్టాడు. అయినప్పటికీ, అతన్ని తొలగించారు. 2024లో నేరుగా జట్టులోకి తిరిగి వచ్చిన కుల్దీప్, గత సంవత్సరం మంచి ప్రదర్శన ఇచ్చినప్పటికీ ఆస్ట్రేలియా పర్యటన, ఆ తరువాత ఇంగ్లాండ్ పర్యటనలో ఒక్క టెస్ట్ మ్యాచ్ కూడా ఆడే అవకాశం రాలేదు. అదేవిధంగా, గత సంవత్సరం జరిగిన టీ20 ప్రపంచ కప్‌లో, అతనికి గ్రూప్ దశ మ్యాచ్‌లలో ఆడే అవకాశం రాలేదు. సూపర్-4 రౌండ్‌లో ఆడే అవకాశం వచ్చినప్పుడు అతను అద్భుతంగా రాణించాడు. దీని కారణంగా, అతని మంచి ప్రదర్శన తర్వాత టీం ఇండియా మేనేజ్‌మెంట్ చాలాసార్లు కుల్దీప్‌ను జట్టు నుంచి తప్పించడానికి ప్రయత్నించింది. అందుకే మంజ్రేకర్ అలాంటి పోస్ట్‌ను షేర్ చేశాడు.

## మ్యాథ్యూ హేడెన్ కీలక వ్యాఖ్యలు



క్రికెట్?లో అత్యంత ప్రతిష్మాత్మక టెస్టు సిరీసుల్లో యాషెస్ ఒకటి. ఆస్ట్రేలియా- ఇంగ్లాండ్ జట్ల మధ్య జరిగే ఐదు టెస్టు మ్యాచ్?ల యాషెస్ సిరీస్?పై సర్వత్రా ఆసక్తి ఉంటుంది. ఇందులో సెంచరీ చేసినా, ఐదు వికెట్లు కూల్చినా ఆ ప్లేయర్ల పేరు మార్మోగిపోతుంది. అయితే ఈ నవంబర్ 21న యాషెస్ సిరీస్ ప్రారంభం కానుంది. ఈ సిరీస్?కు ఆస్ట్రేలియా వేదిక కానుంది. ఈ నేపథ్యంలో ఆస్ట్రేలియా మాజీ క్రికెటర్ మ్యాథ్యూ హేడెన్ హాట్ స్టేట్?మెంట్ ఇచ్చాడు. రీసెంట్?గా ఓ యూట్యూబ్ ఛానెల్?లో మాట్లాడిన హేడెన్ ఇంగ్లాడ్? జట్టులోని ఓ బ్యాటర్ సెంచరీ చేయకపోతే, తాను 'నగ్నంగా నడుస్తా' అని అన్నాడు. ఈ స్టేట్?మెంట్ వైరల్?గా మారింది. దీంతో అతడిని సెంచరీ చేయాలంటూ హేడెన్ కుమార్తె గ్రేస్ హేడెన్ సదరు బ్యాటర్?కు విజ్ఞప్తి చేసింది. ఇంగ్లాండ్ సీనియర్ బ్యాటర్ జో రూట్ ప్రస్తుతం టెస్టు ఫార్మాట్?లో సూపర్ ఫామ్?లో ఉన్నాడు. టెస్టుల్లో అత్యధిక పరుగులు చేసిన సచిన్ తెందూల్కర్ (15,921 పరుగులు) తర్వాత రెండో స్థానంలో రూట్ ఉన్నాడు. ప్రస్తుతం రూట్ 13543 పరుగులతో ప్రపంచంలోనే అత్యధిక టెస్టు పరుగులు చేసిన రెండో బ్యాటర్?గా కొనసాగుతున్నాడు. అతడు తొలి స్థానంలోకి వెళ్లాలంటే కావల్సింది ఇంకా 2,400 పరుగులే. ఈ క్రమంలో రానున్న యాషెస్ రూట్?లో అత్యంత కీలకం కానుంది. అయితే ఆస్ట్రేలియా గడ్డపై రూట్ గణాంకాలు గొప్పగా ఏమీ లేవు. ఇప్పటివరకు ఆసీస్?లో 14 టెస్టులు ఆడితే 35.68 సగటుతో 892 పరుగులే చేశాడు. ఇందులో 9 సెంచరీలు ఉన్నాయి. కానీ ఒక్క సెంచరీ లేకపోవడం గమనార్హం. ఈ క్రమంలో ఆసీస్ మాజీ క్రికెటర్ హేడెన్, రూట్‌పై ఒత్తిడి పెంచేలా ఈ సవాల్ విసిరాడు. ఒకవేళ యాషెస్‌లో రూట్ ఒక్క సెంచరీ కూడా చేయకపోతే నేను మెల్‌బోర్న్ క్రికెట్ మైదానం చుట్టూ నగ్నంగా నడుస్తా" అని సోషల్ మీడియాలో పోస్టు పెట్టాడు. అయితే హేడెన్ స్టేట్?మెంట్ తెగ వైరల్ అయ్యింది. దీంతో అతడి కుమార్తె ఈ పోస్ట్?కు స్పందించింది. ఈ సందర్భంగా రూట్‌కు ఓ రిక్వెస్ట్ చేసింది. 'ప్లీజ్ రూట్. ఒక్క సెంచరీ అయినా బాదు' అని కామెంట్ సెక్షన్?లో కామెంట్ రాసుకొచ్చింది. తండ్రి అలా బోల్డ్ స్టేట్?మెంట్ ఇవ్వడంతో, ప్రత్యర్థి జట్టు బ్యాటర్?ను కూడా సెంచరీ కొట్టమనే పరిస్థితి గ్రేస్?కు వచ్చింది. ప్రస్తుతం ఇది క్రీడావర్గాల్లో హాట్?టాపిక్?గా మారింది. కాగా, మెల్?బోర్న్ వేదికగా నాలుగో టెస్టు జరగనుంది. కాగా, ఈ సిరీస్? 1882- 83లో ప్రారంభమైంది. ఇరుదేశాలకు ఈ సిరీస్ ప్రతిష్మాత్మకం. చివరిసారిగా 2023లో సిరీస్ జరిగింది. అప్పుడు ఆస్ట్రేలియా విజేతగా నిలిచింది. ఓవరాల్?గా ఆసీస్? 34సార్లు నెగ్గగా, ఇంగ్లాండ్ 32సార్లు సిరీస్?లో దక్కించుకుంది. 5 సిరీస్?లు డ్రా గా ముగిశాయి.

నేటి సాక్షి
TGTEL/25/A1737 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..



# కొత్తదనంతో మిరాయ్



హను-మాన్'తో భారీ విజయాన్ని అందుకున్న తేజ సజ్జా 'మిరాయ్'తో సూపర్ యోధాగా యాక్షన్ హంగామా చూపించేందుకు సిద్ధమయ్యాడు. 'ఈగల్' తర్వాత కార్తీక్ ఘట్టమనేని తెరకెక్కించిన చిత్రమిది. మంచు మనోజ్ ప్రతినాయకుడిగా నటించడం టీజర్, -ట్రైలర్లు అద్భుతమైన విజువల్స్‌తో ఆకట్టు-కోవడం.. ఈ సినిమాపై ప్రేక్షకుల్లో భారీ అంచనాలేర్పడ్డాయి. సామ్రాట్ అశోక్ కళింగ యుద్ధం గెలిచాక.. జరిగిన విధ్వంసాన్ని తలచుకుని పశ్చాత్తాప్పడతాడు. ఆ వినాశనానికి తనలోని దైవశక్తే ఓ కారణమని భావించి.. ఆ శక్తిని తొమ్మిది గ్రంథాల్లో నిక్షిప్తం చేసి.. వాటి రక్షణ బాధ్యతను తొమ్మిది మంది యోధుల చేతుల్లో పెడతాడు. కొన్ని శతాబ్దాల తర్వాత ఆ గ్రంథాలపై దుష్టశక్తి మహావీర్ లామా (మంచు మనోజ్) కన్నుపడుతుంది. అతను తనకున్న తంత్ర శక్తులతో ప్రపంచంలోని వివిధ ప్రదేశాల్లో ఉన్న ఎనిమిది మహిమాన్విత గ్రంథాల్ని.. దానికి రక్షణగా ఉన్న యోధుల్ని తుద ముట్టించి హస్తగతం చేసుకుంటాడు. అయితే అతను కోరుకున్నట్లుగా అమరత్వాన్ని సాధించి.. ప్రపంచాన్ని శాసించే శక్తిగా ఎదగాలంటే తొమ్మిదో గ్రంథం అవసరమవుతుంది. కానీ, అమరత్వానికి సంబంధించిన ఆ గ్రంథాన్ని సొంతం చేసుకోవడం అంత తేలిక కాదు. ఎందుకంటే దానికి రక్షణగా ఉండేది అంబిక. మహావీర్ రూపంలో ప్రపంచానికి ఎదురు కానున్న ముప్పును ముందే జ్ఞాన దృష్టితో చూసిన అంబిక.. అతన్ని ఎదుర్కొనేందుకు తనకు పుట్టిన బిడ్డ వేద (తేజ సజ్జా)ను పసికందుగా ఉన్నప్పుడే దూరం చేసుకుంటుంది. మరి ఆ తర్వాత ఏమైంది? అనాథగా వివిధ ప్రాంతాల్లో పెరిగిన వేద తన బాధ్యతను.. తల్లి ఆశయాన్ని ఎలా తెలుసుకుంటాడు? మహావీర్ లామా నుంచి ప్రపంచానికి ఎదురు కానున్న ముప్పును తప్పించేందుకు అతనేం చేశాడు? ఇందుకు అతనికి రాముడు సృష్టించిన మిరాయ్ అస్త్రం ఎందుకు అవసరమైంది? చివరికి యుద్ధంలో ఎవరు గెలిచారు? అన్న అంశాలే కథగా చిత్రం తెరకెక్కింది. తొమ్మిది మహిమాన్విత గ్రంథాల సాయంతో అమరత్వాన్ని పొంది, తాను కోరుకున్నట్లుగా సరికొత్త ప్రపంచాన్ని సృష్టించాలనుకునే ఓ దుష్టశక్తికి.. ఆ వినాశాన్ని అడ్డుకునేందుకు దైవ సంకల్పంతో పుట్టిన ఓ సామాన్య మానవుడికి మధ్య జరిగిన సంగ్రామమే క్లుప్తంగా ఈ చిత్ర కథాంశం.

# రాజాసాబ్ షూటింగ్ పార్ట్ పూర్తి

## నటి మాళవికా మోహనన్ వెల్లడి

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ ప్రస్తుతం ఫుల్ ఫామ్‌లో ఉన్నాడు. వరుసగా భారీ సినిమాలతో బిజీగా మారిపోయిన ఆయన, ఇప్పుడు ఓ వినూత్న కాన్సెప్ట్‌తో ప్రేక్షకుల ముందుకు రానున్నాడు. మారుతీ దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'రాజా సాబ్' సినిమా సంక్రాంతికి థియేటర్లలో సందడి చేయడానికి రెడీ అవుతోంది. ఇప్పటి వరకు యాక్షన్, రొమాన్స్, ఫాంటసీ సినిమాల్లో అలరించిన ప్రభాస్, తన కెరీర్‌లో మొదటి సారి హారర్ అండ్ కామెడీ నేపథ్యంలో రూపొందిన సినిమాలో నటిస్తున్నాడు. ఈ సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ చిత్రంలో మలయాళ బ్యూటీ- మాళవిక మోహనన్ హీరోయిన్‌గా నటిస్తోంది. ప్రభాస్‌తో కలిసి పనిచేయడం తనకు ప్రత్యేక అనుభవంగా మారిందని ఆమె తాజాగా వెల్లడించింది. ప్రభాస్ చాలా శాంతంగా ఉంటారు. ఆయన వయసు నాకంటే ఎక్కువే అయినా, ఆయనను చూస్తే అలానే అనిపించదు. సహజంగా ఉంటారు. 'రాజా సాబ్'లో మా జంట చాలా బాగా వర్కౌట్ అయిందని ఆమె అన్నారు. ఈ కామెంట్స్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. అయి-ంతే పనిలో పనిగా మూవీకి సంబంధించిన అప్‌డేట్ కూడా వచ్చింది. సినిమా కూడా పూర్తయ్యింది. కొన్ని పాటలను చిత్రీకరించాల్సి ఉందని పేర్కొంది ఈ బ్యూటీ-. ప్రస్తుతం మాళవిక చేసిన ఈ కామెంట్స్ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ప్రభాస్ సరసన మాళవికతో పాటు- నిధి అగర్వాల్ మరియు రిద్ధీ కుమార్ కూడా కథానాయికలుగా నటిస్తున్నారు. ఈ సినిమాకి థమన్ సంగీతం అందిస్తున్నాడు. అక్టోబర్ 23 ప్రభాస్ బర్త్‌డే సందర్భంగా 'రాజా సాబ్' నుంచి ఫస్ట్ సాంగ్ రాబోతున్నట్లు- బలమైన సమాచారం. అయితే ఈ విషయంపై ఇంకా అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.




# సోషల్ మీడియాకు దూరంగా అనుష్క

చాలా రోజుల విరామం తర్వాత ఇటీవల 'ఘాటి'తో పలకరించారు అనుష్క. కొన్నేళ్లుగా మీడియాకు దూరంగా ఉంటోన్న ఆమె తాజాగా సోషల్ మీడియాకు కూడా దూరంగా ఉండనున్నట్లు- ప్రకటించారు. సోషల్ మీడియాకు కొంతకాలం బ్రేక్ ఇస్తున్నట్లు- తెలుపుతూ పోస్ట్ పెట్టారు. తానే స్వయంగా లెటర్ రాసి దాన్ని పోస్ట్ చేశారు. సోషల్ మీడియాకు దూరంగా ఉండాలనుకుంటున్నా. ఎప్పుడూ స్క్రోలింగ్ చేసే లైఫ్‌కు దూరంగా.. నిజమైన ప్రపంచానికి దగ్గరగా ఉండాలని నిర్ణయించుకున్నా. త్వరలోనే మరిన్ని మంచి కథలతో మరింత ప్రేమతో మీ ముందుకువస్తాను' అని తాను రాసిన లెటర్‌ను పోస్ట్ చేశారు. ఈ లెటర్ వైరల్ కావడంతో అనుష్క (ఆషరీశ) ఈ నిర్ణయం ఎందుకు తీసుకున్నారా అని అభిమానులు చర్చించు కుంటున్నారు. ఇటీవల వచ్చిన 'ఘాటి' ప్రచారంలోనూ స్వీటి పరోక్షంగా పాల్గొన్నారు. రానా, అల్లు అర్జున్‌లతో ఫోన్‌లో మాట్లాడి సినిమా విశేషాలతో పాటు- కొన్ని ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. తాను కొన్ని రోజులుగా ఎక్కడికీ వెళ్లడం లేదని చెప్పారు. ఇంట్లో జరిగే పెళ్లిళ్లకు కూడా హాజరుకావడం లేదన్నారు. త్వరలోనే అందరి ముందుకువస్తానని చెప్పారు. వచ్చే ఏడాది నుంచి వరుస సినిమాలు చేస్తానని అభిమానులకు హామీ ఇచ్చారు. ఇక క్రిష్ జాగర్లమూడి దర్శకత్వంలో అనుష్క ప్రధాన పాత్రలో యాక్షన్ -క్రై-మ్ డ్రామాగా 'ఘాటి' రూపొందింది. భారీ అంచనాల మధ్య ప్రేక్షకుల ముందుకువచ్చిన ఆ చిత్రం మిశ్రమ ఫలితాన్ని అందుకుంది



# దెయ్యం బ్యాక్‌డ్రాప్‌లో మరో మూవీ

రాఘవ్ (బెల్లంకొండ సాయిశ్రీనివాస్), మైథిలి (అనుపమ) ప్రేమికులు. ఆ ఇద్దరూ మరొక స్నేహితుడు (సుదర్శన్)తో కలిసి ఘోస్ట్ వాకింగ్ పేరుతో హాంటెడ్ హౌసెస్ టూర్స్‌ని నిర్వహిస్తుంటారు. థ్రిల్ కోరుకునే వాళ్లందరినీ కలిపి ఓ పాడుబడిన బంగ్లాల్లోకి తీసుకెళ్లి అక్కడ దెయ్యాలు ఉన్నాయని నమ్మిస్తూ థ్రిల్ పంచడమే ఆ టూర్ ఉద్దేశం. అలా ఓసారి 11 మందితో కలిసి కిష్కింధపురి అనే ఊరి పరిసరాల్లో ఉన్న సువర్ణమాయ అనే రేడియో స్టేషన్‌కి వెళతారు. 1989లోనే పాడుబడిన స్టేషన్ అది. అందులోకి అడుగు పెట్టాక రేడియో నుంచి ఓ వాయిస్ వినిపిస్తుంది. అది దెయ్యంలా మారిన వేదవతి వాయిస్ అని ఆ తర్వాత తెలుస్తుంది. సువర్ణమాయలోకి అడుగు పెట్టిన 11 మందిలో ఎవ్వరినీ వదిలిపెట్టనని వార్నింగ్ ఇస్తుంది వేదవతి. చెప్పినట్టుగానే వెంటనే ఆ బృందంలో ముగ్గురు చనిపోతారు. ఆ తర్వాత అందులోని ఓ చిన్నారి టార్గెట్ అవుతుంది. అది పసిగట్టిన రాఘవ్ తన ప్రాణాల్ని అడ్డుపెట్టి దెయ్యానికి ఎదురెళతాడు. అసలు ఆ వేదవతి ఎవరు? ఎందుకు దెయ్యంలా మారింది? సువర్ణమాయ స్టేషన్‌తో ఆమెకున్న సంబంధం ఏమిటి? అందులోకి వెళ్లినవాళ్లని ఎందుకు చంపేస్తోంది?అన్నది చిత్ర కథ. హారర్‌తో పాటు-, థ్రిల్లింగ్ అంశాల మేళవింపుతో రాసుకున్న కథ ఇది. ప్రథమార్ధంలో దెయ్యాన్ని చూపిస్తూ భయపెట్టేందుకు.. ద్వితీయార్ధంలో ఆ దెయ్యం వెనకున్న కథని చెబుతూ థ్రిల్‌ని పంచేందుకు ప్రయత్నిస్తుందీ సినిమా. భయపెట్టడం వరకూ ఫర్వాలేదనిపిస్తుంది కానీ, ద్వితీయార్ధంలో థ్రిల్లింగ్ అనుభూతి కాస్త తగ్గింది.






# ఆడవాళ్లు రిస్క్ తీసుకోవాల్సిందే!

కెరీర్ గురించి మాట్లాడిన ప్రతీ సారీ టాలీవుడ్ స్టార్ హీరోయిన్ సమంత అందరిలోనూ ఆసక్తిని కలిగిస్తూ ఉంటారు. సినీ ఇండస్ట్రీలో 15 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా సమంత తాజాగా ఓ వీడియోను షేర్ చేస్తూ ఆ వీడియోలో పలు ఇంట్రెస్టింగ్ విషయాల గురించి ప్రస్తావించారు. సమంత తన కెరీర్లో ఎన్నో సక్సెస్‌లు, ఫెయిల్యూర్లు, కష్టాలు, సవాళ్లు ఎదుర్కొని స్ట్రాంగ్ గా నిలిచారు. స్టార్‌డమ్ పర్మినెంట్ కాదు అయితే తాజాగా సమంత షేర్ చేసిన వీడియోలో తన కెరీర్లో కొత్త ఛాప్టర్ మొదలైందని, ఆ జర్నీ ద్వారా ఇతరులకు స్ఫూర్తిని ఇవ్వాలని తాను కోరుకుంటున్నట్టు చెప్పారు. స్టార్‌డమ్ అనేది పర్మినెంట్ కాదని, నటీనటుల లైఫ్ లో నేమ్, ఫేమ్ కొంత కాలం మాత్రమే ఉంటాయని, ఒకానొక దశలో ఆడియన్స్ కొత్త మొఖాలను స్వాగతిస్తూ, కొత్త తరహా కథలపై ఇంట్రెస్ట్ చూపిస్తారన్నారు. ఆ టైమ్ ను గుర్తించి, తమను తామెలా మార్చుకుని, తమ ఎఫెక్ట్ ను సమాజంపై ఎలా చూపిస్తారనేదే అసలైన సక్సెస్ అని సమంత చెప్పారు. ఇండస్ట్రీలో హీరోయిన్ల జర్నీ ఎక్కువ కాలం ఉండదని, అవకాశాలు కూడా చాలా తక్కువగానే వస్తాయని చెప్పిన మాట ఆమె సొంత అనుభవంతో చెప్పినదే. అయినప్పటికీ, తాను అందుకున్న సక్సెస్‌లు ఎంతోమంది ఆదర్శంగా నిలుస్తాయని సమంత చెప్పారు. స్టార్ గా ఉన్నప్పుడు కొందరికి స్ఫూర్తిగా ఉండటం, కనీసం ఒకరికి అయినా మార్గదర్శకురాలిగా ఉండగలగడం నిజమైన సంతృప్తినిస్తుందని సమంత పేర్కొన్నారు. ప్రతీ మహిళా ధైర్యంగా ముందుకు అడుగు వేయాలని, ఏ విషయంలోనైనా ఎలాంటి భయం లేకుండా రిస్క్ తీసుకునే మహిళలే సక్సెస్ అవుతారని తాను కచ్చితంగా చెప్పగలనని అంటున్నారు సమంత. దూరదృష్టి, కెరీర్ పై ప్లానింగ్ ఉన్న ప్రతీ మహిళా బయటకు వచ్చి తన ఆలోచనలను షేర్ చేసుకోవాలని, ప్రస్తుత ప్రపంచం వారి లీడర్‌షిప్‌నే కోరుకుంటుందని సమంత చెప్పారు. ఓ వైపు సినిమాల్లో హీరోయిన్ గా నటిస్తూనే మరోవైపు ట్రాలాలా మూవింగ్ పిక్చర్స్ పేరిట సొంత బ్యానర్ ను స్థాపించిన సమంత, మొదటి సినిమాగా శుభం ను నిర్మించి మంచి హిట్ ను అందుకున్నారు.

Printed, Published and Owned by **SHAIK FAREED,** and Printed at Sunday Printing Press, 3-4297, SARASWATHI COMPLEX, SVN COLONY, GUNTUR, ANDHRA PRADESH - 522006. and Published from 6-1-303, SIDDIPET, TELANGANA - 505528, Telangana State. Editor: **SHAIK FAREED.** RNI NO : **TGTEL/25/A1737** Email: netisakshinews@gmail.com. Phone No: 9119949944, 966605221

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..


# హమాలీ సోదరులకు అభినందనలు తెలిపిన ఎస్పీ



- యూరియా పంపిణీలో మీ.. పాత్ర ప్రశంసనీయం..
- దుసురుగా ప్రవర్తించిన సీఐ

**నేటి సాక్షి, మహబూబాబాద్. బి. ఆర్. నాయక్ సెప్టెంబర్ 12** : మహబూబాబాద్ జిల్లా లో నరసింహుల పేట సొసైటీ వద్ద హమాలీలు నిరసన వ్యక్తం చేశారు. సీఐ శంకర్ తమతో ఆ మర్యాదగా ప్రవర్తించాడని కొద్దిసేపు యూరియా బస్తాలు అందించకుండా నిరసన తెలిపారు. ఎస్పీ హమాలీలకు నచ్చజెప్పి తిరిగి వీధిలో చేరాలని కోరడంతో వారు తిరిగి యూరియాబస్తాలను రైతులకు అందజేశారు. వ్యాప్తంగా రైతన్నలకు యూరియా అందించడంలో ప్రభుత్వం యంత్రాంగంతోపాటుగా నిరంతరం అందుబాటులో ఉంటూ శ్రమిస్తున్న హమాలీ కార్మికసోదరుల శ్రమ అభినందనీయమని మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాద్ కేకన్ అన్నారు. మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండల కేంద్రంలోని యూరియా పంపిణీ కేంద్రం వద్దకు వచ్చిన ఎస్పీ సుధీర్ రాంనాద్ కేకన్ హమాలీ కార్మికులతో ప్రత్యేకం మాట్లాడారు. మీ..శ్రమ ప్రస్తుత సమయంలో వెలకట్టలేనిదని ప్రశంసించారు. ప్రస్తుతం జిల్లాలో యూరియా పంపిణీ సజావుగా, రైతులకు సంతోషం కలిగించే విధంగా సాగుతుందని, పని వత్తిడిలో చిన్నచిన్న ఇబ్బందులు వచ్చినా మనలో మనం సర్దుకోవాలని, మీ సహకారం ఎప్పుడూ, సంపూర్ణంగా ఇదే రీతిలో కొనసాగాలని ఎస్పీ సుధీర్ రాంనాద్ కేకన్ హమాలీ కార్మికులను కోరారు. జిల్లావ్యాప్తంగా ఉన్న అన్ని యూరియా కేంద్రాల వద్ద పనిచేస్తున్న హమాలీ కార్మికులకు ఈసందర్భంగా ఎస్పీ సుధీర్ రాంనాద్ కేకన్ అభినందనలు తెలిపారు. జిల్లా పోలీస్ బాస్ అంత పెద్ద సార్ తమ వద్దకు వచ్చి తమ శ్రమను గుర్తించి మనసు విప్పి మాట్లాడడంతో హమాలీ కార్మికులు ఆనందంతో పొంగిపోయారు. పోలీస్ పెద్దసార్ కు కృతజ్ఞతలు తెలిపారు. మీలాంటి పెద్దసారే ఇంతగా శ్రమ పడుతున్నారు. చిన్న..చిన్న ఇబ్బందులు వచ్చినా మేము కూడా మనుసులో పెట్టుకోకుండా రైతులకోసం పని చేస్తామని ఎస్పీ సుధీర్ రాంనాద్ కేకన్ కు హమాలీ కార్మికులు హామీ ఇచ్చారు.

# ప్రమాదంలో 'పడిన'...గరీబోడి బతుకు.!!




- మంచానికి పరిమితమైన నాగరాజు
- పిల్లల కళ్లలో కన్నీటి బొట్లు

**నేటి సాక్షి - కోరుట్ల టౌన్ ( గణేష్ గొల్లపల్లి ) :** కోరుట్ల పట్టణంలోని బిలాల్పురలోని 21వ వార్డుకు చెందిన కడకుంట్ల నాగరాజు ఇంట్లో ఇప్పుడు దుఃఖం రాజ్యమేలుతోంది. ముగ్గురు చిన్నారుల కళ్ల ముందు రాలిపోతున్న కన్నీళ్లతో "నాన్నా లేవు" అని పిలుస్తుంటే.. మంచం మీద గాయాలపాలై పడ్డ ఆయన మాత్రం స్పందించలేని స్థితిలో ఉన్నాడు. భార్య కన్నీళ్లు ఆగట్లేదు. ఇరుగు, పొరుగువాళ్లు చూస్తే గుండె పగిలిపోతుంది. ఇంతకూ ఏం జరిగిందంటే...

## స్లాబ్ మీద నుంచి జారి పడిన దురదృష్టం

నాగరాజు గడచిన 28 రోజులు క్రితం ఇల్లు పైకప్పు స్లాబ్ మీదకు ఎక్కి పనులు చేస్తుండగా జారి మోరీలో పడ్డాడు. దీంతో మెదడుకి బలమైన దెబ్బ తగిలింది. అంతేకాదు, కుడి కాలు, కుడి చెయ్యి, పక్కటెముకలు మె-ంత్తం విరిగిపోయాయి. అప్పటి నుంచి మంచానికే పరిమితమైపోయాడు. ఇప్పుడు శరీరంలో ఇన్ఫెక్షన్ పాకిపోతుందని డాక్టర్లు చెబుతున్నారు. పెద్ద హాస్పిటల్ కి హైదరాబాద్ కి వెంటనే తరలించాలని సూచించారు.

## ఇల్లు అమ్మేసినా, ఆశలు మిగల్లేదు

ఆయన చికిత్స కోసం కుటుంబం ఇంతవరకు పది లక్షలు ఖర్చు చేసింది. ఆ పది లక్షలు సొమ్ము తీయడానికి వాళ్లు కట్టుకున్న ఇల్లే అమ్మేశారు. కానీ అయినా కూడా ఫలితం పెద్దగా కనిపించట్లేదు. ఇక మిగిలిన చికిత్సకి లక్షలు రూపాయలు కావాలి. కానీ కుటుంబం చేతిలో డబ్బు లేనందున సహాయం కోసం ఎదురు చూస్తోంది.

## ముగ్గురు చిన్నారుల బతుకు చీకట్లో

నాగరాజు బతికితేనే కుటుంబానికి ఒక్క ఊపిరి. ఆయనే లేరు అంటే ముగ్గురు చిన్నారులు రోడ్డున పడిపోతారు. పిల్లలు ఆయన చుట్టూ తిరుగుతూ 'నాన్నా బాగుపడతావు కదా..?' అని అడుగుతుంటే.. ఆ దృశ్యం చూసే వారందరూ కంటతడి పెట్టకుండా ఉండలేకపోతున్నారు.

## దాతలకు కుటుంబం వేడుకోలు

మనసున్న మారాజులు ..దయుంచి..నా భర్త ప్రాణం కాపాడండయ్యా%ొ% పిల్లల భవిష్యత్తు రక్షించండి' అంటూ నాగరాజు భార్య కంటతడి పెట్టుకుంటూ దాతలను వేడుకుంటోంది. చిన్న సహాయం అయినా ఈ కుటుంబానికి మళ్లీ వెలుగు చూపించగలదు. ఫోన్ పే / గూగుల్ పే నంబర్: 8096776398

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి



- ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మెరుగైన వైద్య సేవలు అందించాలి
- వైద్య సిబ్బంది సమయపాలన పాటించాలి
- అంబారిపేట పిహెచ్.సి ఆకస్మిక తనఖీ
- జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఆదేశాలు

**నేటి సాక్షి - కథలాపూర్ ( రాధారపు నర్సయ్య ) :** జగిత్యాల జిల్లా కథలాపూర్ మండలం అంబరిపేట గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ శుక్రవారం పరిశీలించారు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య సిబ్బంది సమయపాలన పాటించాలని రోగులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని వైద్య సిబ్బంది గర్భిణీల పేర్లను విధిగా నమోదు చేసుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాల సంఖ్యను పెంచాలని సూచించారు. సాధారణ ప్రసవాలు 90% ఉండేలా చర్యలు తీసుకోవాలి అన్నారు.

## హాజరు రిజిస్టర్ తనిఖీ

ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని రికార్డులను సిబ్బంది హాజరును ప్రత్యేకించి పరిశీలించారు. జిల్లాలో వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అంటువ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున వైద్య సిబ్బంది ఇంటింటికి ఫీవర్ సర్వే చేయాలని అధికారులకు ఆదేశించారు ఆరోగ్య కేంద్రంలో పరిసరాల పరిశుభ్రత పాటించాలి. ఈ కార్యక్రమంలో కోరుట్ల ఆర్డిఓ జివాకర్ రెడ్డి, ఈ పి ఆర్ ఓ లక్ష్మణరావు, ఎమ్మార్వో ఎంపీడీవో వైద్య అధికారులు మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# సమాజ అభివృద్ధిలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం



- ఉత్తమ ఉపాధ్యాయురాలు గంగామణి కి సన్మాన కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు గుజ్జె గంగాధర్

**నేటి సాక్షి - ఇబ్రహీంపట్నం (కోరుట్ల) ( రాధారపు నర్సయ్య )** : విజ్ఞానాన్ని పంచుతూ సమాజాభివృద్ధిలో ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషిస్తున్నారని జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండల భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు గుజ్జె గంగాధర్ అన్నారు. శుక్రవారం మండలం లోని వేములకుర్తి గ్రామంలోని మండల ప్రాథమిక పాఠశాల(బండమిది బడి) ఆవరణలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గంగమణి ఉత్తమ ఉపాధ్యాయురాలుగా ఎంపికై ప్రశంసా పత్రం పొందారు. ఈమేరకు ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో గ్రామనాయకులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థుల సమక్షంలో ఉత్తమ ఉపాధ్యాయురాలును శాలువలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా పాఠశాలకు చేసిన సేవలను గుర్తుచేసుకున్నారు. విద్యార్థులు అభివృద్ధి కోసం పాటుపడుతున్న సిబ్బంది తీరును అభినందించారు. అనంతరం పాఠశాల విద్యార్థులకు మిఠాయిల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో మాజీ గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ ఎడిపెల్లి గంగారెడ్డి,బిజెపి నాయకులు మాలేపు శ్రీనివాస్, కోటగిరి వెంకటస్వామి,కాంగ్రెస్ నాయకులు పుప్పాల నాగేష్, శివాజీ యూత్ అసోసియేషన్ సభ్యులు గుమ్మల అరవింద్, అప్పని అనిల్ ,చింతం వెంకటేష్ పాఠశాల సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# హెపటైటిస్-బి వ్యాక్సినేషన్ను ప్రారంభించిన ఎమ్మెల్యే



**నేటి సాక్షి - జగిత్యాల ( రాధారపు నర్సయ్య ) :** జగిత్యాల మాతా శిశు ఆసుపత్రిలో హెల్త్‌కేర్ వర్కర్లకు హెపటైటిస్-బి వ్యాక్సినేషన్ ను జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ శుక్రవారం ప్రారంభించారు. జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ స్వయంగా వ్యాక్సినేషన్ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వైద్య సిబ్బంది ఆరోగ్య రక్షణ అత్యంత ప్రాధాన్యమని, ఈ వ్యాక్సినేషన్ ద్వారా సిబ్బంది రోగనిరోధక శక్తి పెంపొందుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిఎంఅండ్ హెచ్ఓ ప్రమోద్, డిప్యూటీ డిఎంఅండ్ హెచ్ఓ శ్రీనివాస్, సూపరిండెంట్ డా. కృష్ణమూర్తి, డిప్యూటీ సూపరిండెంట్ డా. సుమన్,ఆర్ఎంఓ డా. గీతిక, హాస్పిటల్ అడ్వైజరీ కమిటీ సభ్యులు టి.వి. సూర్యం, డా. మహేష్, డా. శ్రీపతి, డా. శ్రీకాంత్‌తో పాటు అనేక మంది వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రతి రోజు డ్రై డే నిర్వహించాలి

## ఎంపిడిఓ రాంరెడ్డి



**నేటి సాక్షి సిద్దిపేట జిల్లా సెప్టెంబర్ 12 :** ప్రతిరోజు గ్రామాల్లో డ్రైడే నిర్వహించాలని ఎంపీడీవో రామిరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని తిగుల్ గ్రామంలో ఊరంతా కలియ తిరుగుతూ పారిశుద్ధ్య నిర్మూలన, నిర్వహణ చర్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వానకాలం దృష్టిలో పెట్టుకొని ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఇండ్లలో ప్లాస్టిక్ డబ్బాలలో ఇతర వాటిలో నీటి నిల్వ లేకుండా చూసుకోవాలన్నారు. నీరు నిల్వ ఉండడంతో దోమలు వృద్ధి చెంది జ్వరాలు వచ్చే అవకాశం ఉందని వివరించారు. జ్వరం వచ్చిన వెంటనే నిర్లక్ష్యం చేయకుండా వైద్యులను సంప్రదించాలని కోరారు. మండలంలోని ప్రతి గ్రామంలో ప్రతిరోజు డ్రై డే నిర్వహించాలని కార్యదర్శులకు ఆదేశించారు. డ్రైడే కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు సిబ్బంది పాల్గొనలని చెప్పారు. ఇళ్లల్లో చెత్త చెదారని ఆరుబయట వేయకుండా చెత్త ట్రాక్టర్ లో వేయాలని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీఓ ఖాజా మొహిద్దీన్, కార్యదర్శి నరేందర్ పాల్గొన్నారు.

# కోరుట్లలో ఎస్‌జిఎఫ్ అండర్-14 ఖో ఖో పోటీలు

## రన్నరప్‌గా నిలిచిన శ్రీ సరస్వతి శిశు మందిరం విద్యార్థులు



**నేటి సాక్షి - కోరుట్ల ( రాధారపు నర్సయ్య ) :** కోరుట్ల పట్టణంలోని మినీ స్టేడియంలో జరుగుతున్న ఎస్‌జిఎఫ్ క్రీడా పోటీలలో, శ్రీ సరస్వతి శిశు మందిరం విద్యార్థులు అండర్-14 ఖో ఖో విభాగంలో రన్నరప్‌గా నిలిచి ప్రతిభ చాటారు. ప్రారంభం నుండి అద్భుతమైన ఆటతీరుతో ఫైనల్‌కు చేరిన ఈ విద్యార్థులు, చివరి పోటీలోనూ ధైర్యంగా పోరాడి ద్వితీయ స్థానాన్ని సాధించారు. ఈ విజయాన్ని సాధించిన విద్యార్థులను పాఠశాల ప్రబంధకారులు, సమితి సభ్యులు అభినందించారు. విద్యార్థుల్లో క్రీడాస్ఫూర్తి పెంపొందించేందుకు, క్రమశిక్షణతో శిక్షణనందిస్తున్న వ్యాయామ ఉపాధ్యాయులు సుమతి, క్రాంతి, అనిల్ లతో పాటు ప్రధానాచార్యులు గోపు వెంకటేష్ కు కూడా ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలియజేశారు. కోరుట్ల విద్యార్థుల ఈ విజయంతో పాఠశాల వాతావరణంలో ఆనందం నెలకొంది.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..


# కథలాపూర్'లో కలెక్టర్ సుడిగాలి పర్యటన

- ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు త్వరగా నిర్మాణాలు పూర్తి చేయాలి
- అంబారిపేట.. చింతకుంట.. భూషణ్ రావు పేటల్లో ఆకస్మిక తనిఖీలు



**నేటి సాక్షి - కథలాపూర్ ( రాధారపు నర్సయ్య ) :** జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ శుక్రవారం కథలాపూర్ మండలంలోని అంబారిపేట.. చింతకుంట.. భూషణ్ రావు పేట గ్రామాల్లో సుడిగాలి పర్యటన చేపట్టారు.పలు అభివృద్ధి పనులను ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఈజీఎస్) నిధుల ద్వారా మంజూరైన.నూతనంగా నిర్మిస్తున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మరియు గ్రామపంచాయతీ భవనాల పనులను వేగవంతంగా పూర్తి చేయాలి జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఆదేశాలు జారీ చేశారు.ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు సకాలంలో బిల్లులు చెల్లింపులు జరిగేలా క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ జరపాలని కలెక్టర్ ఆదేశించారు.

### ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఇబ్బందులుంటే చెప్పండి

కథలాపూర్ మండలంలోని అంబారిపేట, చింతకుంట, భూషణరావుపేట గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్లు మరియు గ్రామపంచాయతీ హెల్త్ సెంటర్ భవన పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇండ్లకు అర్హులైన లబ్ధిదారులను కలిసి నిర్మాణ పనులు మొదలు పెట్టని వారు ఉన్నట్లయితే వారిని వెంటనే మొదలుపెట్టించాలని సూచించారు.ఇంటి నిర్మాణాలకు ఏమైనా ఇబ్బందులు ఉన్నాయని ఆరా తీశారు. గ్రామంలో ఎన్ని ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యాయని ఎన్ని గ్రౌండ్లింగ్ వరకు వచ్చాయని ఎన్ని స్లాబ్ దశకు వచ్చాయని అధికారులను అడిగి తెలుసుకున్నారు. మంజూరైన ఇందిరమ్మ ఇళ్లను త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు.ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నవారికి సెర్ప్, మెప్మా ద్వారా రుణాలు మంజూరయ్యేలా చొరవ చూపాలన్నారు.ఇందిరమ్మ ఇళ్లకు ప్రభుత్వం ఉచితంగా ఇసుక అందిస్తుందని అందుకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కేవలం రవాణా కూలీల వేతనాలు మాత్రం లబ్ధిదారులు చెల్లిస్తే ఇసుక ఉచితంగా సమకూరుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో కోరుట్ల ఆర్డీఓ జీవాకర్ రెడ్డి, ఈ పి ఆర్ ఓ లక్ష్మణ్ రావు జిల్లా హౌసింగ్ పిడి ప్రసాద్ ఎమ్మార్వోలు ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

# శంకర్‌పల్లి పట్టణంలో ఫస్ట్ లెర్న్ అకాడమీ ట్యూషన్ సెంటర్



**నేటి సాక్షి ప్రతినిధి ( సుధాకర్ గౌడ్ ముదేలు )శంకర్‌పల్లి: సెప్టెంబర్ 11:** హైదరాబాద్‌లోనే అతి పెద్దదైన ఆఫ్‌లైన్ ట్యూషన్ సెంటర్ ఫస్ట్‌లెర్న్ అకాడమీ ఇప్పుడు శంకర్‌పల్లి పట్టణానికి వచ్చేసింది. ఇక్కడ ఎల్‌కేజీ నుంచి ఇంటర్ వరకు విద్యార్థులకు ట్యూషన్ క్లాసెస్ అందుబాటులో ఉంటాయి. ఇక్కడ 1:6 రేషియోను అనుసరిస్తారు. అంటే ఆరుగురు విద్యార్థులకు ఒక టీచర్ ఉంటారు. దీంతో ఒక్కో విద్యార్థిపై ప్రత్యేకమైన దృష్టిసారించే అవకాశం ఉంటుంది. అంతేకాదు ప్రతిరోజు పిల్లలు ఏం నేర్చుకుంటున్నారో తల్లిదండ్రులకు ప్రత్యేకమైన యాప్ ద్వారా ఫీడ్‌బ్యాక్ అందిస్తారు. మంచి ఉత్తీర్ణులైన, ప్రతిభ కలిగిన ట్యూటర్లు పాఠాలు చెప్తారు. ఇతర ట్యూషన్లతో పోలిస్తే ఇక్కడ పిల్లలు శ్రద్ధగా చదువుకునే అవకాశం ఎక్కువగా ఉన్నందున ఈ ట్యూషన్‌లో తమ పిల్లలను చేర్పించేందుకు తల్లిదండ్రులు ఆసక్తి చూపుతున్నారు. శంకర్‌పల్లి నుంచి సంగారెడ్డికి వెళ్లేదారిలో కెనరా బ్యాంక్ పక్కనే ఈ ఫస్ట్‌లెర్న్ అకాడమీ ఉంది. అడ్మిషన్స్, ఇతర వివరాలకు ఈ 7013726758 నంబర్‌ను సంప్రదించండని అకాడమీ యాజమాన్యం కోరారు.

# దంత సమస్యలను నిర్లక్ష్యం చేయొద్దు

### పొలాస వైద్యశిబిరంలో దంత వైద్యురాలు సృజన



**నేటి సాక్షి - జగిత్యాల ( రాధారపు నర్సయ్య ) :** దంత సమస్యలుంటే నిర్లక్ష్యం చేయవద్దని, వెంటనే డాక్టర్ ను సంప్రదించాలని జగిత్యాలకు చెందిన దంత వైద్యురాలు సిహెచ్.సృజన సూచించారు.శుక్రవారం జగిత్యాల రూరల్ మండలం పొలాసలోని ప్రగతి విజ్ఞన్ స్కూల్లో 100 మంది విద్యార్థులకు సృజన డెంటల్ ఆసుపత్రి ఆధ్వర్యంలో డెంటిస్ట్ డాక్టర్ సృజన ఉచిత దంతవైద్యశిభిరం నిర్వహించి పరీక్షలు చేసి మందులు ఉచితంగా అందజేశారు.ఈ సందర్భంగా డాక్టర్ సృజన మాట్లాడుతూ ప్రతిరోజు రెండు సార్లు పళ్ళుతోముకోవాలని దాంతో నోటి దూర్వాసన రాదన్నారు.ఆరు నెలలకోసారి డెంటిస్టును సంప్రదించి, పరీక్షలు చేయించుకుని డాక్టర్ సలహాలు పాటిస్తే దంత సమస్యలనుండి దూరంకావచ్చన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కారస్పాండెంట్ కొలిచాల శ్రీకాంత్, హెడ్ మాస్టారు కొలిచాల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# రాజేశం మరణం తీరని లోటు

### మాజీ ఎమ్మెల్సీ ఫారుక్ హుస్సేన్



**నేటి సాక్షి తొగుట సెప్టెంబర్ 12 :** టి ఆర్ ఎస్ పార్టీ ఉద్యమ నాయకులు సిరిసిల్లా రాజేశం అకాల మరణం చాలా బాధాకరమని మాజీ ఎమ్మెల్సీ ఫారుక్ హుస్సేన్ విచారం వ్యక్తం చేశారు. వెంకట్రావుపేట బి ఆర్ ఎస్ నాయకులు, సిటీ కేబుల్ నిర్వాహకుడు సిరిసిల్లా రాజేశం గురువారం అకాల మరణం చెందగా ఆయన పార్తీవ దేహానికి మండల పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి తో కలిసి ఫారుక్ హుస్సేన్ నివాళి అర్పించారు. బి ఆర్ ఎస్ పార్టీ లో సీనియర్ నాయకునిగా ఎన్నో సేవలు చేయడం జరిగిందన్నారు.ప్రైవేట్ వైద్యునిగా, సిటీ కేబుల్ నిర్వాహకునిగా ఎన్నో సేవలు అందించడం జరిగిందన్నారు. కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. రాజేశం అకాల మరణం తో గ్రామం లో తీరని విషాదం నెలకొంది. రాజేశం మరణం తో అయనపై ఆధారపడిన భార్య జ్యోతి తో పాటు ఇద్దరు కుమార్తెలు, కుమారుడు అనాధలయ్యారు. ఆయన మృతి పట్ల సిటీ కేబుల్ నిర్వాహకులు, ఎల్ఐసీ ఏజెంట్లు, మిత్రులు, గ్రామస్తులు ఆయన అంత్యక్రియల్లో పాల్గొని తీవ్ర విచారం వ్యక్తం చేశారు.

# మహిళలు ఆత్మ విశ్వాసంతో వ్యాపారవేత్తలుగా ఎదగాలి



### జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్.

**నేటి సాక్షి వికారాబాద్:**వికారాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశంలోవీ హబ్ ఆధ్వర్యంలో జిల్లా స్వయం సహాయక సంఘాలు, మహిళా పారిశ్రామికవేత్తలకు "ర్యాంప్ వుమెన్ అక్సెలెరేషన్ ప్రోగ్రాం" పైన అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన అదనపు కలెక్టర్ సుధీర్ మాట్లాడుతూ.రాష్ట్ర ప్రభుత్వం మహిళా సాధికారత కోసం కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయడమే లక్ష్యంగా మహిళలను ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. బ్యాంకుల ద్వారా ప్రతి సంవత్సరం పెద్ద మొత్తంలో రుణాలు అందించడం జరుగుతుందని, మహిళలు పొందుతున్న రుణాలచే ఆర్థికంగా ఎదిగేందుకుగాను, కుటుంబాల భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దుకోవాలని సదుద్దేశంతో వెబ్ హబ్ ద్వారా వ్యాపారాలు చేసుకునే విధంగా శిక్షణతో పాటుగా మెలకువలను ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. బ్యాంకుల నుండి తీసుకున్న రుణాల ద్వారా ఉత్పత్తి రంగంలో రాణించి, తమ నైపుణ్యాన్ని పెంపొందించుకొనిఆదాయాన్ని సమకూర్చుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు. మహిళలు ఆత్మవిశ్వాసంతో వ్యాపారాలు చేసుకుంటూ ముందుకు వెళ్తూ గౌరవంగా బతికేలా తమ చొరవ చూపాలని ఆయన సూచించారు. డిఆర్డిఓ శ్రీనివాస్ మాట్లాడుతూ.. మహిళల ఆర్థిక అభివృద్ధికి బ్యాంకులు, స్త్రీనిధి ద్వారా సంవత్సరానికి 610 కోట్ల రూపాయల రుణాలు అందించడం జరుగుతుందని వీటిని సద్వినియోగం చేసుకొని మహిళలు వ్యాపార రంగాల్లో రాణించాలన్నారు.వరల్డ్ బ్యాంక్, కేంద్ర ప్రభుత్వ మినిస్ట్రీ ఆఫ్ ఎంఎస్ఎంఈ ఆధ్వర్యంలో చేపడుతున్న ఈ శిక్షణ ద్వారా మహిళలు వ్యాపారాలు నిర్వహించుకొని ఆదాయపరంగా ఎదిగేందుకు ఎంతగానో తోడ్పాటు అందిస్తుందని ఆయన తెలిపారు.రెండు సంవత్సరాల పాటు కొనసాగనున్న ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యాప్తంగా ఎంపికైన మహిళా పారిశ్రామికవేత్తలకు తమ బిజినెస్ అభివృద్ధిని వేగవంతం చేసుకొని తమ ఆదాయాన్ని పెంచుకునే అవకాశం లభిస్తుందని ఆయన తెలిపారు. వీ హబ్ డైరెక్టర్ జాహిద్ షేక్ మాట్లాడుతూ... టెక్స్ టైల్స్, ఫుడ్ ప్రాసెసింగ్, ఉత్పత్తుల తయారీ, హస్తకళలు వంటి రంగాల్లోని వ్యాపారులకు బిజినెస్ నైపుణ్యాలపై శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో వీ హబ్ అసోసియేట్ డైరెక్టర్ శ్రీ ఊహ, పరిశ్రమల శాఖ జిఎం మహేశ్వర్, వీ హబ్ ప్రాజెక్ట్ మేనేజర్ తాజ్, ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ సాయి రామ్, అడిషనల్ డిఆర్డిఓ నర్సింలు, మెప్మ పీడి రవి కుమార్, డిపిఎం కొమరయ్య, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు జానకి, మహిళా సంఘాల సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

# పల్లెల అభివృద్ధి ద్వారానే దేశ అభివృద్ధి సాధ్యం

### ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



**నేటిసాక్షి. కొడిమ్యాల సెప్టెంబర్.12 :** కొడిమ్యాల మండలంలో చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం శుక్రవారం పర్యటించారు ముందుగా స్థానిక మండల అభివృద్ధి కార్యాలయంలో మండలానికి చెందిన 46 ముఖ్యమంత్రి సహాయ నిధి 12,16,500/- విలువగల చెక్కులను లబ్ధిదారులకు అందించారు, తరువాత కొడిమ్యాల మండల కేంద్రం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించే SGF -అండర్- 14 అండర్ -17 క్రీడలను ప్రారంభించి క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడారు తరువాత దమ్మయ్యపేట గ్రామంలో వరదరాయ చెరువును పరిశీలించి త్వరతగతిన పనులు చేపడతామని తెలిపారు తరువాత అంగన్వాడీ నూతన బిల్డింగ్ భూమిపూజ చేసి ఒడ్డెర కులసంఘ భవనం ప్రారంభించారు స్థానిక మహిళల కోరికమేరకు వెంటనే కలెక్టర్ గారితో మాట్లాడి బ్రతుకమ్మ తెప్ప నిర్మాణంతో పాటు హైమస్ లైట్లను పండగలోపు ఏర్పాటు చేస్తాం అని హామీ ఇచ్చారు రాబోవు రోజుల్లో దమ్మయ్యపేట గ్రామ అభివృద్ధికి నిధులు కేటాయిస్తాం అని తెలిపారు ఈ కార్యక్రమంలో మండల నాయకులు, అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నిధులు నిల్..పనులు(అప్పులు) ఫుల్

### పంచాయతీ కార్యదర్శులపై ఆర్థిక భారం

- ముందుకు సాగని ప్రత్యేక పాలన
- నిధులు, బిల్లులు విడుదల చేయాలని విజ్ఞప్తి

**నేటి సాక్షి తొగుట సెప్టెంబర్12:** సర్పంచుల పదవీకాలం ముగిసి ఏడాదిన్నర అవుతుంది. ప్రత్యేక అధికారుల పాలన కొనసాగుతుంది. పంచాయతీలకు కేంద్ర ప్రభుత్వం నిధులు రావడం లేదు. అభివృద్ధి కుంటుపడుతుంది. జిల్లాలో 508 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. ప్రతి గ్రామ పంచాయతీలో కార్యదర్శిల పరిస్థితి దారుణంగా మారింది. ఇడివల జగదేవపూర్ మండలంలో తిమ్మాపూర్ గ్రామ కార్యదర్శి సొంత డబ్బులతో గ్రామంలో పారిశుధ్య నిర్వహణ పనులు చేపట్టిన గ్రామంలో విష జ్వరాలు విజృంభించడం ఇద్దరు అకాల మరణం చెందడం వల్ల పారిశుధ్య లోపం కారణమని చివరికి కార్యదర్శిని అధికారులు సస్పెన్షన్ చేశారు.

### చెత్త సేకరణ ట్రాక్టర్లతో తిప్పాలు..

పల్లెల్లో పారిశుద్ధ నిర్వహణ చాలా ముఖ్యం. చెత్త సేకరణకు వినియోగించే ట్రాక్టర్లకు డీజిల్ తో పాటు వాటి మరమ్మతులు చేపట్టడానికి కార్యదర్శులు సొంతంగా వారానికి రూ. వేయి రూపాయల నుంచి రెండు వేల వరకు వెచ్చిస్తున్నారు. వీధి దీపాల నిర్వహణ పారిశుద్ధ పనులు తాగునీటి వసతి బోర్ల మరమ్మతులు పైప్ లైన్ లీకేజీలు తదితర పనులకు నెలకు పదివేల పైగానే ఖర్చు అవుతున్నాయి. కార్యదర్శులు ఆర్థిక భారంతో సతమతమవుతున్నారు. మొన్న ముగిసిన వినాయక నిమజ్జనం ఏర్పాట్లకు కూడా అదనంగా భారం పడిందని కార్యదర్శులు వాపోతున్నారు. కొన్ని గ్రామాల్లో వీధి దీపాల ఏర్పాటును కూడా అంతంత మాత్రమే చేపట్టారు.

### నిధులు రాక..

గ్రామాల్లో ప్రత్యేక అధికారులు 2024 ఫిబ్రవరి నుంచి బాధ్యతలు చేపట్టారు. అప్పటి నుంచి కేంద్రం నుంచి రావాల్సిన 15 ఆర్థిక సంఘం, రాష్ట్రం నుంచి ఎస్ఎఫ్ సి నిధులు నిలిచిపోయాయి. ఇంటి, నల్లా, వాణిజ్య పనులను వసూలు చేసి ఖజానాలో జమ చేసిన తర్వాత విడుదల చేసుకునే అవకాశం కూడా లేకుండా పోయింది. జిపిల విద్యుత్ బిల్లులు చెక్కులు ఆన్ లైన్ లో నమోదు చేస్తున్నప్పటికీ జమ కావడం లేదు. ఆర్థిక భారం భరించలేక పలువురు కార్యదర్శులు వసూలైన పన్నుల డబ్బులను ఖర్చులను నిమిత్తం వినియోగిస్తూ బిల్లులు అందుబాటులో పెట్టుకుంటున్నారు.

### బతుకమ్మకు ఏర్పాట్లు ఏట్లా..

బతుకమ్మ దసరా పండుగకు ఇక మిగిలింది పది రోజులే. గ్రామాల్లో బతుకమ్మ కుంటల మరమత్తు పనులు విద్యుత్ దీపాలు అలంకరణ వంటి సౌకర్యాలు కల్పించాలి. జిపిలో డబ్బులు లేకపోవడం ఇప్పటికే అదనంగా కార్యదర్శులు సొంత డబ్బులు పెట్టుకొని వివిధ పనులు చేపట్టిన విషయం తెలిసిందే. మళ్లీ బతుకమ్మ దసరా ఉత్సవాలకు అదనంగా డబ్బులు వెచ్చించాల్సి వస్తుందని కార్యదర్శులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం స్పందించి పెండింగ్‌లో ఉన్న బిల్లులను విడుదల చేయాలని బతుకమ్మ దసరా ఉత్సవాలకు ప్రత్యేక నిధులు కేటాయించి మంజూరు చేయాలని కోరుతున్నారు.

# రైతులను పట్టించుకోని ప్రభుత్వం ఎందుకు..!

- బిఆర్ఎస్ పార్టీ నాయకులు దాచరం కనకయ్య



**నేడు సాక్షి సిద్ధిపేట జిల్లా సెప్టెంబర్ 12 :** యూరియా కొరత.. రైతుల వెత మండలం లో రైతులను యూరియా కష్టాలు వెంటాడుతూనే ఉన్నాయి. పనులు వదులకొని సొసైటీ గోదాముల వద్ద పడిగాపులు కాస్తున్నారు. బస్తా యూరియా కోసం గంటల తరబడి క్యూలో నిలబడాల్సిన దుస్థితి నెలకొన్నది. సరిపడా యూరియా అందక పోవడంతో రైతులు ప్రభుత్వంపై దుమ్మెత్తిపోస్తూ నిరాశతో వెనుదిరుగుతున్నారని మండల బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దాచరం కనకయ్య అన్నారు. శుక్రవారం మండల కేంద్రం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ యూరియా కష్టాలు కొనసాగుతూనే ఉన్నాయి. యూరియా సరఫరా తక్కువగా ఉండడం, అనూహ్యంగా గత ఏడాదికన్నా పంటల సాగు పెరగడంతో ఈ సమస్యలు నెలకొన్నాయి. యూరియా వాడితే తప్పా దిగుబడి ఆశించిన స్థాయిలో రాదనేది రైతుల బావన. దీంతో ఎప్పటిలాగే యూరియా కోసం నానా ఇబ్బందులు పడుతున్నారు. రాత్రనక.. పగలనక ఎరువుల విక్రయ కేంద్రాల వద్ద పడిగాపులు కాస్తున్నారు. తిండి, తిప్పలు మానపొద్దంతా లైన్లలో ఉన్నా ఒక్కొక్క సారి ఒక్క బస్తా కూడా దొరకడం లేదు. దీంతో సహనం కోల్పోయిన రైతులు ఆందోళనలకు గురవుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులు కోట్లాడుకునే పరిస్థితి ఏర్పడిందని, రైతు రాజ్యం ఇదేనా సీఎం రేవంత్ రెడ్డి అని పేర్కొన్నారు, బిఆర్ఎస్ పదేళ్ల పాలనలో రైతులకు ఎరువుల కొరత లేకుండా సకాలంలో ఎరువులు అందించిన ఘనత కేసీఆర్ కు దక్కించుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత తెలంగాణలో సబ్బండ వర్గాల ప్రజలకు సమస్యలు వచ్చాయని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం వల్ల బస్సులో మహిళలు సీట్లు దొరక్క కొట్టుకుంటున్న సందర్భాలు చూశానని, ప్రస్తుతం యూరియ దొరక్క మార్కెట్ యార్డులోనే మహిళలు శిగపట్లు పట్టుకోవ డానికి కారణం కాంగ్రెస్ ప్రభుత్వమేనని మండి పడ్డారు. పంటకు సకాలంలో యూరియా అందక ఎదుగుదల ఆగిపోతుందని, యూరియా అందించడంలో సీఎం రేవంత్ రెడ్డి పూర్తిగా విఫలం అయ్యారని ఆరోపించారు. ఒక యూరియా బస్తా కోసం రోజల తరబడి పడిగాపులు, రాత్రి పూట జాగారం చేయాల్సి పరిస్థితి ఏర్పడిందని విమర్శించారు. రైతులు ఇటు యూరియా కోసం ఆటు పంట కోసం పడరాని ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ అంటేనే కరువులు చిరునామా అని, రైతులకు యూరియా అందించాలని, పంట నష్టం ప్రభుత్వం చెల్లించాలని డిమాండ్ చేశారు. రైతుల పట్ల ఎంపీ రఘునందన్ రావు చిన్న చూపు చూస్తున్నారని అన్నారు. గజ్వేల్ నియోజకవర్గం టిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి మాతృమూర్తి వజ్రమ్మ వారం రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలిసిందే కాగా మెదక్ ఎంపీ రఘునందన్ రావు మంగళవారం జాగదేవ పూర్ మండలం లోని దౌలా పూర్ గ్రామానికి వెళ్లి పరామర్శించి వస్తున్న క్రమంలో యూరియా కోసం రైతులు అల్లాడుతుంటే రైతులను చూసి చూడనట్టు పట్టించుకోకుండా వెళ్లిన ఎంపీ రఘునందన్ రావు అని చెప్పారు. రైతులు అంటే మీకు ఎందుకు అంత చిన్న చూపు అని మండ్డి పడ్డారు.

# ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ



- ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి.

**నేటి సాక్షి - లక్షెట్టిపేట(రేగుంట ప్రసాద్):** ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రం ను వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్ అనిత శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేసి సూపర్డెంట్ డాక్టర్ శ్రీనివాస్ కు తగు సూచనలు సలహాలు అందించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఎస్ అనిత మాట్లాడుతూ ..... సామాజిక ఆరోగ్య కేంద్రంకు వచ్చే రోగులకు అన్ని రకాల వైద్యము అందే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఓపికి వచ్చే అందరి వివరములను నమోదు చేసి పరీక్షలు చేయాలన్నారు. పెద్దంపేట గ్రామానికి చెందిన 5 సంవత్సరం పాప జిల్లా ఆసుపత్రిలో మరణించినాడు. సామాజిక ఆరోగ్య కేంద్రంలో అందించిన వైద్య సేవలు గురించి తెలుసుకున్నారు. అదేవిధంగా 17వ తేదీ నుండి ప్రారంభమయ్యే కేంద్ర ప్రభుత్వ కార్యక్రమైన స్వస్థనారీలో అందించే సేవల పైన ప్రత్యేక వైద్య నిపుణులు ద్వారా అందించే వార వివరాల ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలన్నారు. జ్వరాలు ఇతర సమస్యలతో వచ్చే వారికి అన్ని పరీక్షలు చేసి నమోదు చేసుకోవాలన్నారు. సరియైన వైద్యం అందించాలని ప్రజలతో సత్సంబంధాలు. పెంచుకోవాలన్నారు. వైద్య సేవలు, ల్యాబ్ ను, ఓపి రిజిస్టర్ లను, ఆన్లైన్ రిజిస్ట్రేషన్ లను 72 రకాల పరీక్షలు ఉచితంగా అందిస్తున్నందున ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. వైద్య సేవలు అందించే అన్నిటిని పర్యవేక్షించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ పద్మ డిపిహెచ్ఎన్ ఆర్ఎస్, హెడ్ నర్సులు వైద్యులు వైద్య సిబ్బంది బుక్క వెంకటేశ్వర్ జిల్లా అధికారి పాల్గొన్నారు.

# ఆలయాల్లో ఘనంగా కుంకుమ పూజలు

**నేటి సాక్షి - జగిత్యాల ( రాధారపు నర్సయ్య ):** 108 శ్రీచక్ర సహిత లలితామాత ఆలయం, శ్రీ సూర్య ధన్వంతరి ఆలయాల్లో మహిళలు ఘనంగా కుంకుమ పూజలు నిర్వహించారు. జగిత్యాల పట్టణ చింతకుంట లోని శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయం లో శ్రీ ధనలక్ష్మి సేవా సమితి అధ్వర్యంలో భాద్రపద మాస, శుక్ల పక్షం, శుక్రవారం పంచమి పర్వదినాన్ని పురస్కరించుకొని, మాతలు అమ్మవారికి ప్రత్యేక కుంకుమార్చన, లలితా సహస్ర నామాల స్తోత్ర పారాయణం గావించారు. పారాయణం అనంతరం మాతలు అమ్మ వారికి ఒడి బియ్యం సమర్పించారు. కుంకుమ పూజ అనంతరం లక్కీ డిప్ ద్వార ఒక్కరిని ఎంపిక చేసి వారికి అమ్మ వారి శేష వస్త్రం ఆలయ పూజారి ఆశీర్వచనములతో సత్కరించారు.

## అన్నప్రసాద వితరణ

జగిత్యాల రూరల్ మండలం పొలాసలోని శ్రీ చక్ర సహిత లలితామాత ఆలయంలో ఫౌండరి ట్రస్ట్ చైర్మన్ చెల్లం స్వరూప ఆధ్వర్యంలో సుహాసినిలు లలితా సహస్రణామ పారాయణం చేసి, శ్రీ చక్రాలకు కుంకుమ పూజలు చేశారు. అనంతరం అన్నప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో పొలాస ఆలయ ఫౌండర్ ట్రస్ట్ చైర్మన్ చెల్లం స్వరూప సత్తయ్య, డాక్టర్ వడ్లగట్ట రాజన్న, వోడ్నాల శ్రీనివాస్, రమేష్ రెడ్డి, మార రాజేశం, గంగాధర్,ఉటూరి కళ్యాణి, హరిత, ఉటూరి అర్చన, రంగ స్వప్న, లత, మానస, సుజాత, గంగమ్మ, అర్చకులు ప్రణయ్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.



# డిఎస్పీ మండల అధ్యక్షులు ఏకగ్రీవ ఎన్నిక



- డిఎస్పీ మండల అధ్యక్షులుగా గద్దల సైదులు ఏకగ్రీవంగా ఎన్నిక

**నేటిసాక్షి, మిర్యాలగూడ :** ధర్మసమాజ్ పార్టీ రాష్ట్ర కమిటీ ఆదేశాల బుధవారం నియోజకవర్గ పరిధిలోని దామరచర్ల మండలంలో జిల్లా ప్రధాన కార్యదర్శి తలారి ఎల్లయ్య అధ్యక్షతన, ధర్మ సమాజ్ పార్టీ దామరచర్ల మండల పార్టీ సమావేశం మరియు మండల కమిటీ ఎన్నికను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్న డిఎస్పీ మండల అధ్యక్షులు గద్దల సైదులు ని, మరో మారు మండల అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా గద్దల సైదులు విలేకరులతో మాట్లాడుతూ, తనను నియామకానికి సహకరించిన ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్. విశారదన్ మహారాజ్, జిల్లా నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. దామరచర్ల మండలంలోని ధర్మ సమాజ్ పార్టీలో మీరు ఇచ్చిన ఈ బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తానని, పార్టీని బలోపేతం చేస్తానని, మండలంలో ప్రజలకు అందుబాటులో ఉండి, బీసీ, ఎస్సీ, ఎస్టీ, అనగారిన వర్గాల రాజ్యాధికారం కోసం పని చేస్తానని అన్నారు. పార్టీ నిర్మాణం చేస్తూ ప్రజల సమస్యలపై పోరాటం చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా మండల కమిటీ నూతన కమిటీ ఉపాధ్యక్షులు మాతంగి మల్లికార్జున, గంధం దేవేందర్, ప్రధాన కార్యదర్శి కలిమెల రామ్ కుమార్, కోశాధికారి మేడి సైదులు, కార్యదర్శులు ఈటల నరేష్, కుక్కముడి సైదులు, సభ్యులుగా పరంగి మహేష్, కుక్కల రాంబాబు, తదితరులను ఎన్నుకున్నట్లు తెలిపారు.

# జర్నలిస్టుల కోసం సుప్రీంకోర్టు సంచలన తీర్పు

## జర్నలిస్టులను తిట్టినా..బెదిరించినా.. 5 ఏళ్ల కఠిన కారాగార శిక్ష

## రూ.50 వేల జరిమాన : సుప్రీంకోర్టు తీర్పు



**నేటి సాక్షి - కోరుట్ల ( రాధారపు నర్సయ్య ) :** దేశంలోని వర్కింగ్ జర్నలిస్టులు.. పాత్రికేయులను బెదిరించినా..? తిట్టినా..? లేదా కొట్టినా ..? రూ.50 వేల జరిమానా, ఐదేళ్ల కఠిన కారాగార శిక్షకు వారు అర్హులవుతారని సుప్రీంకోర్టు తీర్పునిచ్చింది. ఈ మేరకు ఓ కేసు విచారణ సందర్భంగా స్పష్టం చేసింది. ఈ తీర్పు జర్నలిస్టులకు ధైర్యాన్నిస్తుంది ఈ తీర్పుతో పలువురు జర్నలిస్టులు. తమ వృత్తిపరంగా ఎలాంటి భయాందోళనకు గురికా కుండా నిర్భయంగా ప్రజలకు వాస్తవ సమాచారం అందించే అవకాశం ఉంటుందని పలు జర్నలిస్టు సంఘాల నేతలు.. సీనియర్ జర్నలిస్టులు ఈతీర్పును ఆహ్వానించారు.అలాగే రాజకీయ నాయకుల నుండి ఒక్కింత రక్షణగా సుప్రీంకోర్టు వారి ఈతీర్పు ఉంటుందని 'ఫ్రెండ్లీ ప్రెస్ క్లబ్' అధ్యక్షులు చిలువేరి లక్ష్మీరాజం సంతృప్తిని వ్యక్తం చేశారు.

# సీజన్ వ్యాధులపై ఆటపాట ద్వారా అవగాహనా



**నేటి సాక్షి - లక్షెట్టిపేట, సెప్టెంబర్ 12 (రేగుంట ప్రసాద్):** మండలంలోని శాంతపూర్ గ్రామంలో జిల్లా కలెక్టర్, డి.పి.ఆర్.ఓ ఆదేశాల మేరకు సీజనల్ వ్యాధులు రైతు భరోసా, పరిసరాల పరిశుభ్రత, డ్రగ్స్, ప్రభుత్వం అందిస్తున్న సన్నబియ్యం ఇందిరమ్మ ఇండ్లు, ప్రభుత్వ సంక్షేమ పథకాల పై శుక్రవారం తెలంగాణ సాంస్కృతిక సారథి కొప్పర్తి సురేందర్ కళాజాత టీం-2 చే అవగాహన సదస్సు నిర్వహించారు. అనంతరం మైక్ సెట్ అందించిన టీ ఎస్ ఎస్ చైర్ పర్సన్ డాక్టర్ వెన్నెల గద్దర్ కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వావిలాల నాగలక్ష్మి,గొల్లపెల్లి శిరీష,సల్లూరి కృష్ణయ్య,కొప్పర్తి రవీందర్, కుమ్మరి శ్రావణ్ కుమార్,బీర్పురి శ్రీనివాస్,కాసిపేట సంతోష్, లింగంపల్లి రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

# అదనపు కలెక్టర్ గా నూతన బాధ్యతలు స్వీకరించిన రాజగౌడ్

## మర్యాదపూర్వకంగా కలెక్టర్ ను కలిసిన అదనపు కలెక్టర్ రాజగౌడ్



**నేటి సాక్షి - జగిత్యాల ( రాధారపు నర్సయ్య ) :** జగిత్యాల జిల్లా సమీకృత భవన సముదాయంలో శుక్రవారం నూతన బాధ్యతలు చేపట్టిన అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు ) రాజగౌడ్ మర్యాదపూర్వకంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ను కలిసి పుష్పగుచ్చం అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. విధి నిర్వహణలో జిల్లా అధికారులను సమన్వయం చేసుకుంటూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు బాధ్యతగా విధులు నిర్వహిస్తానని తెలిపారు.

# నేటి సాక్షి

తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..




## శరన్నవరాత్రుల కరపత్ర ఆవిష్కరణ



**నేటి సాక్షి, కోరుట్ల టౌన్ (గణేష్ గొల్లపల్లి) :** కోరుట్ల పట్టణంలోని భారతీయ సంఘ ఆధ్వర్యంలో దేవి శరన్నవరాత్రోత్సవాల కరపత్రంని శుక్రవారం ఆలయ సంఘ ఆవం-ణలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో విగ్రహ దాత సాగ మోహన్, ఉపాధ్యక్షుడు సంకు అంబరీష్, ప్రధాన కార్యదర్శి ఎంభేరి సత్యనారాయణ, సహాయ కార్యదర్శి ఎంబేరి ఆనంద్, సహాయ కోశాధికారి నడిమట్ల రాజేశం, మామిడాల మహాదేవ్, సిరిపురం ప్రతాప్, ఆలయ పూజారి శ్యాం సుందర్ శర్మ, సలహాదారులు ఎంబరీ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయండి

**పేట జిల్లా కలెక్టర్ కు వినతి**



**నేటి సాక్షి,నారాయణపేట, సెప్టెంబర్ 12 :** నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల పరిధిలోని పూసలపాడు గ్రామానికి చెందిన జి. వెంకట్ రెడ్డి యువకుడు శుక్రవారం నారాయణపేట జిల్లా కలెక్టర్కు వినతి పత్రాన్ని అందజేశారు. అధికారులు స్పందించి ప్రభుత్వ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయించాలని ఆయన కోరారు.

## పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు

**మరికల్ ఎంపీడీవో కొండన్న....**



**నేటి సాక్షి,నారాయణపేట, సెప్టెంబర్ 12 :** నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల కేంద్రంలోని స్థానిక పీఎం శ్రీ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల బాలికల పాఠశాల ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గొల్ల కృష్ణయ్య,హరీష్ కుమార్, చెన్నయ్య,కలిసి పాల్గొన్న బిజెపి మండల అధ్యక్షులు మంగలి వేణుగోపాల్ ప్రధాన కార్యదర్శిలు పోలేమోని రమేష్, సురేందర్ గౌడ్, వెంకటేష్, చెన్నయ్య, సీమ శివ, కర్లీ నిఖిల్, రాఘవేంద్ర, మహేష్. తదితరులు పాల్గొన్నారు.

## కస్తూరి నర్సయ్యను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



**నేటి సాక్షి. రిపోర్టర్. చిలుకూరు :** చిలుకూరు మండలానికి చెందిన సినియర్ నాయకులు కస్తూరి నర్సయ్య ఇటీవల తీవ్రఅనారోగ్య సమస్యతో హాస్పిటల్లో చేరి ఇంటికి వచ్చిన విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ కోదాడ నియోజకవర్గ ఇంచార్జ్,మాజీ శాసనసభ్యులు మల్లయ్యయాదవ్ పరామర్శించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు జానకి రామాచారి, మాజీ జిల్లా కో ఆప్షన్ జానిమియ్య, సోసైటి చైర్మన్ అలసగాని జనార్ధన్,తాళ్లూరి శ్రీనివాస్, బెల్లంకొండ సైదులు,మైనార్టీ అధ్యక్షులు పాషా, కార్యదర్శి షేక్ మీరా, అమరగాని.లింగరాజు, మాదారపుశ్రీను, నర్సయ్య,శ్రీను, కాలితిరిపి.బిక్షం, పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# పేటలో పేటలో బిఆర్ఎస్ పార్టీ నిరసన




**నేటి సాక్షి,నారాయణపేట, సెప్టెంబర్ 12 :** గ్రూప్ - 1 పరీక్ష నిర్వహణలో పబ్లిక్ సర్వీస్ కమిషన్ విఫలమైనందున నైతిక బాధ్యత వహిస్తూ రాజీనామా చేయాలని రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మను దహనం చేసి నారాయణపేట సత్యనారయణ చౌరస్తాలో బీఆర్ఎస్వీ అధ్వర్యంలో శాంతి యుతంగా నిరసన తెలిపారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే గ్రూప్ -1పరీక్షల్లో అవకతవకలకు పాల్పడ్డ వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. జీవో నెం 29 రద్దు చేయాలి జీవో నెం 55 ఇంప్లీమెంటేషన్ చేయాలి. గ్రూప్ -1పరీక్షను రద్దు చేసి తక్షణమే నోటిఫికేషన్ విడుదల చేయాలి. హైకోర్టు చెప్పినట్టుగా అవకతవకలపై సిట్టింగ్ జడ్జితో జ్యూడిషియల్ కమిషన్ ఏర్పాటు చేసి పూర్తి స్థాయి విచారణ చేయాలి. గ్రూప్ -1 పరీక్షల్లో అవకతవకలకు బాధ్యత వహించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి టీజీపీఎస్సీ చైర్మన్, కమిషన్ అధికారులు వెంటనే రాజీనామా చేయాలి లేకుంటే ప్రభుత్వంపై యుద్ధం చేయక తప్పదు గ్రూప్ -1 అభ్యర్థులకు న్యాయం జరిగేంత వరకు బి ఆర్ ఎస్ వి. పోరాటం చేయక తప్పదు అని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఇట్టి కార్యక్రమంలో బి ఆర్ ఎస్ వి నారాయణపేట జిల్లా కోఆర్డినేటర్ శివరాజ్ రెడ్డి, కోలు నరేష్,బాలు, శ్రీను, బాబు, సాయికృష్ణ,వినయ్ రెడ్డి,అనిల్, శ్రావణ్, ఇర్ఫాన్,కుర్వ నవీన్,సమీర్, తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ ,గంజాయి ను నిషేధించడంలో ప్రభుత్వం విఫలం




**నేటి సాక్షి,నారాయణపేట, సెప్టెంబర్ 12 :** డ్రగ్స్ ,గంజాయి ,మద్యం ను నిషేధించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని (పి.ఓ. డబ్లు) రాష్ట్ర సహాయ కార్యదర్శి విజయలక్ష్మి ,(పి.డి.ఎస్.యు) జిల్లా అధ్యక్షుడు ఎస్.సాయికుమార్ ,(పి.వై.ఎల్ ) జిల్లా నాయకులు కృష్ణ అన్నారు.రాష్టంలో డ్రగ్స్ ,గంజాయి ,మద్యంను నిషేధించాలని,పిఓడబ్ల్యు, పివైఎల్ ,పిడిఎస్ యు రాష్ట్ర కమిటీల పిలుపులో భాగంగా. నారాయణపేట జిల్లా కేంద్రంలో (ఎక్సైజ్ శాఖ సీఐ )గారికి జిల్లా కమిటీల ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో డ్రగ్స్ ,గంజాయి, మద్యం మత్తు పదార్థాలు సేవిస్తూ జీవితాలను, కుటుంబాలను కోల్పోతున్నారని , డ్రగ్స్ , గంజాయి ,మద్యం గ్రామీణ, పట్టణ ప్రాంతంలో ఏరులై పారుతున్నాయి. ఇంజనీరింగ్, పీజీ , డిగ్రీ కళాశాలలో విద్యార్థులు డ్రగ్స్ ,గంజాయిని వాడుతూ మతిస్థితం కొలిపోతు మద్యం మత్తు లో పడి యువత అత్యాచారాలకు, దొంగతనాలకు పాలు పడుతున్న పరిస్థితి రాష్ట్రంలో ఉన్నది. ప్రభుత్వ పాలకులు వేదికలపై మద్యపానీయాలను నిషేధిస్తామని మాట్లాడుతున్నారే తప్ప, రాష్ట్రంలో మద్యం ,గంజాయి ,డ్రగ్స్ నిర్మూలనకై కృషి చేయడం లేదని స్పష్టంగా అర్థం అవుతున్నది.ప్రభుత్వ పాలకులు వెంటనే స్పందించి యువత భవిష్యత్తును నాశనం చేస్తున్న డ్రగ్స్, గంజాయి, మత్తు పానియాల ఉత్పత్తి & విక్రయాల నిర్మూలనలో పూర్తిగా ప్రభుత్వం విఫలమైందని, ప్రభుత్వాలు పట్టించుకోకపోతే ఇంకా విచ్చలవిడితనం పెరిగిపోయే పరిస్థితి తీవ్రమవుతుందని తక్షణమే ప్రభుత్వము చర్యలు చేపట్టి మద్యపానియాలను నిషేదించాలని డిమాండ్ చేశారు. తదితర డిమాండ్లతో కూడిన వినతి పత్రం ను (ఎక్సైజ్ శాఖ సీఐ అనంతయ్య ) గారికి ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిఓడబ్ల్యు జిల్లా కార్యదర్శి సౌజన్య ,జిల్లా ఉపాధ్యక్షురాలు లక్ష్మి ,నాయకులు సత్యమ్మ ,మంజుల,పిడిఎస్ యు జిల్లా సహాయ కార్యదర్శి వెంకటేష్ ,జిల్లా కోశాధికారి మహేష్ ,జిల్లా నాయకులు మైపాల్ ,సురేష్ తోపాటు తదితరులు పాల్గొన్నారు.

# సీసీ కెమెరాకు చిక్కిన బంగారు దొంగలు

- బంగారు దొంగలు వీరే.!
- సీసీ కెమెరాకు చిక్కిన పోరండ్ల'లో వృద్ధురాలి మెడలోంచి గొలుసు లాక్కెళ్లిన దొంగల ఫోటోలు
- ఆచూకీ తెలిస్తే సమాచారం అందించమంటున్న రూరల్ పోలీసులు

**నేటి సాక్షి - జగిత్యాల ( రాధారపు నర్సయ్య ) :** జగిత్యాల రూరల్ మండలంలోని పోరండ్ల గ్రామంలో గురువారం వారం మధ్యాహ్నం బంగారు గొలుసు దొంగతనం జరిగింది. ఇంటి వద్దలో కూర్చున్న వృద్ధురాలిని లక్ష్యంగా చేసుకున్న ఇద్దరు గుర్తు తెలియని దొంగలు బైక్ పై వచ్చి, క్షణాల్లోనే బంగారం లాక్కుని రోడ్ మీద రెడీగా ఉన్న బైక్‌పై పరారయ్యారు. ఈ సంఘటనతో గ్రామంలో ఒక్కసారిగా కలకలం రేగింది.

### సీసీ కెమెరాలో నిందితుల కదలికలు

దొంగలు ముఖాలను దాచుకునేందుకు స్కార్ఫ్‌లు, క్యాప్‌లు వాడినా, సమీపంలోని సీసీ కెమెరాల్లో వారి కదలికలు రికార్డ్ అయ్యాయి. ఆ దృశ్యాలను పోలీసులు సేకరించి, నిందితులను గుర్తించేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నారు.

### రంగంలోకి రూరల్ పోలీసులు

సమాచారం అందుకున్న వెంటనే జగిత్యాల రూరల్ ఎస్ఐ సదాకర్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. గ్రామంలో ముమ్మరంగా వేట సాగిస్తున్నారు. నిందితుల కోసం ప్రత్యేక బృందాలు గాలింపు చర్యలు చేపట్టాయి. దొంగలపై ఎవరికైనా సమాచారం తెలిసి ఉంటే, వెంటనే రూరల్ పోలీసులను సంప్రదించాలని అధికారులు విజ్ఞప్తి చేశారు. సమాచారం అందించవచ్చని 8712656822 నంబర్‌ను విడుదల చేశారు.



# జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి

- జాతీయ లోక్ అదాలత్ ద్వారా ప్రజలకు తక్షణ న్యాయం.
- నారాయణపేట సీఐ శివశంకర్

**నేటి సాక్షి,నారాయణపేట, సెప్టెంబర్ 12 :** నారాయణపేట సర్కిల్ (నారాయణపేట టౌన్, రూరల్, దామరగిద్ద) పరిధిలో చాలా కాలంగా కోర్టులో పెండిగ్‌లో వున్న కేసుల పరిష్కారం కోసం కక్షిదారులు జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని నారాయణపేట సీఐ శివశంకర్ ఒక ప్రకటనలో ప్రజలకు తెలిపారు.ఈ నెల 13వ తేదిన జాతీయ న్యాయ సేవాధికార సంస్థ అధ్వర్యంలో నారాయణపేట కోర్టు ప్రాంగణాల్లో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించబడును. ఈ లోక్ అదాలత్ ద్వారా చట్టరీత్యా రాజీకి అర్హమైన క్రిమినల్ కేసులతో పాటు రాజీపడదగిన సివిల్ కేసులు, భూ వివాదాలు, వాహన ప్రమాద పరిహార కేసులు, చిట్‌ఫండ్ కేసులు, చెక్‌బౌన్స్‌కేసులు, వైవాహిక కేసులు, తగాదాలు, అన్ని రకాల ట్రాఫిక్ కేసులకు సంబంధించి జాతీయ లోక్ అదాలత్‌నందు ఇరువర్గాల కక్షిదారులు అంగీకారయోగ్యమైన సత్వర పరిష్కారం ఈ లోక్ అదాలత్ ద్వారా పొందవచ్చని. ఇరువర్గాల కక్షిదారులు లోక్ అదాలత్‌ను సద్వినియోగించుకొని సమస్యలను పరిష్కరించుకోవాలని. మరిన్ని వివరాలను లోకల్ పోలీస్ స్టేషన్ అధికారులను సంప్రదించాల్సిందిగా సిఐ తెలిపారు.



# పాఠశాలకు బెంచ్ ల వితరణ

**మాజీ సర్పంచ్ అనసూయ శ్రీనివాస్**

**నేటి సాక్షి పాలేరు , సెప్టెంబర్ 12 :** కూసుమంచి మండలం ఎర్రగడ్డతండా గ్రామ శివారు గ్రామమైన దుబ్బతండలోని ప్రాథమిక పాఠశాలకు మాజీ సర్పంచ్ జర్పుల అనసూయ శ్రీనివాస్ బెంచులను వితరణగా ఇచ్చారు.. గత కొంత కాలంగా విద్యారులు నేలపై కూర్చుని అసౌకర్యంగా చదువుతున్నట్లు , చిన్నారుల ఇబ్బందులను తెలుసుకుని తన సొంత ఖర్చులతో వేల రూపాయలతో బెంచులను అందించారు.. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు , ఉపాధ్యాయులు,విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు. పలువురు మాజీ సర్పంచ్ జర్పుల అనసూయ శ్రీనివాస్ కు అభినందనలు తెలిపారు..మాజీ సర్పంచ్ మాట్లాడుతూ.. నేటి బాలలే రేపటి భావి భారత పౌరులు. ఈ చిన్నారులు బాగా చదువుకోవాలని ,భవిష్యత్ లో బాగా చదివి సొంత గ్రామానికి సేవ చేయాలని సూచించారు. చిన్నారులకు బెంచ్ లు అందించడం ఆనందంగా ఉంది అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పాల్గొన్నారు..



నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
శనివారం
13 సెప్టెంబర్2025


# తండ్రికి తగ్గ తనయుడు మంత్రి నారా లోకేష్

- నేపాల్ నుంచి తెలుగువారిని సురక్షితంగా ఏపీకి రప్పించారు..
- లోకేష్ బాబు చిత్తశుద్ధిని కొనియాడిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల)చిత్తూరు :** ఆపదలో ఉన్న వారికి ఆపన్న హస్తాన్ని అందించడంలో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబుకు సాటెవ్వరూ లేరని కొనియాడారు చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు.. నేపాల్లో నెలకొన్న విధ్వంసకాండ.., అల్లర్ల నేపథ్యంలో.., అక్కడ చిక్కుకున్న తెలుగు వారిని ఆంధ్రప్రదేశ్ కు సురక్షితంగా రప్పించడం కోసం లోకేష్ బాబు తీసుకున్న చొరవ అభినంద నీయమన్నారు.. తండ్రికి తగ్గ తనయుడిగా.. , ఆయన బాధ్యతతో వ్యవహరించడం వల్లే ప్రవాసాంధ్రులు క్షేమంగా భారతావనికి చేరుకోగలిగారని చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ తెలిపారు.నేపాల్లో నెలకొన్న ఉద్రిక్తతలు.., అల జడుల నేపథ్యంలో అక్కడున్న తెలుగువారిని ఏపీకి తీసుకొచ్చేందుకు.. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో.. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు చేపట్టిన ఆపరేషన్ సక్సెస్ అవడం పై చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు గురువారం హర్షం వ్యక్తం చేశారు.తెలుగు వారి పట్ల లోకేష్ బాబుకు ఉన్న చిత్తశుద్ధికి ఇదో నిదర్శనం అన్నారు. జవాబుదారీగా ఎలా ఉండాలో ఆయన నిరూపించారని తెలిపారు.కష్టాల్లో ఉన్న ప్రజలకు.. అండగా ఎలా నిలబడాలో చేతల్లో చేసి చూపారని మంత్రి నారా లోకేష్ బాబు చిత్తశుద్ధిని ప్రశంసించారు. తెలుగు ప్రజల సంరక్షణ కోసం కూటమి ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలు ఎప్పుడూ స్ఫూర్తిగా నిలుస్తాయని చిత్తూరు ఎంపీ తెలియజేశారు.

# లోక్ సభ స్పీకర్ ఆలోచనతో కొత్త ఒరవడికి శ్రీకారం

- మొట్టమొదటి సారిగా తిరుపతి జిల్లాలో ఈ నెల 14,15 న "మహిళా సాధికారతపై పార్లమెంటు మరియు శాసనసభ కమిటీల జాతీయ సదస్సు" నిర్వహణ
- ఆంధ్రప్రదేశ్ శాసన వ్యవస్థ సెక్రటరీ జనరల్ ప్రసన్న కుమార్ సూర్య దేవర



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) తిరుపతి, సెప్టెంబర్, 12 :** లోక్ సభ స్పీకర్ ఆలోచనతో కొత్త ఒరవడికి శ్రీకారం చుట్టడం జరిగిందని ఆంధ్రప్రదేశ్ శాసన వ్యవస్థ సెక్రటరీ జనరల్ ప్రసన్న కుమార్ సూర్య దేవర తెలిపారు. తిరుపతి జిల్లాలో ఈ నెల 14,15 న "మహిళా సాధికారతపై పార్లమెంటు మరియు శాసనసభ కమిటీల జాతీయ సదస్సు" నిర్వహణపై స్థానిక రాహుల్ కన్వెన్షన్ సెంటర్ నందు శుక్రవారం మద్యాహ్నం పాత్రికేయులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ శాసన వ్యవస్థ సెక్రటరీ జనరల్ పాత్రికేయులతో మాట్లాడుతూ పార్లమెంటులో మహిళా స్వశక్తీకరణ కమిటీ ఒక జాయింట్ కమిటీ అని, ఇందులో 20 మంది లోక్ సభ సభ్యులు 10 మంది రాజ్యసభ సభ్యులు ఉంటారన్నారు. సాధారణంగా లోక్ సభ సభ్యుల్లో ఒకరు కమిటీకి ఛైర్ పర్సన్ గా ఉంటారని, ప్రస్తుతం పురందేశ్వరి గారుఈ కమిటీకి చైర్పర్సన్ గా వ్యవహరిస్తున్నారన్నారు. ఇటువంటి కమిటీలే అనేక రాష్ట్రాల శాసనసభల్లో, శాసనమండలిలో ఉంటాయన్నారు. మన రాష్ట్రంలో కూడా ఇది ఒక సంయుక్త కమిటీ, ముగ్గురు శాసన మండలి సభ్యులు, తొమ్మిది మంది శాసనసభ్యులతో పాటు, మన రాష్ట్రంలో సంయుక్త కమిటీ గౌరు చరితా రెడ్డి గారు చైర్పర్సన్ గా వ్యవహరిస్తారన్నారు. ఇలానే అనేక రాష్ట్రాల్లో శాసనసభల్లో కమిటీ ఉన్నాయన్నారు. గతంలో ఏ కమిటీకి ఆకమిటీ ఏరాష్ట్రానికి ఆరాష్ట్రం తమంత తాముగా పని చేసుకుంటూ ఉండేదని, మిగతా రాష్ట్రాల్లో కమిటీలు ఎలా పనిచేస్తున్నాయని ఎప్పుడన్నా ఈ కమిటీ వేరే రాష్ట్రంలో పర్యటనకువెళ్లి అక్కడ జరుగు విషయాలను తెలుసుకునేవారన్నారు. ఆ రాష్ట్రం లో జరుగు కమిటీలలో వాళ్ళు అవకాశం ఇస్తే చర్చించి వాటిపై అవగాహన కల్పించుకోవడం జరుగుతుందన్నారు. ఈ లోపాన్ని పూరించడానికి లోక్ సభ స్పీకర్ గారు ఈ సంవత్సరం కొత్తగా ఒక ఒరవడి మొదలెట్టారన్నారు. దేశంలో ఉన్న అన్ని కమిటీల్లో ఒకొక్క సబ్జెక్ట్ మీద ఒక రాష్ట్రంలో సమావేశపరిచి వాళ్లతో కలిసి చర్చించి ఒకరి నుంచి ఒకరు నేర్చుకునే అవకాశం కల్పిస్తున్నారన్నారు. ఈ క్రమంలో మొట్టమొదటి 2 నెలల క్రితం ఎస్టిమేట్ కమిటీ మీటింగ్ మహారాష్ట్ర లో గతనెలలో ఎస్.సి, ఎస్.టి కమిటీ మీటింగ్ భువనేశ్వర్లో జరిగిందని, ఈ క్రమంలో మూడవ సమావేశం మహిళా స్వశక్తీకరణ, మహిళా కమిటీల సంక్షేమ సమావేశం మన రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితుల మధ్య జరగాలని, రాష్ట్ర ముఖ్యమంత్రి గారిని సంప్రదించి ముఖ్యమంత్రి గారి ప్రోద్భలంతో, ప్రోత్సాహంతో లోక్ సభ ఆమోదం తెలిపిందన్నారు. లోక్ సభ మార్గదర్శకత్వంలో రెండు రోజుల పాటు సభలు నిర్వహించడం జరుగుతుందని, లోక్ సభ స్పీకర్ స్వయంగా ప్రారంభ సమావేశానికి మరియు ముగింపు సమావేశానికి అధ్యక్షత వహిస్తారని, రాజ్యసభ డిప్యూటీ చైర్మన్ కూడా ఈ కార్యక్రమానికి హాజరవుతారని, మన రాష్ట్రం నుండి మొదటి రోజు 14 వ తారీకు ఉదయం 10:30 కి సమావేశం ప్రారంభమౌతుందన్నారు. ఈ కార్యక్రమానికి లోక్ సభ స్పీకర్ ఓం బిర్లా, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,రాజ్యసభ డిప్యూటీ చైర్మన్ హరి వంశ్, శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు, డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణం రాజు, రాష్ట్ర మంత్రులు, జిల్లా ఇన్చార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్, లోక సభ కమిటీ చైర్పర్సన్ పురందేశ్వరి, మన రాష్ట్ర కమిటీ చైర్పర్సన్ గా గౌరు చరితారెడ్డి వీరందరూ వేదిక పైనుండి ప్రారంభ సమావేశాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. లోక్ సభ స్పీకర్ ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించి ప్రారంభోపన్యాసం చేస్తారన్నారు. అందరివీ క్లుప్తంగా ప్రసంగాలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ ముఖ్యమంత్రి గారు ముఖ్య అతిథిగా హాజరవుతారన్నారు. వచ్చిన అతిధుల గౌరవార్ధం ఇదే ప్రాంగణంలో ముఖ్యమంత్రి గారు అతిధులకు మద్యాహ్నం విందు ఏర్పాటు చేస్తున్నారన్నారు. ఇదే ప్రాంగణంలో మద్యాహ్నం ప్రిలిమినరీ సెషన్స్ ఉంటాయని, ఒక రెండు మూడు థీమ్స్ మీద కూలంకషంగా చర్చిస్తారన్నారు. దేశ వ్యాప్తంగా ప్రతి రాష్ట్రం నుండి మొత్తము కమిటీలు హాజరవ్వడం సాధ్యం కానందున, ప్రతి కమిటీ నుంచి ప్రతి రాష్ట్రం నుంచి నలుగురు సభ్యులు ఒక చైర్పర్సన్ చొప్పున నామినేట్ చేయాలని స్పీకర్ గారు తెలిపారన్నారు. ఆయా రాష్ట్రాలనుండి పాల్గొనే సభ్యులందరూ కూర్చుని ప్లీనరీలో థీమ్స్ మీద చర్చించి చివరికి ముగింపులో 15 తారీకు ఒక తీర్మానాన్ని ఆమోదించే అవకాశం ఉందన్నారు. 15వ తారీకు ఉదయం ముగింపు సమావేశానికి ముఖ్య అతిధిగా రాష్ట్ర గవర్నర్ గారు హాజరౌతారనన్నారు. కార్యక్రమం అనంతరం అతిధులందరినీ ముగింపు సమావేశం తర్వాత శ్రీ కాళహస్తి దర్శనం కొరకు తీసుకుని వెళ్ళే ఆలోచనలో ఉన్నామన్నారు. ఈ కార్యక్రమాన్ని అందరి సహకారంతో విజయవంతం చేసేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు.

# యూరియా కోసం రైతులు పడిగాపులు



**నేటి సాక్షిన్యూస్ చౌడేపల్లి సెప్టెంబర్ 12:** అన్నదాత సు-ఖీభవ అన్నారు పెద్దలు అయితే ఈ మాటగా తూతూ మంత్రంగా పనిచేస్తుంది. గాని నిజానికి ఒక రైతు కూడా బాగుపడిన దాఖలా లేదు.ఈ నేపథ్యంలో యూరియా సరఫరా తక్కువగా ఉండడంతో రైతులు ఉదయం నుండి సాయంకాలం ఆరు గంటల వరకు క్యూకట్టి కట్టి అలసి పోయారు. గత గత వారంలో సుమారు 81 టన్నుల యూరియా మండలానికి వచ్చింది. అది మొత్తం అయి-ంపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని త్వరగా యూరియా తెప్పిస్తామని వ్యవసాయాధికారి మోహన్ తెలియజేశారు.అందుకోసరమే మండలానికి యూరియా తెప్పించడం జరిగిందని ఆయన అన్నారు. ఐతే మండల కేంద్రంలో వ్యవసాయ కార్యాలయ ఆవరణం లో, పుడమి ఫర్టిలైజర్ వద్ద, గ్రోమోర్ ఫర్టిలైజర్ వద్ద రైతులు ఉదయం ఏడుగంటల నురుఖుడి పడిగాపులు గాసారు. ఉదయం నుండి తిండినీళ్ళు లేక అవస్థలు పడ్డారు. ఎన్ని అవస్థలు పడినా కనీసం ఒకటైనా యూరియా మూట దొరికినదని వారు సంతోషం వ్యక్తం చేశారు. ఐతే వ్యవసాయ కార్యాలయం వద్ద సాయంత్రం ఆరున్నర గంటలైనా క్యూలైన్లు తగ్గలేదు. కావున సంబందిత అధికారులు వెంటనే మండల స్థాయిలో యూరియా ను స్టాకు ఉండేటట్లుగా చర్యలు తీసుకోవాలని రైతులు అన్నారు.

# జర్నలిస్ట్ ల సమస్యలు పరిష్కారమే జాప్ ద్యేయం



నేటి సాక్షిన్యూస్ చౌడేపల్లి సెప్టెంబర్ 12 : చిత్తూరు జిల్లా,పుంగనూరు నియోజకవర్గం లోని జర్నలిస్ట్ ల సమస్య లను పరిష్కారం మే ద్యేయం గా జర్నలిస్ట్ అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్( జాప్ ) పనిచేస్తుంది. ఈ క్రమంలో పుంగనూరు నియోజకవర్గం నకు జాప్ సంఘం ఆధ్వర్యంలో అధ్యక్షులు గా సాల్వరాజ్ సతీష్ కుమార్ రాజు ఎంపిక చేశారు. ఈ కార్యక్రమం లో జాప్ వ్యవస్థాపక అధ్యక్షులు ఉప్పల,లక్ష్మణ్ ఆదేశాల పుంగనూరు కు ప్రధాన కార్యదర్శి. రెడ్డెప్ప (సూర్య ) ట్రెజరర్ గా కృష్ణ మూర్తి ( సివిఆర్ ) లను రవితేజ,లక్ష్మి పతి నెత్రుత్వం లో జిల్లా అధ్యక్షులు కార్యదర్శులు జాన్ బాబు,ఫిరోజ్ బాషా ల చేతుల మీదుగా అందజేశారు.ఈ సందర్బంగా అధ్యక్షులు సాల్వరాజు సతీష్ మాట్లాడుతూ నియోజకవర్గం లోని జర్నలిస్ట్ ల సమస్యల పరిష్కారమే దెయంగా జాప్ పనిచేస్తుందని యూనియన్ లో నియోజకవర్గ జర్నలిస్ట్ లకు ఎల్లపుడు అందుబాటులో ఉంటూ జర్నలిస్ట్ ల సమస్యల ను ఎప్పటికప్పుడు యూనియన్ దృష్టి కి తీసుకువెళ్ళి పరిష్కరిస్తామని అధ్యక్షులు గా మరింత భాధ్యత పెరిగిందని మీడియాముకంగా తెలియజేసారు. మిత్రులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు మరియు ప్రజలు మమ్మల్ని ఏంతో అభిమానించే వారని యూనియన్ కి సహాయ సహకారాలు అందిచాలని కోరారు.ప్రస్తుతం నియోజకవర్గం లోని అన్ని మండలాల జర్నలిస్ట్ లతో మమేకమై మా జాప్ యూనియన్ పనిచేస్తుందని, అలాగే త్వరలో మండల స్థాయి జర్నలిస్ట్ లందరితో కలసి నియోజకవర్గ సమావేశం నిర్వహించడం జరుగుతుందని తెలియజేసారు.ఈ నూతన కమిటీ ఏర్పాటు కార్యక్రమంలో పుంగనూరు జర్నలిస్ట్ లు సుబ్రహ్మణ్యం, విజయ్, బాలకృష్ణ, లక్ష్మి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## గణిత ఉపాధ్యాయులకు సన్మానించిన గణిత ఫోరం



**నేటిసాక్షి, మిర్యాలగూడ :** పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బకలవాడ లో గురువారం గణిత సబ్జెక్టుపై స్కూల్ కాంప్లెక్స్ సమావేశాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు కరుణాకర్ రెడ్డి మరియు రిసోర్స్ పర్సన్ లు కుర్ర కృష్ణ కాంత్ నాయక్, సైదిరెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని, మాట్లాడారు. విద్యార్థులకు వినూతనంగా బోధన కొరకు కాంప్లెక్స్ సమావేశం అవసరమని అన్నారు. ఈ సమావేశంలో మిర్యాలగూడ డివిజన్ స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత ప్రశాంతి, గణిత సబ్జెక్ట్ లో ప్రమోషన్ పై వచ్చిన గణిత ఉపాధ్యాయులు జ్యోతిలక్ష్మి, నాగమణి, శ్రీను నాయక్ లను శాలువలు, పూలమాలలు, శాలువలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో టిఎమ్ఎఫ్ సీనియర్ ఉపాధ్యాయులు పండిత్ రెడ్డి, మెహరాజ్, శ్రీశైలం,శశిధర్ రెడ్డి, తావుర్య, స్కైలాబ్, రామ్ రెడ్డి, గణిత ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మంత్రి పొంగులేటినీ కలిసిన కాంగ్రెస్ నాయకులు



**నేటి సాక్షి పాలేరు , సెప్టెంబర్ 12:** కూసుమంచి మండలానికి చెందిన కాంగ్రెస్ నాయకులు తాజా మాజీ ఎంపీపీ భానోత్ శ్రీనివాస్ నాయక్ ,మాజీ సిడిసి చైర్మన్ జూకూరి గోపాల్ రావు శుక్రవారం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డినీ హైదరాబాద్ లోని మినిస్టర్ క్వార్టర్స్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మండలంలోని పలు అంశాలను మంత్రి పొంగులేటికి వివరించారు. అలాగే గ్రామ పంచాయతీ అభివృద్ధి కోసం సహకారం అందించాలని కోరారు. కలిసిన వారిలో మాజీ ఎంపీపీ భానోత్ శ్రీనివాస్ నాయక్ , మాజీ సిడిసి చైర్మన్ జూకూరి గోపాల్ రావు,మాజీ సర్పంచ్ చాట్ల పరశురాం ఉన్నారు..

## ఎమ్మెల్యే పరామర్శ



**నేటి సాక్షి గన్నేరువరం (బుర్ర అంజయ్య గౌడ్ ):** గన్నేరువరం మండల కేంద్రంలో ఇటీవల వివిధ కారణాలతో మరణించిన వారి కుటుంబాలను మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ శుక్రవారం పరామర్శించారు గన్నేరువరం మండలం లోని కాసింపేట గ్రామం లో బద్దం తిరుపతిరెడ్డి గన్నేరువరం లో కాంగ్రెస్ పార్టీ నాయకుడు బొడ్డు సునీల్ తండ్రి బొడ్డు చంద్రమోహన్ (రిటైర్ ఎంఈఓ) వారి కుటుంబాలను పరామర్శించి ఎమ్మెల్యే పరామర్శించి కుటుంబ సభ్యులను ఓదార్చారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముసుకు ఉపేందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు అల్లూరి శ్రీనాథరెడ్డి ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మాతంగి అనిల్ రాపోల్ నవీన్ తదితరులు పాల్గొన్నారు

## తహాశీల్దార్ కౌన్సిలింగ్

### వృద్ధురాలని ఇంటినుండి గెంటేసిన కుటుంబ సభ్యులకు



**నేటి సాక్షి, గన్నేరువరం, (బుర్ర అంజయ్య గౌడ్) :** గన్నేరువరం మండల కేంద్రము లోని పద్మశాలి వీధిలో నివసించే వొడ్నాల లచ్చవ్వ వయసు సుమరు 95. సం వయసుగల వృద్దురాలి నీ కుటుంబ కలహాలతో ఇంటినుండి గెంటివేయడం జరిగినట్లు సమాచారం తెలుసుకున్న తహాశీల్దార్ జక్కని నరేందర్ మరియు గిర్ధావర్ కె. రఘు వృద్దురాలి వారి ఇంటికి పోయి కుటుంబ సబ్యులతో మట్లాడి, కౌన్సిలింగ్ నిర్వహించి వృద్దురాలిని తిరిగి కుమారుని ఇంటిలోకి పంపించారు. మల్లి పునరావృతం కాకుండ చూడాలి అని సూచించారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
14 శనివారం 13 సెప్టెంబర్ 2025


# ప్రతి కార్యకర్త సంక్షేమానికి పార్టీ అండ

- సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అనారోగ్య బాధితులకు పంపిణీ చేసిన ఎమ్మెల్యే- గిత్త.జయసూర్య



**నేటి సాక్షి పాములపాడు(సెప్టెంబర్-12 :** పాములపాడు మండలంలోని ఇస్కాల గ్రామం, తెలుగుదేశం పార్టీకి మరియు ప్రజలకు మొల్లా మహమ్మద్ ఇషాక్ ఎంతో సేవ చేశారన్నారు. కష్టకాలంలో పార్టీ వెన్నంటి నడిచారని, అలాంటి వారు రోడ్డు ప్రమాదంలో ఆకాల మరణం వారి కుటుంబానికి తీరని లోటు అని నందికొట్కూరు నియోజకవర్గం ఎమ్మెల్యే గిత్త.జయసూర్య ఆవేదన వ్యక్తం చేశారు. మరణించిన టీడీపీ కార్యకర్త కుటుంబానికి సభ్యత్వ బీమా కింద, భార్య అయిన పర్విన్ కి, రూ.5 లక్షల రూపాయలు ఎమ్మెల్యే గిత్త జయసూర్య ఆర్థిక సహాయం అందించారు. దేశంలో ఏ పార్టీకి లేని కార్యకర్తల బలం తెలుగుదేశానికి ఉందని టీడీపీ స్పష్టం చేసిందన్నారు. కార్యకర్తల సంక్షేమానికి ఎప్పుడూ పెద్దపీట వేస్తున్నామని ఎమ్మెల్యే గిత్త.జయసూర్య తెలియజేశారు. ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే గిత్త.జయసూర్య. శుక్రవారం రోజు అనారోగ్య బాధితులు వాళ్ల యొక్క ఆసుపత్రి ఖర్చులకు గాను ఎంతో ఖర్చు చేసి నిస్సాహాయ స్థితిలో ఉండగా వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి చెక్కులు మంజూరవగా నందికొట్కూరు నియోజకవర్గంలో సీఎం రిలీఫ్ ఫండ్ 8 మంది లబ్ధిదారులకు అనగా తుమ్మలూరు గ్రామ మొల్ల హాజిరాబి కి 51,133 /-రూపాయలు, మిట్టకందాల గ్రామ కిరణ్ బాబు 59,105 /- రూపాయలు, మరియు భూలక్ష్మి కి 2,13,520/- రూపాయలు, మరియు సంజపోగు. రాముడు కి 51,018/- రూపాయలు, మద్దూరు గ్రామ జస్వంత్ రెడ్డి కి 21,962/- రూపాయలు, మరియు బోయ అనుష కి 1,0000/- రూపాయలు,అల్లూరు గ్రామ కొండూరు చిట్టమ్మ కి 29,548 /- రూపాయలు, ఇస్కాల గ్రామ లక్ష్మీదేవి కి 65,080 /- రూపాయలు, మొత్తం 4,50,233/- లక్షల రూపాయల చెక్కులను బాధితులకు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా బాధితులు సీఎం చంద్రబాబు నాయుడు కి ఎమ్మెల్యే గిత్తజయసూర్య కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నందికొట్కూరు మండల కన్వీనర్ & మార్కెట్ యార్డ్ డైరెక్టర్-మాంద్ర.సురేంద్ర నాథ్ రెడ్డి, ఎంపీడీవో- ఎన్. చంద్రశేఖర్, తహసిల్దార్- జి.సుభద్రమ్మ, ఎస్సై- కే.సురేష్ బాబు, మాంద్ర.శివానందరెడ్డి పిఏ- మద్దిలేటి, ఎమ్మెల్యే గవర్నమెంట్ పిఏ-రవీంద్ర, మిట్టకందాల గ్రామ మాజీ సర్పంచ్ & టిడిపి మండల నాయకుడు- జి.హరిప్రసాద్ యాదవ్, తుమ్మలూరు సర్పంచ్- వి.ప్రసాద్ రావు, మండల నాయకులు మద్దూరు తిమ్మారెడ్డి, తుమ్మలూరు జి.రామలిం గారెడ్డి, పాములపాడు సి.గోవిందు, జూటూరు నాయిని. మధు, నాయిని.ఉపేంద్ర, పూసల కృష్ణ, కృష్ణానగర్ ముడియాల.సుబ్బారెడ్డి, పాండు రంగారెడ్డి, లింగాల స్వాములు, భానుముక్కల బండ్లమూరి వెంకటేశ్వరరావు, ఇస్కాల ఏర్వ.నాగలక్ష్మి రెడ్డి, లింగస్వామి, తుమ్మలూరు వెంకటేశ్వర్ రెడ్డి, తదితర నాయకులు, కార్యకర్తలు, ప్రభుత్వ అధికారులు పాల్గొనడం జరిగింది.

# శ్రీ ఆంజనేయ స్వామి గుడి నిర్మాణానికి రూ 3 లక్షల విరాళం



**నేటి సాక్షి,నారాయణపేట, సెప్టెంబర్ 12 :** నారాయణపేట జిల్లాలోని మక్తల్ పట్టణంలో బీసీ కాలనీలో నిర్మాణం చేసే శ్రీ ఆంజనేయస్వామి గుడి నిర్మాణానికి సిల్వీ పాండుకు శుక్రవారం మూడు లక్షల రూపాయల నగదును చెల్లించి గుడి నిర్మాణానికి శ్రీకారం చేశారు శ్రీ పడమటి ఆంజనేయస్వామి దేవాలయంలో గుడి నిర్మాణ పై అఖిలపక్ష నాయకులు చర్చించి త్వరగా గుడి నిర్మాణం పూర్తి చేయుటకుఅందరుసహకరించాలని కోరారు ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు బి కొండయ్య లక్ష్మారెడ్డి పి నరసింహ గౌడ్ రాజులఆసిరెడ్డి మధుసూదన్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి రంజిత్ రెడ్డి నీలప్ప చిన్న హనుమంతు కావలి వెంకటేశ్ సత్యనారాయణ గౌడ్ వల్లంపల్లిలక్ష్మన్ జుట్లశంకరు అంబదాస్ మిఠాయి రమేష్ కథలప్ప తదితరులు పాల్గొన్నారు.

# వైష్ణవీ దేవి ఆలయం లో ప్రత్యేక పూజలు



**నేటి సాక్షి చౌడేపల్లి సెప్టెంబర్ 12 :** మండలం లోని పుదిపట్లలో వెలసివున్న వైష్ణవీ దేవి ఆలయం లో ప్రత్యేక పూజలు ,అభిషేకాలు నిర్వహించారు. అర్చకులు శ్రావణి ఉదయాన్నే ఆలయం లోని ఆంజనేయ స్వామి వారిని,వైష్ణవి దేవి అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి పంచామృతాభిషేకాలు చేశారు. అశేష సంఖ్య లో భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. ఆమ్మవారిని దర్శించుకున్న భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమం లో ఆలమ నిర్మాణ దాత వినోద్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు

# స్పీడ్ బ్రేకర్ పై స్పీడు పెంచిన ఘనుడు



**నేటి సాక్షిన్యూస్ చౌడేపల్లి సెప్టెంబర్ 12 :** మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం బోయకొండ గంగమ్మ దేవస్థానం కు శుక్రవారం చిత్తూరు జిల్లా ఐరాల మండలం జంగాలపల్లి నుండి భక్తులు వివిధ వాహనాల్లో వచ్చారు. అమ్మవారి దర్శనం చేసుకున్న అనంతరం తిరుగు ప్రయాణంలో కుమార్ అనే వ్యక్తి కొలింపల్లి క్రాస్ వద్దగల స్పీడ్ బ్రేకర్ పై ద్విచక్ర వాహనం అదుపుతప్పి బోల్తా కొట్టిన సంఘటనలో కుమార్ అనే వ్యక్తి గాయాల పాలుఅయ్యాడు. ప్రత్యక్ష సాక్షుల కథనం మేరకు అతివేగంగా ర్యాష్ డ్రైవింగ్ చేస్తూ, పాదచాలను భయభ్రాంతులకు గురి చేస్తూ ద్విచక్ర వాహనం నడిపాడని వారు తెలియజేశారు. అందరూ చూస్తుండగానే స్పీడ్ బ్రేకర్ పైన స్పీడ్ గా వెళ్ళి బోల్తా పడ్డాడని వారు తెలియజేశారు. ఇది గమనించిన స్థానికులు వెంటనే అతని బంధువులకు సమాచారం అందించి అతనిని చౌడేపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రాథమిక చికిత్స అనంతరం అతనిని చిత్తూరు ఆసుపత్రికి తరలించారు.

# పోషణ మాసం కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

అర్బన్ సిడిపిఓ మమత



**నేటిసాక్షి, మిర్యాలగూడ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళ అభివృద్ధి శాఖ మరియు చైల్డ్ వెల్ఫేర్ విభాగం ఆధ్వర్యంలో ఈనెల 17వ తేదీ నుంచి అక్టోబర్ 16వ తేదీ వరకు నిర్వహిస్తున్న పోషణ మాసం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అర్బన్ సిడిపిఓ మమత అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, సెప్టెంబర్ 17వ తేదీ నుంచి అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారుల, బాలింతలకు, గర్భిణీలు తీసుకునే ఆహారం, మరియు వివిధ కార్యక్రమాలను అంగన్వాడీ కేంద్రాల్లో అక్టోబర్ 16వ తేదీ వరకు క్రమం తప్పకుండా నిర్వహించాలని గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

# సద్దుల బతుకమ్మ, దసరా పండగలు ఘనంగా నిర్వహించాలి



- వర్షాలపై తగు జాగ్రత్తలు తీసుకోవాలి, నష్టాన్ని అంచనా వేయాలి
- పట్టణంలో కోతుల బెడద నివారణకు చర్యలు చేపట్టాలి
- అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపు నిష్పక్షపాతంగా జరగాలి
- అధికారుల రివ్యూ మీటింగ్ లో

హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

**నేటి సాక్షి హుజురాబాద్ :** రాబోయే సద్దుల బతుకమ్మ, దసరా ఉత్సవాలను హుజురాబాద్ పట్టణంలో ఘనంగా నిర్వహించాలని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మున్సిపల్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం హుజురాబాద్ లోని మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన రివ్యూ మీటింగ్ లో ఆయన మాట్లాడుతూ, తెలంగాణ ఆడపడుచులకు పూల పండగ అయిన సద్దుల బతుకమ్మ నాడు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు దగ్గర ఉండి పనులను పర్యవేక్షించి పండుగ ఘనంగా జరిగేలా చూడాలని అన్నారు. బతుకమ్మ కేంద్రాల వద్ద మహిళలు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. కనీ విని ఎరుగని రీతిలో దసరా పండుగ నిర్వహించాలని అన్నారు. అలాగే పేద ప్రజలకు ఇందిరమ్మ ఇండ్లను కేటాయించాలని, అర్హులైన వారందరికీ నిష్పక్షపాతంగా కేటాయింపులు జరగాలని అన్నారు. హుజురాబాద్ లో విపరీతంగా కోతుల బెడద ఉందని, గతంలో కోతుల వల్ల చాలామంది ఇబ్బందులకు గురైన సంఘటనలతో పాటు ఒక వ్యక్తి మరణించిన విషయాన్ని కూడా గుర్తు చేశారు. కోతుల బెడదను నివారించేందుకు వెంటనే చర్యలు చేపట్టాలని అన్నారు. గురువారం రాత్రి కురిసిన వర్షాలతో జరిగిన విపత్తులో ఆస్తి నష్టాన్ని అంచనా వేయాలని అధికారులను సూచించారు. వర్షాల వల్ల ఇబ్బందులను ఎదుర్కొన్న కుటుంబాల వివరాలు సేకరించి ప్రభుత్వానికి నివేదిక ఇవ్వాలన్నారు. మళ్ళీ వర్షాలు పడే అవకాశం ఉ ందని, అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎలాంటి ప్రకృతి విపత్తునైనా ఎదుర్కొనేలా కార్యాచరణ రూపొందించాలని , లోతట్టు ప్రాంతాలలో అధికారులు నిత్యం పర్యవేక్షణ జరపాలని అన్నారు. వర్షాలపై ఎప్పటికప్పుడు తనకు సమాచారం అందించాలని అన్నారు. ప్రజలకు ఎలాంటి హాని కలగకుండా చూసుకోవాల్సిన బాధ్యత అధికారులదేనని అన్నారు. రివ్యూ మీటింగ్ లో మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య తో పాటు అధికారులు పాల్గొన్నారు.

# శానిటేషన్ చేపట్టాలి అని ఎమ్మెల్యే కు వినతి

- వినతి పత్రం అందజేసిన మాల మహానాడు. జిల్లా కార్యదర్శి, కలబండి. అంకన్న



**నేటిసాక్షి పాములపాడు సెప్టెంబర్ 12 :** పాములపాడు మండలంలో విష జ్వరాల బారిన పడి ప్రజలు అనారోగ్యాలకు గురై ప్రభుత్వ వైద్యాశాలలో అనేక మంది చికిత్స తీసుకుంటున్నారని, ఈరోజు సర్వ సభ్య సమావేశంలో , ముఖ్య అతిథిగా పాల్గొన్న నందికొట్కూరు ఎమ్మెల్యే. గిత్త.జయసూర్య వారి దృష్టికి మాలమహానాడు జిల్లా కార్యదర్శి కలబండి. అంకన్న వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అధికారులు ప్రతి గ్రామంలో ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి విష జ్వరాలు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలని, గతంలోనే మండలంలో కలుషితనీరుతో అధికారుల నిర్లక్ష్యం వల్ల చనిపోయారని అధికారులు మరొకసారి అలాంటి తప్పిదాలు లేకుండా చూడాలని పంచాయతీ అధికారులు కార్యాలయాలను వీడి గ్రామాల్లో పర్యటించాలని పారిశుద్ధ్యలోపం లేకుండా బ్లీచింగ్ పౌడర్ చల్లాలని జాతీయ మాల మహానాడు జిల్లా కార్యదర్శి కలబండి.అంకన్న, .. ఎమ్మెల్యే కి వివరించడం జరిగింది. సమస్యల గురించి అంకన్న మాట్లాడుతూ పాములపాడు మండలం లోని చాలా గ్రామాల్లో పారిశుధ్యం క్లోరినేషన్ లేకపోవడంతో రోడ్లు బురద మయంతో దోమల బారిన పడి టైఫాయిడ్ డెంగ్యూ,మలేరియా తదితర విష జ్వరాల బారిన పడి వైద్యశాలలో వందల మంది చికిత్స తీసుకుంటున్నారని తక్షణమే వైద్యశాఖ అధికారులు ప్రతి గ్రామంలో ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. మండల అభివృద్ధి అధికారితో పాటు పంచాయతీ కార్యదర్శులు గ్రామాల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లడం లేదని రోడ్లు బుధమయంతో ఉన్నాయని నీరు కలుషితమయ్యే ప్రమాదముందని ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవడంలో విఫలం చెందుతున్నారని ,కలబండి అంకన్న విమర్శించారు. అధికారులు ను అప్రమత్తం చేసి . ప్రజలకు ఏదైనా జరుగుతే అధికారులే బాధ్యత వహించాలని పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని వారు హెచ్చరించారు.

# వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించిన ప్రణవ్



**నేటి సాక్షి హుజురాబాద్ :** గురువారం రాత్రి కురిసిన భారీ వర్షానికి హుజురాబాద్ పట్టణంలోని పలు కాలనీల్లో వరద చుట్టుము ట్టిందని, దానికి తగ్గట్టుగా శాశ్వత పరిష్కారానికి కృషి చేస్తామని, త్వరలోనే హుజురాబాద్ నాలాలపై మాస్టర్ ప్లాన్ తయారుచేసి పరిష్కారానికి కృషి చేస్తామని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ అన్నారు. శుక్రవారం ఉదయం నుండే గాంధీ నగర్,బుడగ జంగాల కాలనీ,మామిండ్ల వాడ,గ్యాస్ గోదాం ప్రాంతాల్లో మున్సిపల్ కమిషనర్, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులతో ఆయన పర్యటించారు. ప్రాంతాల్లో పర్యటిస్తున్న క్రమంలో పలువురు వార్డుల్లో నెలకొన్న సమస్యలను దృష్టికి తీసుకురాగా,వాటిని అధికారులతో చర్చించి పరిష్కారానికి కృషి చేస్తానని,వరద సమస్యపై శాశ్వత పరిష్కారానికి ప్రణాళికలను సిద్ధం చేసేలా కలెక్టర్ తో మాట్లాడుతామని అన్నారు. గురువారం రాత్రి నుండే అధికారులకు సూచనలు చేశామని,ముందస్తు చర్యలో భాగంగా ఓ ఫంక్షన్ హాల్ లో లోతట్టు ప్రాంతాలవారిని తరలించే విధంగా సమాయత్తం చేసేలా అధికారులను,కాంగ్రెస్ పార్టీ నాయకులను కోరామని అన్నారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ కమిషనర్ సమ్మయ్య,అధికారులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
శనివారం
13 సెప్టెంబర్2025


# కేజీబీ స్కూల్, ఏపీ మోడల్ స్కూల్ లకు సీసీ రోడ్డు నిర్మించాలి

- ఎమ్మెల్యే కు వినతి పత్రం సమర్పించిన ఎస్సీ ఎస్టీ, కమిటి మెంబర్. లింగాల నాగరాజు.



**నేటి సాక్షి:పాములపాడు సెప్టెంబర్ 12:** మండల కేంద్రమైన పాములపాడు లోని, కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయానికి, ఏపీ మోడల్ స్కూల్ కళాశాలలకు మిట్టకందాల రోడ్డు నుండి సీసీ రోడ్డు నిర్మించాలని కోరుతూ డివిఎంసి మెంబర్ లింగాల.నాగరాజు పాము లపాడు ఎంపీడీవో ఆఫీస్ లో జరిగిన పీజిఆర్ఎస్ లో నందికొట్కూరు శాసనసభ్యులు గిత్త.జయసూర్య కి వినతి పత్రం సమరించడం జరిగింది.ఈ సందర్భంగా డివిఎంసి మెంబర్- లింగాల.నాగరాజు మాట్లాడుతూ గత 12 సంవత్సరాల క్రితం కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయం, ఏపీ మోడల్ స్కూలు ఏర్పాటు చేసినందున పాఠశాలలు బాగా డెవలప్మెంట్ అయి వందల మంది విద్యార్థి విద్యార్థినీలు చదువులో రాణిస్తున్నారని అలాంటి పిల్లలకు మిట్టకందాల రోడ్డు నుంచి మోడల్ స్కూల్ వరకు పోవాలంటే పిల్లలు నరకయాతన పడుతున్నారని కొన్ని కొన్ని సందర్భాలలో పిల్లలు కిందపడి ప్రమాదాలకు గురవుతున్నారని ఆయన అన్నారు. గత ప్రభుత్వంలో ప్రభుత్వ పాలకుల నిర్లక్ష్యం చేయడం వల్ల పిల్లలకు ఈ దుస్థితి దాపురిచిందని ఇప్పుడు ఉన్నటువంటి తెలుగుదేశం ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు తెస్తూ, చదువుకు ఎంతో ప్రాధాన్య ఇస్తుందని కాబట్టి పిల్లలకు ఇబ్బంది కలగకుండా కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయం మొదలుకొని ఏపీ మోడల్ స్కూల్ వరకు సిసి రోడ్డు నిర్మించి పిల్లలను ప్రమాదలను నుండి కాపాడాలని కోరారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా పనిచేయండి




**మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్.**

**నేటి సాక్షి వికారాబాద్:** వికారాబాద్ పట్టణం లో నీ ఎన్నెపల్లి లో బీ ఆర్ ఎస్ భవన్ (బీ ఆర్ ఎస్ పార్టీ జిల్లా కార్యాలయం) లో నిర్వహించిన వికారాబాద్ మండల బీ ఆర్ ఎస్ పార్టీ ఎస్ సి సెల్ అధ్యక్షులు సభ్యుల సమావేశంలో పాల్గొన్న వికారాబాద్ జిల్లా బీ ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రణాళికాబద్ధంగా, సమన్వయంతో పని చేసి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లోబీ ఆర్ ఎస్ పార్టీ జెండా ఎగురవేయాలని దిశా నిర్దేశం చెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమంలో వికారాబాద్ మండల బీ ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు మహిపాల్ రెడ్డి, కార్యనిర్వాహక అధ్యక్షులు ,పడిగళ్ళ అశోక్ జనరల్ సెక్రెటరీ శివకుమార్ మైనార్టీ విభాగం అధ్యక్షులు గయాజ్ ఎస్ సి సెల్ విభాగం అధ్యక్షులు శ్రీనివాస్, సోషల్ మీడియా అధ్యక్షులు అనిల్ నాయకులు మల్లికార్జున్ మండలంలోని గ్రామాల ఎస్ సి సెల్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# పీ4లో మరింత మంది భాగస్వాములు కావాలి

- 205 మంది విద్యార్థులకు ఉచిత సైకిళ్లు పంపిణీ
- ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్




**నేటి సాక్షి,బాపట్ల జిల్లా ప్రతినిధి (అద్దంకి) :** రానున్న సంక్రాంతి పండుగ నాటికి అద్దంకి నియోజకవర్గంలోని ప్రతీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఉచితంగా సైకిళ్లు అందజేస్తామని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. శుక్రవారం నాడు బాపట్ల జిల్లా జే. పంగలూరు మండలంలోని బూదవాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులకు 205 సైకిళ్లను ఉచితంగా మంత్రి గొట్టిపాటి అందించారు. మేఘా కంపెనీతో పాటు నెదర్లాండ్స్ కు చెందిన మోర్ ఫౌండేషన్ సీఎస్ఆర్ నిధులతో పీ4 పథకంలో భాగంగా ఈ సైకిళ్లను విద్యార్థులకు ఉచితంగా అందించామని మంత్రి పేర్కొన్నారు. పారిశ్రామికవేత్తలు, వ్యాపారస్తులతో పాటు అవకాశం ఉన్నవారందరూ పీ4 కార్యక్రమంలో భాగస్వాములు కావాలని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ పిలుపునిచ్చారు. సైకిళ్ల పంపిణీ అనంతరం పాఠశాల విద్యార్థులతో మంత్రి గొట్టిపాటి మాట్లాడారు. పాఠశాలలో సౌకర్యాలు ఎలా ఉన్నాయని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి మాట్లాడుతూ.. అద్దంకి నియోజకవర్గ పరిధిలోని 6 నుంచి 10వ తరగతి విద్యార్థినీ, విద్యార్థులందరికీ వచ్చే సంక్రాంతి నాటికి ఉచితంగా సైకిళ్లను అందిస్తామని హామీ ఇచ్చారు. ఇప్పటికే కొన్ని మండలాల్లోని పాఠశాలల్లో సైకిళ్ల పంపిణీని పూర్తి చేశామని, మిగిలిన వారికి కూడా రాబోయే నాలుగు నెలల్లో ఉచితంగా సైకిళ్లను అందిస్తామని తెలిపారు. మంత్రి లోకేష్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నాణ్యమైన యూనిఫార్మ్ లు, పుస్తకాలు అందించామన్నారు. విద్యార్థుల మధ్యాహ్న భోజన విషయంలోనూ ప్రత్యేక శ్రద్ధ తీసుకునే విధంగా చర్యలు తీసుకున్నామని తెలిపారు. విద్యార్థులు ఎవరూ సరైన రవాణ సౌకర్యాలు లేక చదువుకు దూరం కాకూడదనే అందరికీ సైకిళ్లను ఉచితంగా అందిస్తున్నామని ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి వెల్లడించారు. సైకిళ్లపై పాఠశాలలకు వచ్చేప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని, తల్లిదండ్రులు కూడా పిల్లలకు ప్రయాణ జాగ్రత్తలు చెప్పాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, పార్టీ నాయకులు ,విద్యార్థులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి నారా లోకేష్ బాబు అభినందనీయం

- నేపాల్ లో చిక్కుకున్న వారిని కాపాడటంలో లోకేష్ బాబు సూపర్
- చీరాల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి మద్దులూరి మహేంద్రనాథ్



**నేటి సాక్షి, బాపట్ల జిల్లా ప్రతినిధి :** నేపాల్ లో చిక్కుకున్న ఆంధ్రప్రదేశ్ ప్రజలను సురక్షితంగా ఆంధ్రప్రదేశ్ కు తీసుకొచ్చేందుకు ప్రత్యేకంగా చొరవ చూపించిన ప్రత్యేక విమానం ఏర్పాటు చేసి తీసుకురావడం శుభ పరిమాణం. ఇందుకు ప్రత్యేకంగా చొరవ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు అభినందనీయమని చీరాల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి మద్దూరి మహేంద్రనాథ్ అన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న సూపర్ సిక్స్ సభకు కూడా పోకుండా రాష్ట్ర ప్రజలు కాపాడే సురక్షకంగా తీసుకురావడమే లక్ష్యంగా తీసుకొని అమరావతిలోనే ఉండి స్వయంగా రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి పర్యవేక్షించారు.నేపాల్ లో చిక్కుకున్న 215 మంది తెలుగు వారిని క్షేమంగా ప్రత్యేక విమానాల్లో స్వస్థలాలకు తీసుకురావడంలో కీలకపాత్ర పోషించారు .అరచేతిలో ప్రాణాలు పెట్టుకుని నేపాల్ లో జరుగుతున్న హింసాకాండతో నలిగిపోతున్న సమయంలో వారిని కాపాడేందుకు ఆయన చూపిన చొరవ ప్రజలందరికీ గుర్తుండిపోతుంది.రాష్ట్ర ప్రజలందరి తరపున నారా లోకేష్ బాబుకు అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కౌతరపు జనార్ధన్ ,చీరాల మండల అధ్యక్షులు గంజి పురుషోత్తం,చీరాల మున్సిపల్ చైర్మన్ మించాలా సాంబశివరావు, జంగిలి రాముడు, శివ నాగమల్లేశ్వరి,పిక్కి నారాయణ, గాయత్రి మరియు తదితరులు పాల్గొన్నారు.

# బొడ్డెమ్మ... తెలంగాణ సాంప్రదాయానికి ప్రాణం



**నేటి సాక్షి, నల్లబెల్లి ప్రతినిధి సెప్టెంబర్ 12:** తెలంగాణ ప్రాంతానికే తలమానికంగా బాసిల్లుతూ యావత్ ప్రపంచం దృష్టిని ఆకర్షిస్తున్న సాంస్కృతిక పర్వం బతుకమ్మ. ఆ బతుకమ్మ పర్వానికి కచ్చితంగా తొమ్మిది రోజుల ముందు గ్రామీణ ప్రాంతాల్లో ప్రారంభమయ్యే వేడుకే బొడ్డెమ్మల పర్వం. నల్లబెల్లి మండల కేంద్రంలో శుక్రవారం సాయంత్రం మహాత్మా గాంధీ రోడ్డు హరిత యూత్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలు పండుగగా బొడ్డెమ్మ వేడుకలు అంగరంగ వైభవంగా మొదటిరోజు గౌరమ్మని ప్రతిష్టించి చుట్టూ మహిళలలు కోలాట బృందాలతో ఆటపాటలతో చిన్న,పెద్ద అందరు కలిసి గౌరమ్మ కు పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. పంటలు సమృద్ధిగా పండాలని ప్రజలు సుఖసంతోషాలతో ఆరోగ్యంగా ఉండాలని మహిళలు గౌరమ్మను వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో పిట్టల సుజాత, పిట్టల సంధ్య,ముత్యాల మౌనిక, వైనాల స్వప్న, పిట్టల సరోజన, ముత్యాల రామ, కర్ణ కంటి రోజు, లావణ్య కాలనీ మహిళలు పాల్గొన్నారు.

# మల్లేశ్వరమ్మ పార్థివదేహానికి నివాళులర్పించిన : మాజీ ఎమ్మెల్యే



**నేటిసాక్షి, మిర్యాలగూడ :** మున్సిపాలిటీ మాజీ చైర్మన్ తిరునగరు భార్గవ్ తల్లి తిరునగరు మల్లేశ్వరమ్మ రెండు రోజుల క్రితం స్వర్గస్తులైనారు. వారి కుటుంబ సభ్యులు అమెరికా దేశంలో ఉండటం మూలాన వారి పార్థివ దేహం నార్కెట్పల్ పల్లిలో కామినేని హాస్పటల్ మార్చురీలో భద్రపరిచి శుక్రవారం వారి అంత్యక్రియలు షాబునగర్ లో వారి స్వగృహం నుండి ప్రారంభమైంది. ఈ సందర్భంగా మిర్యాలగూడ మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్ రావు షాబునగర్ లోని వారి స్వగృహమునకు చేరుకొని, వారి పార్థివ దేహాన్ని సందర్శించి, పూల మాలలు వేసి, ఘనవాళులర్పించారు. మల్లేశ్వరమ్మ మృతి పట్ల ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. అనంతరం ఆమె అంతిమయాత్రలో పాల్గొన్నారు. వారి వెంట ఎడవెల్లి శ్రీనివాస రెడ్డి, అన్నభీమోజు నాగార్జున చారి, ఎండి. మాగ్దూంపాష, తిరందాస్ విష్ణు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు, మరియు మల్లేశ్వరమ్మ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# తులసి కుమారి నియామకం హర్షణీయం

**రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు**



**నేటి సాక్షి, బాపట్ల జిల్లా (బాపట్ల టౌన్) :** బాపట్ల లో సుప్రసిద్ధ తూర్పు సత్రం చైర్మన్ గా మహిళా నాయకురాలు గుంటుపల్లి తులసి కుమారి ని బాపట్ల శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు నియమించటం హర్షించదగిన విషయం అని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు పేర్కొన్నారు. శనివారం బాపట్లలోని అన్నం సతీష్ ప్రభాకర్ కాపు కల్యాణ మండపంలో శాసన సభ్యులువేగేశన నరేంద్ర వర్మ రాజు సమక్షంలో సీనియర్ కాపు నాయకులు విన్నకోట సురేష్ సహాయ సహకారాలతో జరిగిన తూర్పు సత్రం పాలక మండలి ప్రమాణ స్వీకార మహెూత్సవంలో పాల్గొని చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన గుంటుపల్లి తులసి కుమారి కి మాజీ సైనిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు శుభా కాంక్షలు తెలియజేశారు.కార్యక్రమంలో ఉమ్మడి గుంటూరు జిల్లా జనసేన అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు, సీనియర్ నాయకులు గుంటూరు మార్కెట్ కమిటీ చైర్మన్ ఉగ్గిరాల సీతారామయ్య, బాపట్ల జనసేన ఇన్చార్జి శ్రీమన్నారాయణ, టీడీపీ పట్టణ పార్టీ అధ్యక్షులు గోలపల శ్రీనివాసరావు, బాపట్ల అసోసియేషన్ మాజీ సైనిక సంఘం అధ్యక్షులు పుట్టా ఆదిశేషా రెడ్డి, సీనియర్ మాజీ సైనికులు తాడివాక రుక్మధర రావు, అబ్దుల్ రజాక్, డి వెంకటేశ్వర్లు, పసుపులేటి ప్రసాద్ మొదలగు వారు పాల్గొన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..



# కారులో వెంబడించి కారం చల్లి 40 లక్షల దోపిడీ



- నేరస్థుల కారు కొత్తపల్లి వద్ద బోల్తా - డబ్బులతో పరారైయ్యారు

**నేటి సాక్షి ప్రతినిధి ప్రతినిధి( సుధాకర్ గౌడ్ ముదేలి ) శంకర్పల్లి న్యూస్ :** శంకర్ పల్లి:హైదరాబాద్‌కు చెందిన వ్యాపారి రాకేష్ అగర్వాల్‌కు చెందిన 40 లక్షల రూపాయలు శుక్రవారం మధ్యాహ్నం దుండగులు దోపిడీకి గురయ్యాయని శంకర్పల్లి సీఐ శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. వ్యాపార లావాదేవీల కోసం వికారాబాద్ వెళ్ళిన సాయిబాబా, మణి అనే ఉద్యోగులు మధ్యాహ్నం 12:30 నుండి 1 గంట మధ్య డబ్బులు తీసుకుని కారులో తిరుగు ప్రయాణం అయ్యారు. శంకర్‌పల్లి మండలం హుస్సేన్‌పూర్ గ్రామ శివారులో ముందుగా ప్లాన్ చేసిన దుండగులు షిఫ్ట్ డిజైర్ కారులో వెంబడించి బాధితుల వాహనాన్ని అడ్డగట్టారు. మాస్కులు ధరించిన ముగ్గురు నేరస్థులు డ్రైవర్ కళ్లలో కారం చల్లి, వెనుక సీటులో కూర్చున్న సాయిబాబాపై రాయితో దాడి చేశారు. డ్రైవర్‌ను కూడా గాయపరచి, 40 లక్షల రూపాయలున్న బ్యాగ్‌ను దోచుకున్నారు. తరువాత పారిపోతున్న క్రమంలో కొత్తపల్లి గ్రామ శివారులో దుండగుల వాహనం అదుపుతప్పి కల్వర్ట్‌ను ఢీకొని బోల్తా పడింది. వెంటనే నేరస్థులు వాహనాన్ని అక్కడే వదిలి డబ్బులతో పరారయ్యారు. శబ్దం విన్న గ్రామస్తులు అక్కడికి చేరుకొని పోలీసులకు సమాచారం ఇచ్చారు. రాజేంద్రనగర్ డిసిపి శ్రీనివాస్ ఆధ్వర్యంలో శంకర్‌పల్లి పోలీసులు, నార్సింగ్ ఏసిపి రమణ గౌడ్ సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. క్లూస్ టీమ్, ఫింగర్ ప్రింట్స్, డాగ్ స్క్వాడ్ సహాయంతో ఆధారాలను సేకరించారు. వాహనంలో దుండగులకు చెందిన కొన్ని వస్తువులు, కొంత నగదు లభించగా వాటిని సీజ్ చేశారు. సిసిఎస్, %టూ% బృందాలతో కలిసి నేరస్థుల కోసం 4 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని శంకర్‌పల్లి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. నిందితులు వికారాబాద్ నుంచే బాధితులను వెంబడించినట్లు ప్రాథమిక విచారణలో తేలిందని వెల్లడించారు.

# గ్రూప్-1 పరీక్షను తిరిగి నిర్వహించాలి

- గ్రూప్-1 పరీక్షను తిరిగి నిర్వహించాలని, జాబ్ కేలండర్ ను ప్రకటించి ఉద్యోగ నోటిఫికేషన్లను ఇవ్వాలని డిమాండ్




**నేటి సాక్షి ప్రతినిధి( సుధాకర్ గౌడ్ ముదేలి ) చేవెళ్ల న్యూస్ :** చేవెళ్ల - బీజాపూర్ ప్రధాన రహదారిపై ఆందోళనకు దిగిన బీఆర్ఎస్వీ నాయకులు మరియు కార్యకర్తలు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. హైకోర్టు తీర్పు మేరకు గ్రూప్-1 పరీక్ష రద్దు చేసి మళ్లీ పరీక్ష నిర్వహించాలని డిమాండ్ చేశారు. టీజీపీఎస్సీ వైఫల్యం కారణంగా గ్రూప్-1 అభ్యర్థులు తీవ్ర అన్యాయానికి గురయ్యారని, పరీక్ష నిర్వహణలో అనేక అక్రమాలు చోటుచేసుకున్నందున హైకోర్టు సిట్టింగ్ జడ్జి ఆధ్వర్యంలో విచారణ జరపాలని, తెలుగు మీడియం విద్యార్థులకు పేపర్ వాల్యుయేషన్లో తీవ్ర అన్యాయం జరిగిందని, అందువల్ల ప్రస్తుత నోటిఫికేషన్‌ను రద్దు చేయాలని కోరారు. అలాగే, తప్పు చేసిన అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్పష్టంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు పెద్దోళ్ల ప్రభాకర్, జనరల్ సెక్రటరీ నరేందర్ రెడ్డి, దండు సతీశ్ రాఘవేందర్,రవికుమార్, పృధ్వీరాజ్, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు

# మెరుగైన విద్య, వైద్యం అందించడమే కూటమి లక్ష్యం

- లబ్ధిదారులు 218 మందికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ
- కొత్త హెల్త్ ఇన్సూరెన్స్ పాలసీ రాష్ట్ర చరిత్రలో మైలురాయి



**నేటి సాక్షి, బాపట్ల జిల్లా (అద్దంకి) :** అందరికీ మెరుగైన విద్య, వైద్యం అందించడమే కూటమి లక్ష్యం అని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. అద్దంకి పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. 218 మంది లబ్ధిదారులకు రూ. 1,18,43,916 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. వీటితో పాటు తొమ్మిది లక్షల రూపాయిల విలువైన (ఎల్ఓసీ) లెటర్ ఆఫ్ క్రెడిట్లను ఐదుగురు లబ్ధిదారులకు అందించారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి మాట్లాడుతూ ప్రజారోగ్యంపై కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి కేంద్రీకరించిందని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ప్రవేశపెడుతున్న కొత్త హెల్త్ ఇన్సూరెన్స్ పాలసీ విధానం రాష్ట్ర చరిత్రలో మైలురాయిగా నిలిచిపోతుందని స్పష్టం చేశారు. రాష్ట్రంలోని ఎక్కువ మంది పేదలకు మరింత మెరుగైన వైద్య సేవలను అందించాలనే లక్ష్యంతోనే కొత్త హెల్త్ పాలసీని ప్రభుత్వం తీసుకొస్తుందన్నారు. గత వైసీపీ ప్రభుత్వ అరాచకాలతో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అస్తవ్యస్థమయినా., ప్రజా సంక్షేమం కోసమే సూపర్ 6 పథకాలను పూర్తి స్థాయిలో అమలు చేస్తున్నామని ఈ సందర్భంగా మంత్రి వివరించారు. అనంతరం ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. వారి సమస్యలను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు మంత్రి గొట్టిపాటి ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు..

# జయకేతనం ఎగురవేసిన "టిఆర్ఎస్ కెవి" ప్యానల్




**నేటిసాక్షి, మిర్యాలగూడ :** నియోజకవర్గ పరిధిలోని మాడుగులపల్లి మండలం కుక్కడం వద్ద గల విశాఖ ఇండస్ట్రీస్ సంస్థలో విశాఖ ఇండస్ట్రీస్ ఎంప్లాయిస్ యూనియన్ ఎన్నికలలో భాగంగా టిఆర్ఎస్ కెవి(బీఆర్టియూ) మరియు ఐఎన్ టి యూ సి అనుబంధంగా ఏర్పడి ఈ ఎన్నికలలో పోటీ చేసి మొత్తం 70 ఓట్లకు గాను, 43 ఓట్లతో కూటమి ప్యానెల్ విజయకేతనం ఎగరవేశారు. కేవలం 27 ఓట్లకే సిఐటియు పరిమితమై ఓటమి చెందారు. ఈ సందర్భంగా మిర్యాలగూడ మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్ రావు, తన కార్యాలయం వద్ద, గెలిచి వచ్చిన కూటమి ప్యానెల్ సభ్యులను ఘనంగా శాలువాతో సత్కరించి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పాలుట్ల బాబయ్య, ఐఎన్టీయూసీ నియోజకవర్గ అధ్యక్షులు సామ వెంకన్న, సభ్యులు మేడి సుందర్, ఎన్ వేణు, ఎన్ నాగయ్య, ఎస్ వెంకన్న, వై శేఖర్, పి.శ్రీనివాస్, రామ లింగయ్య, మల్లేష్, విజయ్, కందుల శ్రీనివాస్, ఎన్ హరిబాబు, బాలు నాయక్, భాస్కర్, నల్లగొండ శ్రీను ఆఫ్జల్, కోటేష్, పరమేష్, కిరణ్ రెడ్డి, ఎస్ శేఖర్ విక్రమ్, పి.రమేష్, కృష్ణారెడ్డి, సైదా నాయక్, నాగయ్య, శేఖర్ రెడ్డి, సందీప్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# మల్లేశ్వరమ్మ పార్థివ దేహానికి నివాళులు

**నివాళులర్పించిన మాజీ సిఎల్పీ నేత కుందూరు జానారెడ్డి, ఎమ్మెల్యే బిఎల్ఆర్, ఎమ్మెల్సీ శంకర్ నాయక్**



**నేటిసాక్షి, మిర్యాలగూడ :** మిర్యాలగూడ మాజీ మున్సిపల్ చైర్మన్ తిరునగర్ భార్గవ్ తల్లి తిరునగరు మల్లేశ్వరమ్మ వృద్ధాప్యంతో మృతి చెందారు. శుక్రవారం పట్టణంలోని షాబునగర్ లోని వారి స్వగృహం నుండి అంత్యక్రియలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి, మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్, రాష్ట్ర నాయకులు స్కైలాబ్ నాయక్ లు, వారి పార్థివ దేహాన్ని సందర్శించి, పూలమాలలు వేసి, ఘన నివాళులర్పించారు. అనంతరం మల్లేశ్వరమ్మ మృతి పట్ల, వారు ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. వారి వెంట కాంగ్రెస్ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కుటుంబ సభ్యులు, టిఎన్ బి ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్ట్ సాంబశివరావు పై పెట్టిన అక్రమ కేసును ఎత్తివేయాలి

**టియూడబ్ల్యుజే**

**నేటిసాక్షి, నల్లగొండ :** ఖమ్మం జిల్లా కొనిజర్లలో యూరియా కోసం రైతులు పడుతున్న బాధను టి.వి ద్వారా ఈ సమాజానికి తెలియజేసే ప్రయత్నం చేసిన టి-న్యూస్ ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రతినిధి సాంబశివరావు పై పోలీసులు అక్రమ కేసు నమోదు చేయడాన్ని టియూడబ్ల్యుజే రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. రైతుల సమస్యను తెలియచేసే ప్రయత్నం చేయడమే జర్నలిస్ట్ సాంబశివరావు చేసిన నేరమా అని ప్రశ్నించింది. రిపోర్టర్ గా తన బాధ్యతను తాను నిర్వహిస్తుంటే పోలీసులే అతన్ని అడ్డుకొని, పైగా అయనపైనే కేసులు పెట్టడం శోచనీయం. కాంగ్రెస్ ప్రభుత్వంలో జర్నలిస్టులపై అక్రమ కేసులు పెట్టడం పెరిగిపోతున్నాయి. జర్నలిస్టులపై నాన్ బెయిలబుల్ కేసు నమోదు చేయడం మీడియా స్వేచ్ఛను హరించడమేనని, ఇలాంటి అక్రమ కేసులను ప్రజాస్వామికవాదులు సైతం ముక్త కంఠంతో ఖండించాలని టియూడబ్ల్యుజే రాష్ట్ర అధ్యక్షులు అల్లం నారాయణ, ప్రధాన కార్యద ర్శి ఆస్కాని మారుతీ సాగర్, టెంజు రాష్ట్ర అధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎ.రమణ కుమార్, నల్లగొండ జిల్లా అధ్యక్ష కార్యద ర్శులు గుండగోని జయశంకర్, వీర స్వామి, శివప్రసాద్ లు కోరారు. పో లీసు లు టి- న్యూస్ ఖమ్మం జిల్లా ప్రతి నిధి సాంబశివ రావు పై పెట్టిన అక్ర మ కేసులను వెంటనే ఎత్తివే యాలని గురువారం ఒక ప్రకటలో డిమాండ్ చేశారు.

# అన్ని మండలాలకు యూరియాను సమానంగా అందించాలి.

**సోసైటీ చైర్మన్ కన్నయ్య గారి హరికృష్ణ రెడ్డి**



**నేటి సాక్షి తొగుట సెప్టెంబర్ 12 :** మండలంలోని సోసైటీ కార్యాలయం లో పంపిణి చేస్తున్న యూరియా రికార్డులు,వివరాలను సోసైటీ చైర్మన్ కన్నయ్య గారి హరికృష్ణ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివక్ష లేకుండా అన్ని మండలాలకు సమానంగా యూరియాను అధికారులు అందజేయాలని కోరారు. క్యూలైన్లో నిల్చున్న రైతులకు ధైర్యాన్నిచ్చి వారికి త్రాగు నీటిని అందజేశారు. రైతులు యూరియా కోసం రాత్రింబవళ్లు కష్టపడుతుంటే రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు వ్యవహరించడం సిగ్గుచేటని విమర్శించారు. యూరియా లారీ వచ్చిందని సమాచారం అందగానే దాదాపుగా 600 ల మంది రైతులు అర్ధరాత్రి నుండే వచ్చి భారీ క్యూ లైన్ లో నిల్చున్న చివరికి వారికి యూరియా అందకపోవడం బాధాకరమన్నారు. రానున్న రోజులలో రైతులకు సరిపడా యూరియాను తీసుకురావడానికి వ్యవసాయ అధికారులతో మాట్లాడడం జరుగుతుందన్నారు. అధికారులు రైతుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి అన్ని మండలాలకు సమానంగా యూరియాను అందించాలని కోరారు. దీంతోపాటు మండలంలో ఉన్న నాలుగు రైతువేదికలకు యూరియా సెల్ పాయింట్లను ఏర్పాటు చేసి రైతులకు యూరియాను అందజేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు నారాయణరెడ్డి,శ్రీధర్,మహిపాల్ రెడ్డి మరియు రైతులు పాల్గొన్నారు.